WWW.VAARTHA.COM
epaper.vaartha.com

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

22-11-2025 శనివారం
సంపుటి: 31 సంచిక: 291
పేజీలు: 10+4 వెల: 6.50
తాడేపల్లిగూడెం

: fb.com/vaartha Digital

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam







## మిస్ యూనివర్స్-2025 మెక్సికో సుందరి ఫాతిమా బోష్

2లో

# మూడేళ్లలో 17లక్షల ఇళ్లు

### మూడు నెలలకోసారి సామూహిక గృహప్రవేశాలు

### వచ్చే ఉగాదికి 5లక్షల మందికి ఇళ్లు అందజేత

### లబ్ధిదారుల సర్వే త్వరితగతిన పూర్తి చేయాలి

### టిడ్కో, గృహనిర్మాణ సమీక్షలో సిఎం చంద్రబాబు



శుక్రవారం టిడ్కో, గృహనిర్మాణశాఖపై అధికారులు, మంత్రి పార్థసారథితో సమీక్ష నిర్వహిస్తున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ, నవంబరు 21, ప్రభాతవార్తప్రతినిధి:** అందరికి ఇళ్లు (హౌసింగ్ ఫర్ ఆల్) అంటూ ఎన్నికల్లో హామీ ఇచ్చామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. ఈ హామీని నెరవేర్చే ప్రక్రియలో భాగంగా ఇప్పటికే 3 లక్షలకుపైగా ఇళ్లల్లో సామూహిక గృహ ప్రవేశాలు నిర్వ హించామన్నారు. ఇది ఇక్కడితో ఆగకూడదు, మరింత వేగంగా వెళ్లాలి.ఇప్పటినుంచే లక్ష్యాలు పెట్టుకుని హౌసింగ్ ఫర్ ఆల్ కార్యక్రమాన్ని 2029 జనవరి నాటికి పూర్తి చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సుమారుగా 20 లక్షల ఇళ్లను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నాఅన్నారు. అందులో ఇప్పటికే 3 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణాలు పూర్తై గృహప్రవేశాలు చేసుకున్నామన్నారు. రాష్ట్రంలో మూడేళ్లల్లో 17లక్షల ఇళ్ల నిర్మాణం లక్ష్యంగా పెట్టుక ఇప్పటికే 3 లక్షలకుపైగా ఇళ్లను పూర్తి చేసి. సామూహిక గృహప్రవేశాలు చేయించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. రానున్న మూడేళ్లలోనూ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన భారీ లక్ష్యాన్ని నిర్దేశించుకున్నారు. రానున్న మూడేళ్ల కాలంలో 17 లక్షలకుపైగా ఇళ్లను నిర్మించేలా కార్యాచరణ చేపట్టాలని టిడ్కో, గృహ నిర్మాణ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇకపై ప్రతి మూడు నెలలకోసారి లక్ష్యానికి అనుగుణంగా సామూహిక గృహప్రవేశాలు

>>2

## సిఐ శంకరయ్య డిస్మిస్

### పోలీసు సర్వీసు నుంచి తొలగింపు

### వివేకా హత్యకేసులో శంకరయ్యపై ఆరోపణలు

**కర్నూలు, నవంబరు 21, ప్రభాతవార్త :** కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు కర్నూలు వి.ఆర్‌లో విధులు నిర్వహిస్తున్న సీఐ జె.శంకరయ్యను పోలీస్‌శాఖ సేవల నుంచి డిస్మిస్ చేస్తూ కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఉత్తర్వులు జారీ చేశారు. శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో జిల్లా ఎస్పీ ఈ చర్యను అధికారికంగా ప్రకటించారు. పులివెందుల పట్టణంలో వైయస్ వివేకానంద రెడ్డి హత్య సమయంలో

>>2



శుక్రవారం పోలవరం పనులను పరిశీలిస్తున్న కేంద్ర బృందం

## 'పోలవరం'ను పరిశీలించిన కేంద్ర బృందం

**పోలవరం, నవంబరు 21, ప్రభాతవార్త:** పోలవరం ప్రాజెక్ట్ ను శుక్రవారం కేంద్ర జల సంఘం ప్రతినిధులు పరిశీలించారు. ఢిల్లీ నుంచి వచ్చిన కేంద్ర జల సంఘం డిజైన్లు, పరిశోధన విభాగం ఎక్స్ ఫిషియో సభ్యుడు ఆదిత్య శర్మ,కేంద్ర జలసంఘం చీఫ్ ఇంజనీర్ ఎస్ఎస్ భక్షిలతో పాటు పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ సభ్య కార్యదర్శి ఎం. రఘురాం ప్రాజెక్టును సందర్శించారు. ప్రాజెక్ట్‌లో జరుగుతున్న పనులను వారు ఆసాంతం పరిశీలించారు.వారికి జలవనరుల శాఖ ఈ ఎన్ సి కె నరసింహామూర్తి, పోలవరం ఎస్ఈ కె రామచంద్రరావు, క్వాలిటీ కంట్రోల్ విభాగం సిఈ కె శేషుబాబు, డీఈలు కె బాలకృష్ణ, డి.శ్రీనివాస్, ప్రేంచంద్, ఎం ఈ ఐఎల్ జిఎం ఏ గంగాధర్, డిజీఎం మురళి తదితరులు పనులు జరుగుతున్న తీరును చూపించటంతోపాటు వివరాలు

>>2

### వచ్చే విద్యాసంవత్సరం నుంచి

## 'కలలకు రెక్కలు'

### కళాశాలల్లో ఆత్మహత్యల నివారణకు ఐదుగురు సభ్యులతో కమిటీ

### అనుమతిలేని ప్రైవేటు జూ.కాలేజీలపై చర్యలు

### స్కిల్ డెవలప్‌మెంట్‌పై సమీక్షలో మంత్రి లోకేష్



**అమరావతి, నవంబరు 21 ప్రభాతవార్త:** వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థినులకు కలలకు రెక్కలు పథకాన్ని అమలుచేసేందుకు విధివిధానాలను సిద్ధం చేయాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఉండవల్లి నివాసంలో కళాశాల విద్య, ఇంటర్మీడియట్, పాఠశాల విద్యాశాఖ, స్కిల్ డెవలప్ మెంట్ శాఖ ఉన్నతాధికారులతో మంత్రి లోకేష్ శుక్రవారం 3గంటలకు పైగాసుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ స్వదేశంతోపాటు విదేశాల్లో ఉన్నత విద్యనభ్యసించాలన్న ఆసక్తిగల విద్యార్థినులకు

>>2



## నేడు పుట్టపర్తికి రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి



### రెండురోజులు అక్కడే సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్

**పుట్టపర్తి, నవంబరు 21, ప్రభాతవార్త:** భగవాన్ సత్య సాయిబాబా శత జయంతి వేడుకలలో భాగంగా శనివారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్ర పతి రాధాకృష్ణ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యశాఖ, ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి నారాలోకేష్‌లు పుట్టపర్తి రానున్నట్లు అధికార వర్గాలు తెలియజేశాయి.అధికారులు అందించిన మేరకు వారి పర్యటన వివరాలు ఇలా ఉన్నాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం ఉదయం 09:45 గంటలకు పుట్టపర్తి శ్రీసత్యసాయి విమానాశ్రయంకు చేరుకోనున్నారు. ఆయన ఉదయం 10:30 నుండి 10:40 గంటలకు విమానాశ్రయంలోనే వేచిఉండి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు స్వాగతంపలకి అటు పిమ్మట ఉదయం 11:00 గంటలకు శ్రీసత్యసాయి ప్రశాంతినిలయం చేరుకొని భగవాన్ సత్యసాయి బాబా మహాసమాధిని ప్రత్యేకంగా దర్శించుకోని శతజయంతి ఉత్సవాల్లో పాల్గొంటారు. అనంతరం 12:10 గంటలకు రాష్ట్రపతితో కలసి సత్యసాయి విమానాశ్రయం చేరుకొని రాష్ట్రపతికి వీడ్కోలు పలకడం జరుగుతుందన్నారు. అనంతరం 12:30గంటల నుండి మధ్యాహ్నాం 03:30గంటల వరకు విశ్రాంతి తీసుకొని 03:40 గంటలకు భారత ఉపరాష్ట్రపతి రాధాకృష్ణకు స్వాగతంపలికి ప్రశాంతి నిలయంలో జరగనున్న

>>2






బెట్టింగ్ నిర్వాహకుల నుంచి ప్రొద్దుటూరు పోలీసులు స్వాధీనం చేసుకున్న నగదు, సెల్ ఫోన్లు

# పరారీలో వున్న ఇద్దరు ఆన్ లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వాహకుల అరెస్ట్

## రూ. 10.56 కోట్ల నగదు, 3సెల్ ఫోన్‌లు, బ్యాగ్ స్వాధీనం

## బెంగళూరులో శిబి హాస్టల్ నడుపుతూ బెట్టింగ్‌కు పాల్పడుతున్న వైనం

**కడప, నంబరు 21 ప్రభాతవార్త:** పొద్దుటూరు పట్టణం యందు క్రికెట్ బెట్టింగ్ ముఠా కార్యకలాపాల గురించి డిఎస్‌పి భావన ఆధ్వర్యంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడమైనది. ఈ క్రమములో భాగంగా బెంగుళూరు కేంద్రముగా ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తు, ఆన్లైన్ ట్రేడింగ్ కొరకు తమకు కరెంట్ అకౌంట్లు కావాలని తెలిసిన వారిని నమ్మించి, వారి ద్వారా వివిధ బ్యాంక్ లలో కరెంట్ అకౌంట్లు ఓపెన్ చేయించి, వారి బ్యాంకు ఎకౌంటు బుక్స్ తీసుకొని తద్వారా బెట్టింగ్ నిర్వహిస్తూ వుండి 5112025 వ తేదీన అరెస్ట్ కాబడిన ముఠాలోని 6 మంది సభ్యులు ఇచ్చిన నేర ఒప్పుదల మేరకు ముఠాలో కీలక సభ్యులైన ప్రొద్దుటూర్ మండలం లింగాపురం గ్రామానికి చెందిన ధనికల వీర శంకరయ్య వీర శంకర్ మరియు కాసినాయన మండలానికి చెందిన ప్రస్తుతం బెంగలూరు నందు ఉన్న అర్ల చంద్ర యాదవ్ అను వారిపై నిఘా ఉంచడమైనది. సదరు నిఘాలో భాగంగా ఈ రోజు అనగా 21.05.2025 వ తేదీ ముఠాలో కీలక సభ్యులైన ధనికల వీర శంకరయ్య వీర శంకర్ మరియు అర్ల చంద్ర యాదవ్ లను గీ. సదాశివయ్య, ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్, ప్రొద్దుటూర్ II town U/G PS ప్రొద్దుటూరు టౌన్ నందు అరెస్ట్ చేసి వారి వద్ద నుండి ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ ద్వారా ఆర్జించిన రూ. 10,56,00000 నగదు, 3 సెల్ ఫోన్ లు, 1 Bag స్వాధీనం చేసుకోవడమైనది. విచారణలో బెంగుళూరునందు శిబి నడుపుతున్నధనికల వీర శంకరయ్య వీర శంకర్ మరియు అర్ల చంద్ర యాదవ్ లు అను వెబ్ సీట్ ద్వారా క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తూ, సదరు వెబ్ సైట్ ద్వారా బెట్టింగ్ లావా దేవీలకొరకు బ్యాంక్ అకౌంట్లు అవసరం అయినందున తాము నిర్వహిస్తున్న అక్రమ బెట్టింగ్ వ్యవహారాన్ని ఈ కేసు నందు ఇంతకు ముందు అరెస్ట్ కాబడిన తమ అనుచరుల ద్వారా బ్యాంక్ అకౌంట్లు ఓపెన్ చేయించుకొని వారికి కమిషన్లు ఇస్తూ వారి ద్వారా విస్తృతముగా ఆన్లైన్ బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు తేలినది.ప్రస్తుతానికి బ్యాంకుల ద్వారా తెలిసిన సమాచారం మేరకు పై బెట్టింగ్ కు సంబంధించిన అనుమానాస్పద లావా దేవిలు జరిపిన అన్నీ అకౌంట్లను ఫ్రీజ్ చేయమని ఆయా బ్యాంకులను కోరడమైనది.పై క్రికెట్ బెట్టింగ్ ముఠాల కార్యకలాపాలను గుర్తించి వారిని పట్టుకొని చట్టం ముందు నిలబెట్టుటలో ప్రతిభ కనపర్చిన గీ. సదాశివయ్య, ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్, ప్రొద్దుటూర్ ıı టౌన్ గీ/బి శిలీ మరియు వారి సిబ్బందిని ప్రత్యేకముగా అభినందించి వారికి తగు రివార్డుల కొరకు సిఫార్సు చేయడం జరుగుతుంది.

**అరెస్టయిన వారి వివరాలు**

1. ధనికల వీర శంకరయ్య వీర శంకర్, లింగాపురం గ్రామం, ప్రొద్దుటూరు మండలం
2. అర్ల చంద్ర యాదవ్, నాయునిపల్లి గ్రామం, కాశీనాయన మండలం, శ్రీశ్రీ కడప జిల్లా, ప్రస్తుతం మున్నేకోలాల్, మార్తహళ్ళి, బెంగళూరు సిటీ, కర్ణాటక రాష్ట్రం.

## బచావత్ ట్రిబ్యునల్ కేటాయించిన 512 టీఎంసీల నికర నీటిలో

# ఒక్క టీఎంసీ కోల్పోయే పరిస్థితి తలెత్తకూడదు: మాజీ సీఎం జగన్

## అలా జరిగితే ప్రభుత్వమే బాధ్యత వహించాలి: సిఎం చంద్రబాబుకు జగన్ లేఖ

**విజయవాడ,నవంబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** బచావత్ ట్రిబ్యునల్ ఏపీకి కేటాయించిన 512 టీఎంసీల నికర నీటిలో ఒక్క టీఎంసీ కోల్పోయే పరిస్థితి తలెత్తకూడదని మాజీ సీఎం.వైసీపీ నేత జగన్ వ్యాఖ్యానించారు. అలా జరిగితే టీడీపీ ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు.ఈ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు వైఎస్ జగన్ లేఖ రాశారు. కృష్ణా నదీజలాల పంపిణీపై తెలుగు రాష్ట్రాల మధ్య వివాదాలు నడుస్తూనే ఉన్నాయి. కృష్ణా నదీజలాల వివాదంపై ఏర్పాటైన బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ముందు ఏపీ ప్రజల హక్కులను కాపాడేలా ప్రభుత్వం వాదనలు వినిపించాలని కోరారు. కృష్ణా నదీజలాలకు సంబంధించి ఏపీ హక్కులను కాపాడటంలో టీడీపీ ఎప్పుడూ నిజాయతీగా వ్యవహరించలేదని వైఎస్ జగన్ విమర్శించారు. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ముందు వచ్చే విచారణలలో రాష్ట్ర ప్రజల హక్కులను కాపాడేలా వాదనలు వినిపించాలని ఏపీ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కోరారు. కృష్ణా నదిలో 763 టీఎంసీల నీటిని తెలంగాణ రాష్ట్రం తమకు కేటాయించాలని డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం రాష్ట్ర ప్రజల తరుపున బలమైన వాదనలు వినిపించాల్సిన అవసరం ఉందని వైఎస్ జగన్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అభ్యర్థనను బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ అంగీకరిస్తే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతుందున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇప్పుడు బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ముందు తన తుది వాదనలను సమర్పించి, ఈ అన్యాయాన్ని అడ్డుకోవాల్సిన అవసరం ఉందని వైఎస్ జగన్ పేర్కొన్నారు. మరోవైపు రాయలసీమ ప్రాజెక్టుల పట్ల టీడీపీ నిరక్ష ్య వైఖరి అనుసరిస్తోందని వైఎస్ జగన్ ఆరోపించారు. ఆల్మట్టి డ్యామ్ ఎత్తును 519.6 మీటర్ల నుంచి 524.25 మీటర్లకు పెంచే పనులు 1996లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే మొదలయ్యాయని వైఎస్ జగన్ ఆరోపించారు. ఆ సమయంలో చంద్రబాబు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి మాత్రమే కాకుండా యునైటెడ్ ఫ్రంట్ కన్వీనర్‌గా ఉన్నారని వైఎస్ జగన్ గుర్తు చేశారు. ఆ సమయంలో ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతిపక్షపార్టీలు ఆందోళనలు చేసినా చంద్రబాబు పట్టించుకోలేదన్నారు. అప్పటి టీడీపీ ప్రభుత్వం రాష్ట్రం పట్ల నిజాయితీ లేకుండా వ్యవహరించడంతో బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ఆల్మట్టి ఆనకట్ట ఎత్తును పెంచడానికి కర్ణాటకకు అనుమతి ఇచ్చిందని వైఎస్ జగన్ ఆరోపించారు. అలాగే 2014లో అప్పటి టీడీపీ ప్రభుత్వం కృష్ణా నది మరోవైపు బచావత్ ట్రిబ్యునల్ ప్రకారం ప్రస్తుతం ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీల నీరు కేటాయిస్తున్నారు. అయితే కృష్ణా నదీ పరివాహక ప్రాంతం తెలంగాణలో 70 శాతం ఉంటే, ఏపీలో 30 శాతం మాత్రమే ఉందని.. దాని ఆధారంగా నదీజలాలు కేటాయించాలని తెలంగాణ ప్రభుత్వం కోరుతోంది. అయితే ఇప్పుడు ఉన్న నిష్పత్తినే కొనసాగించాలని ఏపీ ప్రభుత్వం కోరుతోంది.

# నేడు పుట్టపర్తికి రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి

>> భగవాన్ సత్యసాయి బాబా యూనివర్శిటీ 44వ స్నాతకోత్సవంలో పాల్గొంటున్నట్లు తెలియజేశారు. అనంతరం రాత్రికి ప్రశాంతి నిలయంలో విశ్రాంతి తీసుకొని ఆదివారం ఉదయం 09:00గంటలకు శ్రీసత్యసాయి హిల్ వ్యూ స్టేడియంలో నిర్వహించే భగవాన్ సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవ వేడుకలలో పాల్గొంటారని, ఉత్సవాల అనంతరం ఉదయం 11:20 గంటలకు శ్రీసత్యసాయి విమానాశ్రయం చేరుకొని 11:30 గంటలకు తిరుగు ప్రయాణం కానున్నట్లు తెలియజేశారు. అంతకు మునుపు రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల శాఖ మంత్రి నారాలోకేష్ శనివారం ఉదయం 08:15 గంటలకు ప్రత్యేక విమానంలో శ్రీసత్యసాయి విమానాశ్రయం చేరుకోనున్నారు. ఆయన రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, ముఖ్యమంత్రులతో కలసి పై కార్యక్రమాల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. నారా లోకేష్ 22వ తేదీ సాయంత్రం 06:20 గంటలకు కప్పల బండ వద్ద ఉన్న ఎపిఐఐసి లేఔట్ నందు బస చేయనున్నట్లు తెలియజేశారు.అనంతరం 23వ తేదిన ఉదయం 9:00 గంటలకు హిల్‌వ్యూ స్టేడియంలో జరిగే భగవాన్ సత్యసాయి బాబా జయంతి వేడుకల్లో పాల్గొంటారన్నారు.అనంతరం 11:40 గంటలకు పాలసముద్రం వద్దగల నాసిన్ కేంద్రాన్ని సం దర్శించి అక్కడ జరిగే కార్యక్రమంలో 12:30 గంటల వరకు పాల్గొంటారని, అటు పిమ్మట అక్కడి నుండి బయలుదేరి 1:10 గంటలకు శ్రీసత్యసాయి విమానాశ్రయం చేరుకొని 1:50 గంటలకు ప్రత్యేకవిమానంలో తిరుగు ప్రయా ణం కానున్నట్లు అధికారులు తెలియజేశారు.

# 'పోలవరం'ను పరిశీలించిన కేంద్ర బృందం

>> అందించారు.పోలవరం ప్రాజెక్ట్‌వ్యూ పాయింట్ నుంచి మొత్తం పనుల వివరాలను కేంద్ర బృందానికి జలవనరుల శాఖ, కాంట్రాక్టు సంస్థ ఎంఈ ఐ ఎల్ ప్రతినిధులు వివరించారు. ఆ తరువాత వారు మోడల్ డ్యామ్ పరిశీ లించారు. అక్కడ ప్రతి విభాగం గురించి అధికా రులుతెలిపారు.స్పిల్‌వే చేరుకున్న కేంద్ర బృందం మొత్తం పరిశీలించింది. స్పిల్ వే, గేట్లు, గేట్లను ఆపరేట్ చేసే సిలిండర్లు, పవర్ పాక్స్ మొదలైన వాటి పనితీరు గురించి వారు తెలుసుకున్నారు. ప్రాజెక్ట్ అప్ స్ట్రీమ్ కాఫర్ డాం, గ్యాప్1, డయాఫ్రమ్‌వాల్, జల విద్యుత్ కేంద్రం పను లను పరిశీలించారు.ప్రతి ఒక్క దగ్గర అధికా రు లను అడిగి పనులవివరాలు తెలుసుకున్నారు.

# మిస్ యూనివర్స్-2025 మెక్సికో సుందరి ఫాతిమా బోష్

**న్యూమెక్సికోసిటీ, నవంబరు 21:** మిస్ యూనివర్స్ 2025 పోటీల్లో మెక్సికోకు చెందిన ఫాతిమా బోష్ విశ్వసుందరి కిరీటాన్ని కైవసం చేసుకున్నారు. థాయ్‌లాండ్‌లో అట్టహాసంగా జరిగిన 74వ మిస్ యూనివర్స్ ఫైనల్స్‌లో ఆమె విజేతగా నిలిచారు. గతేడాది విశ్వసుందరి, డెన్మార్క్‌కు చెందిన విక్టోరియా క్జార్ థెల్విగ్.. ఫాతిమాకు కిరీటాన్ని అలంకరించారు. పోటీల ఆరంభం నుంచే ఫేవరెట్‌గా ఉన్న ఫాతిమా తన అందం, ప్రతిభతో న్యాయనిర్ణేతలను మెప్పిం చారు. 25 ఏళ్ల ఫాతిమా బోష్‌కు స్వదేశంలో, అంతర్జాతీయంగా మంచి గుర్తింపు ఉంది. ఈ ఏడాది సెప్టెంబరులో ఆమె మిస్ యూనివర్స్ మెక్సికో 2025గా ఎంపికై, విశ్వవేదికపై తన దేశానికి ప్రాతినిధ్యం వహించారు. అయితే, ఈ పోటీలకు ముందు జరిగిన ఒక సంఘటన ఆమెను వార్తల్లో నిలిపింది.



శుక్రవారం రాష్ట్రపతి ముర్ముకు తిరుమల ప్రసాదాన్ని అందజేస్తున్న అర్చకులు

# ప్రోటోకాల్ పక్కనపెట్టి..కారుదిగి భక్తులకు చాక్లెట్లు పంపిణీ

## తిరుమలలో రాష్ట్రపతి ముర్ముకు ప్రశంసలు

**తిరుమల,నవంబరు 21ప్రభాతవార్తప్రతినిధి:** ఆమె భారతదేశ ప్రథమపౌరురాలు. పూర్తిస్థాయి భద్రత నడుమ తిరుమల పర్యటన సాగినా ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానంతరం కారులో ప్రోటోకాల్‌నడుమ ప్రయాణించింది. ఆలయం వెలుపల కొంత ముందుకు వచ్చిన రాష్ట్రపతి కాన్వాయ్‌లోని కారు రాంభగీచా బస్టాండ్ వైపు కదులుతున్న సమయంలో కారు ఆపించి వెంటనే ఆమె క్రిందకు దిగారు. వెనుక ఉన్న భద్రత సిబ్బంది పరుగులు తీసుకుంటూ ఏం జరిగిందో అర్థంకాక నడవడంతో భక్తులు నిలిచి ఉండటాన్ని రాష్ట్రపతి ద్రౌపదిముర్ము గమనించారు. వెంటనే కారు దిగి భక్తుల వద్దకు నడచుకుంటూ వెళ్ళారు. అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ కరచాలనం చేశారు. ఆ తరువాత చాక్లెట్లు పంచారు. రాష్ట్రపతి స్వయంగా కారుదిగి భక్తులతో మాట్లాడటంపై ప్రశంసలు అందుకున్నారు.

# 1నుంచి శీతాకాల పార్లమెంటు

## 19 దాకా సమావేశాలు



**న్యూఢిల్లీ, నవంబరు 21:** డిసెంబర్ 1 నుంచి ప్రారంభం కానున్న పార్లమెంటు శీతాకాల సమావేశాలు సజావుగా జరిగేలా ఏకాభిప్రాయం సాధించడానికి, సజావుగా సాగేందుకు కేంద్ర ప్రభుత్వం నవంబరు 30న అఖిలపక్ష సమావేశానికి పిలుపునిచ్చింది. పార్లమెంట్ సెంట్రల్ హాలులో నవంబరు 30న ఉదయం 11 గంటలకు జరిగే ఈ సమావేశానికి అన్ని రాజకీయ పార్టీల పార్లమెంటరీ పార్టీ నేతలను ఆహ్వానిస్తూ పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు లేఖలు రాశారు. శీతాకాల సమావేశాలకు ముందు అన్ని వైపుల నుండి ఆందోళనలను పరిష్కరించడానికి, సహకారం కోరడానికి ఈ సమావేశాన్ని అవకాశంగా ఉపయోగించుకోవాలని మోడీ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. శీతాకాల సమావేశాలు డిసెంబర్ 1 నుండి 19 వరకు జరగనున్నాయి. అంటే 15 రోజులపాటు సమావేశాలు కొనసాగనున్నాయి. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు గతంలో కంటే ఈసారి చాలా తక్కువ రోజులుంటాయి. 'నిర్మాణాత్మక, అర్థవంతమైన సమావేశాల కోసం ప్రభుత్వం ఎదురుచూస్తోందని, అటువంటి సమావేశం మన ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తుంది. ప్రజల ఆకాంక్షలకు ప్రతిబింబిస్తుంది' అని కేంద్ర మంత్రి రిజిజు అభిప్రాయపడ్డారు. అయితే, ప్రభుత్వ తీరును ముఖ్యంగా శీతాకాల సమావేశాల షెడ్యూల్, వ్యవధిని కాంగ్రెస్ ఎంపి జైరాం రమేష్ తప్పుపట్టారు. 15రోజులు మాత్రమే సభ నిర్వహించడమేంటి? ప్రజా సమస్యలపై చర్చలకు అవకాశం ఉంటుందా? బిల్లులు ఆమోదించాల్సిన అవసరం లేదా? అంటూ జైరాం రమేష్ ట్వీట్ చేశారు.

# సిఎస్ విజయానంద్ సర్వీసు పొడిగింపు

**విజయవాడ,నవంబరు 21,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ సీఎస్ విజయానంద్ సర్వీసు 3 నెలల పాటు పొడి గించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నెలాఖరుతో ముగియనున్న సీఎస్ విజయానంద్ సర్వీసు. 2026 ఫిబ్రవరివరకు సీఎస్‌గా కొనసాగనున్న విజయానంద్. అనంతరం స్పెషల్ సీఎస్ సాయి ప్రసాద్‌కు సీఎస్‌గా అవకాశం కల్పించనున్న సీఎం చంద్రబాబు. 2026మే నెలతో ముగియనున్న సాయిప్రసాద్ పదవీకాలం.ఆ తర్వాత కూడా సీఎస్‌గా సాయిప్రసాద్‌ను కొనసాగించనున్న ప్రభుత్వం. ఇరువురు అధికారులకు ప్రభుత్వ పెద్దల నుంచి అందిన సమాచారం.

# కుప్పకూలిన తేజస్: దుబాయ్ ఎయిర్‌షోలో ప్రమాదం, పైలట్ మృతి

**దుబాయి, నవంబరు 21:** దుబాయ్‌లో జరుగుతున్న ఎయిర్ షోలో ప్రమాదం చోటు చేసుకుంది. భారత్‌కు చెందిన తేజస్ యుద్ధ విమానం కూలిపోయింది. ఎయిర్ షోలో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం సమయంలో ప్రదర్శన జరుగుతుండగా విమానం ఒక్కసారిగా కూలి పోయింది. ఆ వెంటనే పెద్ద ఎత్తునమంటలు ఎగసిపడ్డాయి. ఈ ఘటనతో అక్కడ ఒక్కసారిగా భయాందోళన వాతావరణం నెలకొంది. ఈ ప్రమాదంలో పైలట్ మృతిచెందినట్లు అధికారులు ధృవీకరిం చారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది. ఈ ఘటనపై ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ కూడా ఇంకా ఎలాంటి ప్రకటనా చేయలేదు. కాగా, పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో ఈయుద్ధ విమానాన్ని బెంగళూరులోని హిందూస్తాన్ ఎరోనాటికల్‌లిమిటెడ్ తయారు చేసింది. ఎయిర్ షోలో విన్యాసాలు చేస్తున్న సమయంలో తేజస్ ఫ్లైట్ ఒక్కసారిగా కుప్పకూలడంతో పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. దీంతో విమానాశ్రయం అంతటా దట్టమైన పొగలు వ్యాపించాయి. ఈ ప్రమాదంలో పైలట్ మృతి చెందినట్లు భారత వాయుసేన ధృవీకరించింది.

## వారం - వర్జ్యం

22-11-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, శుక్లపక్షం
విదియ సా.5.10
జ్యేష్ఠ సా.4.45, అనూరాధ కార్తె
వర్జ్యం : ఉ.6.22-8.08
దు.ఉ.6.16-7.49
శుభసమయం: ఉ.5.30-6.15
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం:** ముఖ్యమైన వ్యవహారాలు అలస్యంగా పూర్తి చేస్తారు. నూతన పెట్టుబడుల విషయంలో నిదానం అవసరం. వాహన సౌఖ్యం కలదు.

**వృషభం:** బంధువుల నుండి శుభవార్తలు అందుకుంటారు. సన్నిహితుల ప్రోత్సాహం ఆశించిన స్థాయిలో లభించదు.

**మిథునం:** ప్రత్యర్థుల విషయంలో జాగ్రత్తతో మెలగడం చెప్పదగిన విషయం. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం లభిస్తుంది.

**కర్కాటకం:** ఎడ్డమంటే తెడ్డమనే వారి వలన ఇబ్బందులేర్పడతాయి. పరిస్థితులుల అనుకూలంగా ఉన్నట్లుగా మీరు భావిస్తారు.

**సింహం:** శత్రువర్గాన్ని ఓ కంట కనిపెట్టి ఉంటారు. వ్యక్తిగత పురోభివృద్ధికి ఉపకరించే ఏ చిన్నపాటి అంశాన్ని కూడా నిర్లక్ష్యం చేయరు.

**కన్య :** చర్చలు, మంతనాలు, కుటుంబ వ్యవహారాలతో క్షణం తీరక లేకుండా కాలం సమానంగా పరుగులు పెడతారు.

**తుల :** మనస్సు విశ్రాంతి కోరుకున్నా ... పరిస్థితుల సహకరించవు. కొత్త విషయాలు తెలుసుకుంటారు. వాహన సౌలభ్యం ఉంది.

**వృశ్చికం:** శ్రమకు తగిన ప్రతిఫలం అందుకుంటారు. మీ ప్రతిభాపాటవాలు వెలుగులోకి వస్తాయి. ధనలాభం వుంటుంది.

**ధనుస్సు:** అనుకోని అతిథులను కలిసి ఆనందంగా గడుపుతారు. కీలక నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకుంటారు.

**మకరం:** ఆస్తి వివాదాలు తీరి లబ్ధిని పొందుతారు. గృహ నిర్మాణాలు చేపడతారు. వృత్తి వ్యాపారాలలో అనుకూలంగా వుంటుంది.

**కుంభం:** నూతన విద్యావకాశాలు లాభిస్తాయి. ఖర్చులు అధికంగా ఉంటాయి. పెట్టుబడుల్లో నిదానం అవసరం. వస్త్రలాభం కలుగుతుంది.

**మీనం:** సన్నిహితుల నుండి సహాయ సహకారాలను అందుకుంటారు. పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# సిఐ శంకరయ్య డిస్మిస్

>> శంకరయ్య అక్కడ ఇన్‌స్పెక్టర్ గా పని చేశారు. అప్పటి వివాదాల్లో ఆయన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. అదే క్రమంగా ఇటీవల చంద్రబాబు నాయుడుకు సైతం శంకరయ్య లీగల్ నోటీసులు పంపించి సంచలనం సృష్టించారు. ఈ విషయాల నేపథ్యంలో ఆయనను కర్నూలు జిల్లా వేకెన్సీ రిజర్వులో ఉంచారు. తాజాగా కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ విచారించి తీసుకున్న నిర్ణయాల మేరకు ఆయనపై చర్యలు తీసుకున్నారు. క్రమశిక్షణ పరమైన కారణాల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలియజేశారు.

# మూడేళ్లలో 17లక్షల ఇళ్లు

>> చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర సచివాల యంలో టిడ్కో, గృహ నిర్మాణ శాఖపై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సమీక్ష సందర్భంగా ముఖ్యమంత్రి మా ట్లాడుతూ ఇక మిగిలిన 17 లక్షల ఇళ్లు వచ్చే మూడేళ్లల్లో పూర్తవ్వాలి. ప్రతి మూడు నెలలకోసారి సామూహిక గృహప్రవేశాల కార్యక్రమం చేపట్టాలి. వచ్చే ఉగాది నాటికి 5లక్షల ఇళ్ల సామూహిక గృహ ప్రవేశాలు జరగాలి. హౌసింగ్ ఫర్ ఆల్ అనే కార్యక్రమాన్ని ఉన్నతాధికారుల నుంచి క్షేత్రస్థాయి ఉద్యోగులు అందరూ బాధ్యతగా తీసుకోవాలి. త్వరలో టిడ్కో, హౌసింగ్ శాఖకు చెందిన ఉన్నతాధికారులు, ఉద్యోగులందరితోనూ సమీక్ష చేస్తాను అని ముఖ్యమంత్రి తెలిపారు.

**ప్రజల తృప్తి చెందితేనే నాకు సంతృప్తి:** ప్రభుత్వం నెరవేర్చాల్సిన హామీ హౌసింగ్ ఫర్ ఆల్. ఈ కార్యక్రమం అమలులో ఎలాంటి పొరపాట్లు జరగ కూడదు. జాప్యం చేయకూడదు. ప్రస్తుతం గుర్తించిన లబ్దిదారులే కాకుండా ఇంకా అర్హులైన వారిని గుర్తించి లబ్దిదారుల జాబితాలో చేర్చేందుకు సర్వే చేస్తున్నాం. ఈ సర్వేను త్వరగా పూర్తి చేయాలి. అర్హులైన లబ్దిదారుల జాబితా సిద్దం చేయాలి. ఇలా రూపొందించిన జాబితాను గ్రామాల వారీగా ప్రదర్శించాలి. ప్రజలు తృప్తి చెందితేనే నాకు సంతృప్తి. గృహ నిర్మాణాల్లో భాగంగా ఎవరైనా స్థలం కావాలని అడిగితే స్థలంఇవ్వండి. అలాగే తమకు స్థలాలు ఉన్నాయని లబ్దిదారులు చెబితే వాళ్లకు పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వండి. ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి ప్రతి అప్డేట్ ఆన్ లైన్లో ఉండేలా చూడాలి. ఇకఉమ్మడి కుటుంబాలను ప్రోత్సహించే విధంగా ఇళ్ల నిర్మాణాలను చేపట్టేలా చూడాలి.పీఎంఏవై 1.0హౌసింగ్ స్కీములోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, పీవీటీజీ వంటి సామాజిక వర్గాలకు అదనంగా చెల్లిస్తూ జరుపు తున్నాం. ఇప్పుడు ముస్లిం మైనార్టీలకూ అదనంగా రూ.50 వేలు చెల్లిస్తాం. దీని కోసం 18 వేల ముస్లిం మైనార్టీల లబ్దిదారులకు రూ.90 కోట్లు అవ సరమవుతాయి. మనం ఆయా వర్గాలకు చేకూరుస్తోన్న అదనపు సాయాన్ని వారికి వివరించాలి" అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

**నరేగా తరహాలో..** గత ప్రభుత్వ కక్ష సాధింపులో భాగంగా 2014- 2019 మధ్య చేపట్టిన ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్ స్కీంకు సంబంధించిన కొందరు లబ్దిదారులకు బిల్లులు రాకుండా చేసింది. దీనివల్ల రూ.920కోట్ల మేర బిల్లులు పెండింగులో పడ్డాయి.ఈ బిల్లులను మళ్లీ రప్పించేలా కేంద్ర ప్రభు త్వంతో సంప్రదింపులు జరపండి. ఆ బిల్లుల్ని గత ప్రభుత్వం ఏ విధంగా అడ్డుకుందో వివరించండి. 2014-19 మధ్య కాలంలో జరిగిన నరేగా పనులకు సంబంధించిన బిల్లులను గత ప్రభుత్వం ఇదే తరహాలో ఆపే సింది.అయితే ఆ బిల్లులను మళ్లీ స్ట్రీమ్ లైనులో పెట్టి బిల్లుల వచ్చేలా చేశాం.అదే తరహాలో ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్ స్కీంకు సంబంధించి పెం డింగుబిల్లులను రప్పించేలాకృషిచేయండి అని ముఖ్యమంత్రి అధికా రులను ఆదేశించారు.ఈ సమీక్ష సమావేశంలో 2014-19 మధ్య 8 లక్షల గృహాలు, 2019-24 మధ్య 5.80లక్షల ఇళ్లను నాటి ప్రభుత్వం నిర్మించినట్టు అధికారులు వివరించారు. ఈ సమావేశంలో మంత్రి కొలుసు పార్ధసారధి, టిడ్కో, హౌసింగ్ శాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# వచ్చే విద్యాసంవత్సరం నుంచి 'కలలకు రెక్కలు'

>> కలలకు రెక్కలు పథకం కింద సాయం అందిస్తామని తెలిపారు. ప్రస్తుతం మన రాష్ట్రానికి చెందిన 27,112 మంది విద్యార్థినులు విదేశాల్లో విద్యనభసిస్తున్నారని, స్వదేశంలో 88,196మంది ఉన్నత చదువులు చదువుతున్నట్లు అధికారులు చెప్పారు. విదేశీ విద్య పథకం ఏవిధంగా అమలు చేయాలన్న విషయంపై కూడా ఈ సమావేశంలో చర్చించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో విద్యార్థుల ఆత్మహత్యలపై మంత్రి లోకేష్ ఆందోళన వ్యక్తంచేశారు. విద్యార్థుల ఆత్మహత్యల నివారణ మార్గాలను సూచించేందుకు శ్రీపద్మావతి మహిళా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఉమ నేతృత్వంలో అయిదుగురు సభ్యులతో కమిటీని నియ మిస్తున్నట్లు చెప్పారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రైవేటు రెసిడెన్షియల్ కళాశాలల్లో సౌకర్యాల మెరుగు, విద్యార్థులపై వత్తిడి తగ్గించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. అనుమతులు లేకుండా నడిచే ప్రైవేటు కళాశాలలపై చర్యలు చేపట్టాలని మంత్రి లోకేష్ ఆదేశించారు. ప్రభుత్వ కళాశాలల్లో ఇంటర్ చదివే విద్యార్థులకు ప్రత్యేక తర్ఫీదునిచ్చి ఐఐటి, ఎన్ ఐటి వంటి ప్రతిష్టాత్మక సంస్థల సీట్లు సాధించేలా చూడాలని అన్నారు. రాష్ట్రంలో విదేశీ యూనివర్సిటీలు, ప్రైవేటు యూనివర్సిటీల ఏర్పాటుకు అనుమతించే విషయమై మంత్రి అధికారులతో చర్చించారు. ఇటీవల మంత్రి లోకేష్ ఆస్ట్రేలియా పర్యటన సందర్భంగా వివిధ యూనివర్సిటీల ప్రతినిధులతో జరిపిన చర్చల పురోగతిపై సమీక్షించారు. రాష్ట్రంలోని యూనివర్సిటీలతో కొలాబరేషన్‌కు ఆస్ట్రేలియాకు చెందిన వెస్ట్రన్ సిడ్నీ యూనివర్సిటీ, జేమ్స్ కుక్ యూనివర్సిటీ, న్యూ క్యాజిల్ యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ న్యూ సౌత్ వేల్స్‌తో సంప్రదింపులు జరుపుతున్నట్లు అధికారులు తెలిపారు. ఇంటర్నేషనల్ డిగ్రీలపై దృష్టి సారించాలని మంత్రి లోకేష్ సూచించారు. విశాఖలో ఎడ్యుసిటీ ఏర్పాటు, వరల్డ్ క్లాస్ ఏవియేషన్ యూనివర్సిటీ, అమెరికన్ రైడర్‌తరహాలో అంతర్జాతీయస్థాయి ఫ్లయింగ్ స్కూలు, ఎంఆర్‌ఓ, పైలట్ గ్రౌండ్ హ్యాండిల్, కస్టమర్ సర్వీసులను ఏర్పాటుపై దృష్టిసారిం చాలని, 50శాతం గ్లోబల్ వర్క్ ఫోర్స్ విశాఖనుంచే సిద్ధం కావాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు మనోభీష్టమని చెప్పారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా 26 డిప్లొమో కోర్సుల కరిక్యులమ్ లో మార్పులు చేస్తున్నట్లు చెప్పారు. గుజరాత్‌కు చెందిన నామ్ టెక్ సంస్థ రాష్ట్రంలో 3 హబ్స్ (విశాఖ పట్నం, అనంతపురం, చిత్తూరు) పరిధిలో 13 స్పోక్స్‌లను అభివృద్ధి చేయడానికి ముందుకు వచ్చిందని తెలిపారు. రాష్ట్రంలోని 83 ప్రభుత్వ ఐటిఐలను భారీ పరిశ్రమలతో అనుసంధానిస్తున్నామని చెప్పారు. ఇప్పటికే సమీప ఐటిఐలతో బ్లూస్టార్, అమర్ రాజా, లారస్ ల్యాబ్, డిక్సన్, హెచ్ పిసిఎల్ లతో టై అప్ చేశామని అన్నారు. పిఎం కౌశల్ వికాస్ యోజన కింద 21, 540మందికి షార్ట్ టెర్మ్ ట్రైనింగ్ అందించడానికి కేంద్రం నుంచి అనుమతి లభించిందని తెలిపారు. రాష్ట్రంలోని డిగ్రీ, పిజి, యూనివర్సిటీ, ఇంజనీరింగ్ కళాశాలల్లో 485 ఎంప్లాయబిలిటీ స్కిల్ సెంటర్స్ ఏర్పాటు చేశామని అన్నారు. పాఠశాల విద్యపై మంత్రి లోకేష్ సమీక్షి స్తూ... విలు వలతో కూడిన విద్యపై ప్రముఖ ఆధ్యాత్మికవేత్త చాగంటి కోటేశ్వరరావుగారి సమక్షంలో రాష్ట్రస్థాయి సమావేశాన్ని నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. ఈనెల 26వతేదీన రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా స్టూడెంట్ అసెంబ్లీ (మాక్ అసెంబ్లీ)ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని అన్నారు. ఆ సందర్భంగానే బాలల భారత రాజ్యాంగాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆవిష్కరిస్తారని తెలిపారు. ఇందులో రాష్ట్రంలోని అన్ని నియోజ కవర్గాలకు చెందిన విద్యార్థులకు ప్రాతినిధ్యం కల్పించాలని సూచించారు. రాష్ట్రస్థాయిలో ఎంపిక చేసిన ఉత్తమ స్కూల్ అసిస్టెంట్ టీచర్లను మార్చిలో సింగపూర్ పంపించి, అక్కడి బోధనా పద్ధతులపై అధ్యయనం చేయాలని కోరారు. ఆ తర్వాత వేసవిలో పాఠశాల ఉత్తమ ఉపాధ్యాయులను ఫిన్ ల్యాండ్ పంపించాలని అన్నారు. దేశంలోనే తొలిసారిగా యు డైస్ తో ఎస్ఎస్ సి నామినల్ రోల్స్ ను విజయవంతంగా అనుసంధానించినట్లు చెప్పారు.నామినల్ రోల్స్ వివరాలు సరిగా ఉన్నాయో, లేదో మరోసారి పరిశీలించాలని సూచించారు. గ్యారంటీడ్ ఎఫ్ఎల్ ఎన్‌బేస్ లైన్‌సర్వే ఈనెల 24నుంచి డిసెంబర్ 7వరకు ఉంటుందని చెప్పారు. డిసెంబర్ 5న మెగా పిటిఎంను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని మంత్రి లోకేష్ సూచించారు. టెట్ కు సంబంధించి ఈనెల 23తో గడువు ముగుస్తుందని, ఇప్పటివరకు 1,94,014 మంది దరఖాస్తు చేసుకున్నట్లు చెప్పారు. ఇప్పటికే సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ అర్హత పరీక్షకు సంబంధించి కేసు పురోగతిపై ఆరాతీశారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, ఉన్నత విద్యాసంస్థల్లో ప్రమాణాల మెరుగుదల, ఫలితాల సాధనే తమ ఏకైక లక్ష్యమని, ఇందుకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని మంత్రిలోకేష్ విజ్ఞప్తిచేశారు. ఈసమావేశంలో మానవవనరుల శాఖ కార్యదర్శి కోన శశిధర్, పాఠశాల విద్య కమిషనర్ విజయరామరాజు, కళాశాల విద్య కమిషనర్ నారాయణ భరత్ గుప్త, ఇంటర్మీడిట్ విద్య కమిషనర్ రంజిత్ బాషా, సమగ్ర శిక్షస్టేట్ ప్రాజెక్టు డైరక్టర్ బి.శ్రీనివాసరావు, స్కిల్ డెవలప్ మెంట్ సిఇఓ గణేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హీరాగోల్డ్ నౌహీరా షేక్‌కు ఇడి షాక్

## ఆస్తుల వేలం ద్వారా వచ్చిన రూ.19 కోట్ల నగదు బాధితులకు అందజేత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్21:** హీరా గోల్డ్ నౌహీరా షేక్‌కు ఈడీ అధికారులు షాక్ ఇచ్చారు. ఆమెకు సంబంధించిన ఆస్తులను వేలం వేశారు అధికారులు. ఆస్తుల వేలం ద్వారా వచ్చిన రూ.19 కోట్ల పై చిలుకు నగదుని బాధితులకు ఇవ్వనున్నారు. ఈ నేపథ్యంలోనే హీరా గోల్డ్ ఆస్తుల వేలం ప్రక్రియ ప్రారంభించినట్లు ప్రకటించారు. అటాచ్ చేసిన ఆస్తులను అమ్మకానికి పెడుతున్నట్లు స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా రూ.5,900 కోట్లు వసూలు చేసి నౌహీరా షేక్ బిచాన ఎత్తివేశారు. ఆమెపై దేశవ్యాప్తంగా 52కు పైగా కేసులు నమోదు చేశారు. ఈడీ వేలంలో నౌహీరా షేక్ ఆస్తి రూ.19.64 కోట్లను వేలంపాట ద్వారా వచ్చే మొత్తాన్ని మోసపోయిన బాధితులకు తిరిగి వినియోగించనున్నట్లు సమాచారం. ఈ మేరకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ హైదరాబాద్ జోనల్ కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. కాగా, నౌహీరా షేక్ కేసులో కీలక పురోగతి నమోదైంది. ఆమెకు సంబంధించిన ఒక స్థిరాస్తిని రూ.19.64 కోట్లకు విజయవంతంగా వేలం వేశారు ఈడీ అధికారులు. నవంబరు 21, 2025న ఆ ఆస్తి రిజిస్ట్రేషన్‌ను సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో పూర్తి చేశారు. ఈ ఆస్తిని ఇడి 16-08-2019న తాత్కాలిక అటాచ్‌మెంట్ ఆర్డర్ ద్వారా స్వాధీనం చేసు కుంది. నౌహీరా షేక్ రూ.5,978 కోట్ల మోసం చేసినట్లు ఈడీ అధికారులు గుర్తించారు. నౌహీరా షేక్, ఇతరులపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కేరళతో సహా పలు రాష్ట్రాల్లోని పోలీసు అధికారులు కేసులు నమోదు చేసి.. అనేక ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఈడీ మనీలాండరింగ్ నిరోధక చట్టం (శిలీలితి - 2002) కింద దర్యాప్తు చేపట్టింది.

పోలీసుల దర్యాప్తులో బయటపడిన వివరాల ప్రకారం.. నౌహీరా షేక్, ఇతరులు ప్రజలను ఓ పథకం ప్రకారం నమ్మించి రూ.5,978 కోట్లకు పైగా పెట్టుబడులు సేకరించారు. సంవత్సరానికి 36శాతం కంటే ఎక్కువ లాభం ఇస్తామని బాధితులకు హామీఇచ్చారు. కానీ బాధితులకు మూలధనంకూడా తిరిగి ఇవ్వకుండా భారీ మోసంచేశారు. రూ.428 కోట్ల విలువైన ఆస్తులు ఇప్పటికే అటాచ్ చేసింది. నిందితురాలు నౌహీరా షేక్‌ను పోలీసులు విచారిస్తున్నారు.

## బాల్యవివాహాల నివారణకు ప్రత్యేక చర్యలు

### పాఠశాల డైరెక్టరేట్ ఆదేశాలు

**విజయవాడ,నవంబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** బాల్య వివాహాల నివారణకు క్షేత్రస్థాయి అధికారులకు పాఠశాల డైరెక్టరేట్ పలు సూచనలు జారీ చేసింది. బాల్య వివాహాలు నివారించడాన్ని చట్టబద్ధమైన,కీలక భాధ్యతగా భావించాలని ఆదేశించింది. జిల్లా విద్యాధికారులు వెంటనే బాల్య వివాహాల నివారణకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని ఆదేశించింది. బాల్య వివాహాల నివారణపై అవగాహన కల్పించేందుకు ప్రచారం నిర్వహించాలని పేర్కొంది. జిల్లా, మండల విద్యాధికారులు నిర్ధేశిత సమయంలో కార్యాలయాల్లో అందుబాటులో ఉండాలని పాఠశాల విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. డీఈఓలు ప్రతి రోజు సాయంత్రం 5 నుంచి 6 గంటల వరకు,ఎంఈఓలు సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు కార్యాలయాల్లో అందుబాటులో ఉండాలని సూచించింది.

## రాష్ట్ర వైద్య సేవల నియామకం బోర్డుకు స్వయం ప్రతిపత్తి

**విజయవాడ,నవంబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు (ఏపీఎంఎస్ఆర్బ్)కు ప్రభుత్వం స్వయం ప్రతిపత్తి హోదా కల్పించింది.

రాష్ట్ర ప్రభుత్వ బిజినెస్ రూల్స్ 2028 రెండో షెడ్యూలును సవరిస్తూ అటానమస్ ఆర్గనేజేషన్ జాబితాలో ఏపీ వైద్యసేవల నియామక బోర్డును చేర్చింది.

దీంతో వైద్యారోగ్య కుటుంబ సంక్షేమ శాఖలో ఏపీపీఎస్సీ పరిధిలో లేని రాష్ట్ర, జోనల్,జిల్లా స్థాయి పోస్టుల భర్తీని వేగవంతం చేసే వీలుంటుంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు.



సత్యసాయి ప్రపంచ సదస్సులో మాట్లాడుతున్న మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్



మహాసమాధి వద్దపుష్పాంజలి ఘటిస్తున్న ఒడిశా గవర్నర్ డా.కంభంపాటి హరిబాబు

# సత్యసాయి సందేశాన్ని నాతో తీసుకు వెళ్తున్నా : మహారాష్ట్ర సిఎం ఫడ్నవిస్

### నిస్వార్థసేవకు ప్రతి రూపం సత్యసాయి - ఒడిశా గవర్నర్ డా.కంభంపాటి హరిబాబు

### ముగిసిన సత్యసాయి ప్రపంచ సదస్సు - హాజరైన 45 దేశాల ప్రతినిధులు

**శ్రీసత్యసాయి జిల్లా, నవంబర్ 21, ప్రభాతవార్త ప్రతినిధి:** భగవాన్ సత్యసాయి బాబా ప్రపంచానికి అందించిన శాశ్వత సందేశం "అందరినీ ప్రేమించు, అందరినీ సేవించు (లవ్ ఆల్- సర్వ్ఆల్)" ను తనతో తీసుకెళుతున్నానని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ వ్యాఖ్యానించారు. "వ్యక్తిని లయపరచడం - ప్రపంచ శాంతి కోసం మార్గాలు" అనే అంశంపై సత్య సాయి బాబా శతజయంతి మహోత్సవాల సందర్భంగా ప్రశాంతినిలయంలో 11వ శ్రీసత్యసాయి ప్రపంచ సదస్సు రెండవ రోజైన శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం ఆధ్యాత్మిక స్ఫూర్తితో వైదిక మంత్రాలతో ఈ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. శ్రీ సత్య సాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ రెండు రోజుల ప్రపంచ సదస్సులో 45 దేశాల నుండి 2500 మందికి పైగా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ మాట్లాడుతూ, తన కుటుంబం అనేక దశాబ్దాలుగా స్వామివారి భక్తులు అని, పుట్టపర్తిలో ప్రతి చోటా స్వామి ప్రేమ, దివ్యసాన్నిధ్యం వెలిసిపోతుందన్నారు. ఒడిశా గవర్నర్ డా. కంభంపాటి హరిబాబు మాట్లాడుతూ, భగవాన్‌ను మానవతా దీప్తి, నిస్వార్థ సేవకు ప్రతిరూపం అని వర్ణించారు. బాబా త్రివిధ సేవా యజ్ఞాలు, శుద్ధజల ప్రాజెక్టులు,సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు, విలువల ఆధారిత విద్యా వ్యవస్థ,ఇవన్నీ ప్రపంచానికి ఆదర్శ నమూనాన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శతజయంతి ఉత్సవాలను రాష్ట్ర వేడుకలుగా ప్రకటించడాన్ని ఆయన అభినందించారు. స్వామి బోధించిన ఏకత్వం, ప్రేమ, సేవనే మనం ఆచరించడం ఆయనకు అత్యుత్తమ నైవేద్యమన్నారు. మిస్ సరీతా అయ్యర్ మాట్లాడుతూ, దైవ మహిమను, దైవ కరుణను నిజంగా గుర్తించిన క్షణమే భక్తి పుడుతుందని ఆమె పేర్కొన్నారు. గజేంద్ర మోక్షం ప్రసంగంలోని అంతర్లీనార్థాన్ని వివరిస్తూ పూర్ణ సమర్పణ, నిర్మలమైన శరణాగతి ఉన్నచోట భగవంతుడు ఎలా వెంటనే ప్రత్యక్షమై రక్షిస్తాడో అద్భుతంగా వివరించారు. శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ ట్రస్టీ డాక్టర్ వీ. మోహన్ సందేశాలలో పుట్టపర్తి మాత్రమే భగవాన్ వారి యొక్క జన్మభూమి అని, వారు ఇక్కడి నుంచే అనేక కార్యక్రమాలు చేపట్టడం వల్ల పుట్టపర్తి కర్మభూమి గా కుడా ఎప్పటికీ విలసిల్లుతుందని చెప్పారు. భగవాన్ వారు సూచించిన సేవా మార్గం లో ప్రతిఒక్కరూ ఈ సందర్భంగా పునరంకితం కావాలని, అదే ప్రతి ఒక్కరూ స్వామి వారికి ఇవ్వగలిగిన పుట్టినరోజు గిఫ్ట్ గా అభివర్ణించారు. శ్రీసత్యసాయి సేవా సంస్థల అఖిలభారత అధ్యక్షులు నిమిష్ పాండ్యా మాట్లాడుతూ, ప్రశాంతినిలయం కు రావడం వల్ల, శ్రీ సత్య సాయి సేవా సంస్థలు ద్వారా సేవలో పాల్గొనడం వల్ల ప్రతిఒక్కరూ మార్పు చెంది తమ జీవితాల్ని ఉన్నతంగా తీర్చి దిద్దుకోవడానికి దోహద పడుతుందని తెలియచేశారు. మహారాష్ట్ర మాజీముఖ్యమంత్రి, రాజ్యసభసభ్యుడు అశోక్ చవాన్ మాట్లాడుతూ, తానూ ఎన్నో ఏళ్ళుగా తన పదవికి సంబంధం లేకుండా, కేవలం భక్తుడిగా మాత్రమే పుట్టపర్తిని సందర్శిస్తూ వచ్చానని తెలిపారు. ఒకసారి అకస్మాత్తుగా వచ్చిన సందర్భన తనలో మరింత వినమ్రతను, భక్తిని పెంచిందని భావోద్వేగంతో గుర్తుచేసుకున్నారు.

# రాష్ట్రంలో 175 నియోజకవర్గాల్లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు : సిఎం చంద్రబాబు

### ఫార్మర్‌యాప్‌తో రైతుకు చేరువగా సాంకేతికత

**విజయవాడ, నవంబర్ 21, ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో ఏర్పాటు చేస్తున్న ఎంఎస్ఎంఈ పార్కుల్లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు ప్రాధాన్యం ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. వ్యవసాయ ఉత్పత్తులకు విలువ జోడింపు ద్వారా రైతులకు అత్యధిక ప్రయోజనం కల్పించే అవకాశం ఉందని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం సచివాలయంలో వ్యవసాయ శాఖపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు ఆ శాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు ఆన్ లైన్ లో పాల్గొన్నారు, వ్యవసాయం, ఉద్యాన, మార్కెటింగ్ శాఖ అధికారులు హాజరయ్యారు. ఈ నెల 24 నుంచి 29 తేదీ వరకూ అలాగే డిసెంబరు 3 తేదీన నిర్వహించనున్న రైతన్నా మీ కోసం కార్యక్రమంలో తానూ పాల్గొంటానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరు కావాలని సీఎం స్పష్టం చేశారు. ఆర్ ఎస్ కే పరిధిలోని ప్రతీ రైతు ఇంటికీ ముఖ్యమంత్రి లేఖను అందించటంతో పాటు నిర్దేశించిన పంచ సూత్రాలను కూడా వివరించి చెప్పాలని సీఎం పేర్కొన్నారు.

వ్యవసాయం, ఉద్యాన, ఆక్వా కల్చర్ లో అత్యుత్తమ సాగు విధానాలు పాటించేలా చైతన్యం కలిగించాలని నిర్దేశించారు. నీటి భద్రత లో భాగంగా భూగర్భజలాలు, రిజర్వాయర్లు, చెరువుల్లోని నీటి నిల్వల వివరాలతో పాటు సమర్థ నీటి నిర్వహణ వల్ల కలిగే లాభాలను రైతులకు వివరించాలన్నారు. డిమాండ్ డ్రివెన్ అగ్రికల్చర్ లో భాగంగా వాణిజ్య, అంతర ప్రత్యామ్నాయ పంటలు, ప్రకృతి సేద్యం గురించి చెప్పాలన్నారు.

అగ్రిటెక్ లో భాగంగా వ్యవసాయ యాంత్రీకరణ, డ్రోన్ వినియోగం, శాటిలైట్ టెక్నాలజీ లాంటి అంశాలు ఉండాలని సూచించారు. ఫుడ్ ప్రాసెసింగ్ లో భాగంగా వాల్యూ అడిషన్, ఎఫ్ పీఓలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, ప్రొడెక్టు పర్ఫెక్షన్, ప్యాకింగ్ లాంటి అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. మద్దతు ధరలు, పీఎం కిసాన్, ఇన్ పుట్ సబ్సీడీ, రైతు బజార్లు మార్కెటింగ్ వివరాలు ఇవ్వాలన్నారు. వ్యవసాయ శాఖ తయారు చేసిన ఫార్మర్ యాప్ ను ప్రతీ రైతుకూ చేరువ చేయాలని సీఎం సూచించారు. యాప్ ద్వారా వ్యవసాయ భూమి, పంట సాగు వివరాలు, వాతావరణ సలహాలు, తెగుళ్లకు సంబంధించిన హెచ్చరికలు, మార్కెట్ ధరలు, భూసార పరీక్షలు,



మార్కెట్ ఇంటెలిజెన్స్ లాంటి వివరాలను అందించాలన్నారు. రియల్ టైమ్ లో సమాచారం అందితేనే రైతులకు ప్రయోజనం ఉంటుందని సీఎం అన్నారు. క్షేత్రస్థాయిలో అగ్రికల్చర్, హార్టికల్చర్, సెరికల్చర్, అక్వా కల్చర్ అసిస్టెంట్లు క్షేత్రస్థాయిలో మంచి సేవలు అందిస్తున్నారని సీఎం కొనియాడారు. రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని రైతుల వద్దకు తీసుకెళ్లటంలో వారంతా ముఖ్యపాత్ర పోషించాలని అన్నారు.

అరటి ధర పడిపోకుండా తగిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఉద్యాన శాఖ అధికారులను ఆదేశించారు. అనంతపురం, కడప, నంద్యాల జిల్లాల్లో 40 వేల హెక్టార్లలో అరటి సాగు అయ్యిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, ఒడిశా లాంటి రాష్ట్రాల్లో ఉత్పత్తి గణనీయంగా పెరగటం, వర్షాల కారణంగా ఎగుమతి వెరైటీ దెబ్బతినటంతో ధరలు పడిపోయాయని తెలిపారు.

## ఆయేషా మీరా హత్య కేసుపై సిబిఐ కోర్టులో విచారణ

**విజయవాడ,నవంబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** అయేషా మీరా కేసుకు సంబంధించిన వివరాలు ఇవ్వాలని కోరుతూ ఆమె తల్లిదండ్రులు సీబీఐ కోర్టులో దాఖలు పిటిషన్ చేసిన పై విచారణ జరిగింది.ఆయేషా మీరా తల్లిదండ్రులకు సీబిఐ ఆమె హత్యకు సంబంధించి సమర్పించిన నివేదికపై అభ్యంతరాలు ఉంటే తెలపాలని న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది.అయితే సీబీఐ విచారణ నివేదిక తమకు ఇవ్వకుండా ఎలా అభ్యంతరాలు తెలిపుతామని అయేషా మీరా తల్లిదండ్రులు ప్రశ్నిస్తూ కోర్టులో పిటిషన్ వేసారు.అయితే ఇప్పటికే కేసుకు సంబంధించి అందించాల్సిన వివరాలు అందించామని సీబీఐ తరఫు న్యాయవాదులు.కోర్టుకు తెలిపారు.అయితే తమ విచారణ సమగ్ర వివరణ కావాలని అయేషా మీరా తల్లిదండ్రులు కోర్టును అభ్యర్థించారు. తదుపరి విచారణ డిసెంబర్ 19కి వాయిదా వేసినట్లు సీబీఐ కోర్టు వెల్లడించింది.

దాదాపు 19 ఏళ్ళ ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్టణం దుర్గా హస్టల్ అయేషా మీరా హత్య,అత్యాచారం జరిగాయి.ఈ కేసులో నందిగామ అనాసాగరానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు,ప్రస్తుతం డ్రైవరుగాను, పాస్టరుగాను చేస్తున్న పిడదల సత్యంబాబును పోలీసులు నిందితునిగా గుర్తించారు. కోర్టు అతన్ని దోషిగా నిర్ధారించి యావజ్జీవ ఖైదును శిక్షగా విధించింది.

## రాష్ట్రంలో టెన్త్ పరీక్షల టైం టేబుల్ విడుదల

**విజయవాడ,నవంబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో టెన్త్ పరీక్షలను మార్చి 16నుంచి ఏప్రిల్ 1 వరకు నిర్వహిస్తున్నారు.ఈ క్రమంలో 10వ తరగతి పరీక్షల టైమ్ టేబుల్‌ను ఎస్ఎస్‌సీ బోర్డు విడుదల చేసింది. మార్చి 16 నుంచి ఏప్రిల్ 1 వరకు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 వరకు పరీక్షలు జరగనున్నాయి. 16న ఫస్ట్ లాంగ్వేజ్, 18న సెకెండ్ లాంగ్వేజ్, 20న ఇంగ్లీష్, 23న గణితం, 25న భౌతికశాస్త్రం, 28న జీవశాస్త్రం, 30న సాంఘికశాస్త్రం, 31న ఫస్ట్ లాంగ్వేజ్ (పేపర్2), ఏప్రిల్ 1న ఓఎస్ఎస్‌సీ సెకెండ్ లాంగ్వేజ్ పేపర్2 పరీక్షలు నిర్వహించనున్నారు.టైంటెబుల్ విడుదలైన నేపథ్యంలో ఒక ప్రణాళికలో ఆయా పాఠ్యంశాలను అధ్యయనం చేస్తూ పరీక్షలుకు సిద్ధం కావాల్సి ఉంటుంది.



వైద్య ఆరోగ్యశాఖపై సమీక్ష నిర్వహిస్తున్న సీఎం చంద్రబాబు

## ప్రజారోగ్యంలో సంజీవని ప్రాజెక్టు దేశానికే ఓ దిక్సూచి

### -2026 ఏప్రిల్ 1 నుంచి యూనివర్సల్ హెల్త్ పాలసీ అమల్లోకి వచ్చేలా కార్యాచరణ: సిఎం చంద్రబాబు

**విజయవాడ, నవంబర్ 21,ప్రభాతవార్తప్రతినిధి:** మెడికల్ కాలేజీలను పీపీపీ పద్ధతిన చేపడుతున్నా... పర్యవేక్షణ, అజమాయిషీ మాత్రం ప్రభుత్వం చేపడుతుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పేదలకు ఉచితంగా మెరుగైన సేవలు అందించేందుకు మెడికల్ కాలేజీలు నిర్మాణం చేపడుతున్నట్టు వెల్లడించారు. వైద్యారోగ్య శాఖపై సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్షి ంచారు. ఈ సమీక్షలో భాగంగా మెడికల్ కాలేజీల నిర్మాణం, కుప్పంలో సంజీవని ప్రాజెక్టు అమలు, యూనివర్సల్ హెల్త్ స్కీంపై అధికారులతో సమీక్షి ంచారు. పీపీపీ కింద తొలి విడతలో చేపట్టనున్న ఆదోని, మార్కాపురం, మదనపల్లె, పులివెందుల మెడికల్ కాలేజీల నిర్మాణ ప్రక్రియ ముఖ్యమంత్రి ఆరా తీశారు. ప్రస్తుతం టెండర్ ప్రక్రియలో భాగంగా నాలుగు దశలు దాటామని..వచ్చే నెలాఖరు నాటికి టెండర్ ప్రక్రియను పూర్తి చేస్తామని అధికారులు వెల్లడించారు. మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి వచ్చేలా చూడాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. పీపీపీ విధానంలో చేపడుతున్న వైద్య కళాశాలల ద్వారా నగరాలు, పట్టణ ప్రాంతాల్లో మాత్రమే అందే ఆధునిక వైద్య సదుపాయాలు గ్రామీణ ప్రాంతాలకూ అందుతాయని సీఎం అన్నారు. ప్రజలకు, విద్యార్థులకు అంతిమంగా మొత్తం సమాజానికి ఈ మెడికల్ కాలేజీలతో ప్రయోజనం కలుగుతుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..."ప్రస్తుతం ప్రభుత్వం చేపడుతున్న ఒక్కో మెడికల్ కాలేజీ నిర్మాణం కోసం 50 ఎకరాలు కేటాయించాం. ఈ 50 ఎకరాల్లో 25 ఎకరాలు మెడికల్ కాలేజీ, ఆస్పత్రి నిర్మాణం చేపట్టాలి. మిగిలిన 25 ఎకరాల్లో నర్సింగ్, పారామెడికల్, డెంటల్ లాంటి ఆయుర్వేద, వెల్ నెస్ సెంటర్, యోగా కేంద్రాలు కూడా ఏర్పాటు చేసి ఇంటిగ్రేట్ చేయాలి. ఆస్పత్రుల్లో 70 శాతం మేర పడకలు పేదలకు ఉచితంగా కేటాయిస్తున్నాం. అలాగే వైద్య సేవలు కూడా ఉచితంగానే ఉన్నాయి. దేశవ్యాప్తంగా వివిధ మోడళ్లల్లో నిర్వహిస్తున్న ఆస్పత్రులు ఉన్నాయి.

## దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక మత్స్యకారులే : సిఎం చంద్రబాబు

### - ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా మత్స్యకార సోదరులకు, ఆక్వా రైతులకు ముఖ్యమంత్రి శుభాకాంక్షలు

**విజయవాడ,నవంబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా మత్స్యకార సోదరులకు, ఆక్వా రైతులకు ముఖ్యమంత్రి చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. సుదీర్ఘ సముద్ర తీరం, డెల్టా ప్రాంతం, సరస్సులు, రిజర్వాయర్లు అన్ని కలిపి బ్లూ ఎకానమీలో దేశంలోనే ఏపీని ముందు నిలిపాయని గుర్తు చేశారు. రాష్ట్ర జీఎస్‌డీపీలోనూ మత్స్య రంగానిదే అగ్ర వాటా అని, దీనికి మరింత మద్దతిచ్చేలా మత్స్యకారులకు, ఆక్వారైతులకు ప్రోత్సాహకాలు ఇస్తున్నామని వెల్లడించారు. వేట నిషేధ సమయంలో"మత్స్యకారుల సేవల్లో పథకం కింద 1 లక్ష 29 వేల 178 మందికి 20 వేల రూపాయల చొప్పున ఆర్థిక సాయంగా రూ.259 కోట్లు అందించామన్నారు. గంగపుత్రులు కోరుకున్నట్టుగా 217 జీవో రద్దు చేసి సొసైటీలకే హక్కు కల్పించామని తెలిపారు. గంగపుత్రుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. మత్స్యకారులు-ఆక్వా ఫార్మర్లు దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అన్నారు. మత్స్య ఉత్పత్తి పెంపు, ఆధునిక సాంకేతికత ప్రోత్సాహం కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. స్థిరత్వం, సమతుల్యత, నాణ్యత, నీలి విప్లవం సాధించే మార్గం అంతర్జాతీయ పోటీకి ఆక్వా రంగాన్ని సిద్ధం చేసే ప్రణాళికలు వేస్తున్నామని తెలిపారు. మత్స్యకారులకు, ఆక్వా ఫార్మర్లకు ప్రపంచ మత్స్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఆక్వారంగం బలోపేతానికి 1.50కే యూనిట్ విద్యుత్ అందించేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. ఆక్వారంగాన్ని ఆంధ్రప్రదేశ్‌కు ఆశాకిరణంలా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేస్తామని మాట ఇస్తున్నానని అన్నారు. మత్స్యకారులకు ప్రపంచ మత్స్య కార దినోత్సవం సందర్భంగా మంత్రి లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. మత్స్యకారుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోం దన్నారు. వేట నిషేధ సమయంలో భృతిని రూ.20 వేలకు పెంచామన్నారు. మత్స్య సంపద అగ్రపథాన నిలుపుతామన్నారు.

# తిరుమల సమాచారం

## శ్రీవారి ఆశీస్సులందుకున్న రాష్ట్రపతి ముర్ము

### - ఆలయం వెలుపల ఆత్మీయంగా భక్తుల్ని పలకరింపు

**తిరుమల,నవంబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శుక్రవారంఉదయం దర్శించుకున్నారు. దేవదేవుని దివ్యాశీస్సులతో మనసు ఆనందదాయకమని అనుభూతి చెందారు. శుక్రవారం ఉదయం పద్మావతి విశ్రాంతి గృహం నుండి ఆలయం వద్దకు చేరుకున్న రాష్ట్రపతి ముర్ము, కుటుంబ సభ్యులకు టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు,



టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ అర్చకులు మహద్వారం వద్ద ఆలయ మర్యాదలతో ఇస్తికఫాలత్‌తో స్వాగతం పలికారు. ఆలయంలోపల తొలుత ధ్వజస్తంభానికి నమస్కరించిన ఆమె ఆనందనిలయంలోనికి చేరుకుని శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. మొక్కులు చెల్లించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఛైర్మన్‌నాయుడు, ఇఒ సింఘాల్ శ్రీవారి చిత్రపటం, తీర్థప్రసాదాలను అందజేశారు.2026 నూతన ఆంగ్ల సంవత్సరం క్యాలండర్‌లు, డైరీలను బహుకరించారు. ఆలయంలోపల తదేకం ఆధ్యాత్మికతభావంతోనే గడిపారు. ఉదయం ఆలయంలోపలకు చేరుకునే ముందు గంటనుండి భక్తులను, ఆలయ పరిసరాల్లో ఎవరినీ అనుమతించలేదు,పూర్తిస్థాయి భద్రత నడుమ రాష్ట్రపతి పర్యటనసాగింది. అంతకుముందు తొలుత ఆలయసాంప్రధాయాన్ని పాటిస్తూ వరాహస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమెవెంట టిటిడి బోర్డు సభ్యులు భానుప్రకాశ్‌రెడ్డి, పనబాకలక్ష్మి, జానకిదేవి, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ లంకెలసుబ్బరాయుడు, టిటిడి సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పేష్కార్ రామకృష్ణ ఉన్నారు.

## దేవేరి పద్మావతి లక్ష్మీకాసుల హారం ఊరేగింపు

**తిరుమల,నవంబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలవేంకటేశ్వరస్వామి దేవేరి పద్మావతి అమ్మవారు వెలసిన తిరుచానూరులో జరుగుతున్న కార్తీక బ్రహ్మోత్సవాల్లో గజవాహనం,గరుడసేవరోజు అలంకరించేందుకు లక్ష్మీకాసుల హారాన్ని ఊరేగింపుగా తిరుమల నుండి పంపారు. శుక్రవారం ఉదయం ఈ లక్ష్మీకాసుల హారం శోభాయాత్ర తిరుమల



ఆలయం నుండి సాగింది. శ్రీవారి ఆభరణాలలో లక్ష్మీకాసుల హారం అత్యంత ప్రధానమైంది. ప్రతినెలా పౌర్ణమి గరుడసేవ సందర్భంగా ఈ హారాన్ని మయలప్పస్వామికి అలంకరిస్తారు. సాక్షాత్తు మూలవిరాట్టు శ్రీవేంకటేశ్వరస్వామి ధరించే ఈ హారాన్ని గజ,గరుడవాహనసేవల్లో పద్మావతిఅమ్మవారికి అలంకరించడం ఆనవాయితీ. అంతకుముందు ఉదయం ఆలయంలో స్వామివారి చెంత ఉంచి పూజలు నిర్వహించారు. స్వామివారి కాసులహారాన్ని అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తలపై పెట్టుకుని ఊరేగింపుగా తిరుచానూరుకు చేర్చారు. ఈకార్యక్రమంలో టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, జెఇఒ వీరబ్రహ్మాం, ఆలయ డిప్యూటీ ఇఒ పి.హరీంధ్రనాథ్ అర్చకులు పాల్గోన్నారు.

# మత్స్యకారుల జీవనోపాధికి భద్రత, భరోసా ప్రభుత్వ లక్ష్యం

### -అమలుకు సిద్ధంగా 100 రోజుల ప్రణాళిక - కోస్టల్ రీజైలెన్స్ పథకం ద్వారా ఉప్పాడ తీర ప్రాంతంలో ప్రత్యేక రక్షణ చర్యలు : డిసిఎం పవన్

**విజయవాడ,నవంబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** మత్స్యకారుల జీవనోపాధికి భద్రత, భరోసా కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు. ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా మత్స్యకార సోదర, సోదరీమణులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ మేరకు ఆయన తన కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేసారు.డిసెంబర్ లో తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో మన మత్స్యకారుల సందర్శనకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.తీరాన్ని నమ్ముకుని జీవనం సాగిస్తున్న మత్స్యకారుల జీవనోపాధికి భద్రత,



భరోసా కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. కాకినాడ జిల్లా మత్స్యకార సోదరులకు ఇచ్చిన హామీ మేరకు 100 రోజుల ప్రణాళికను అమలు చేసేందుకు రోడ్ మ్యాప్ తుది దశకు చేరింది. తీర ప్రాంతంలో అంతరించిపోతున్న మత్స్య సంపదను పెంపొందించే చర్యలతోపాటు ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాల కల్పనపైనా దృష్టి సారించాం. విశాఖ సెంట్రల్ మెరైన్ ఫిషరీస్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్, మత్స్య శాఖ సూచనల మేరకు రూపొందించిన ప్రత్యేక ప్రణాళికలను అమలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. కేంద్ర ప్రభుత్వ కోస్టల్ రీజైలెన్స్ పథకం ద్వారా ఉప్పాడ తీర ప్రాంత రక్షణకు రూ.2 కోట్లతో ప్రత్యేక చర్యలు చేపట్టబోతున్నాం. 100 రోజుల ప్రణాళిక అమలులో భాగంగా మత్స్య సంపద పెంపొందించడం, వేట నైపుణ్యాన్ని పెంచడం, ప్రత్యేక రీఫ్ ల ఏర్పాటు, ప్రత్యామ్నాయ ఆదాయ వనరుల సృష్టి తదితర అంశాలపై మత్స్యకారులకు అవగాహన కల్పించనున్నాం. మన మత్స్యకారులను తమిళనాడు, కేరళ రాష్ట్రాలకు తీసుకువెళ్లి అక్కడ విజయవంతమైన కృత్రిమ రీఫ్ కల్చర్, కోస్టల్ టూరిజం యూనిట్ల సందర్శనకు ఏర్పాట్లు చేస్తున్నాం.

## కొత్త టీచర్లకు సెలవులు ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం

**విజయవాడ,నవంబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ మెగా డీఎస్సీ ద్వారా రిక్రూట్ అయిన కొత్త టీచర్లకు సెలవులను మంజూరు చేస్తూ విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. అక్టోబర్ 3న వీరు విధుల్లో చేరగా డిసెంబర్ వరకు వర్తించే ప్రపోర్షనేట్ సెలవులను వెల్లడించింది. నాలుగు సీఎల్స్( (క్యాజువల్ లీవ్), 1 ఓహెచ్ (ఆప్షనల్ హాలిడే), 2 ఎస్‌పీసీఎల్((స్పెషల్ క్యాజువల్ లీవ్), మహిళలు అదనంగా ఒక స్పెషల్ సీఎల్ వినియోగించుకోవచ్చని తెలిపింది. మెగా డీఎస్సీ ద్వారా 15,941 మంది ఎంపికయ్యారు.వారంతా గత నెల నుంచి విధులకు హాజరవుతున్నారు.


### 100% నీటిలో కరిగిపోయే ఎరువుల మిశ్రమాలను నిల్వచేయడానికి మరియు విక్రయించడానికి నోటీసు

వ్యవసాయ మరియు రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ తేదీ 24 అక్టోబరు 2015న జారీచేసిన ఉత్తర్వు సం. 2900 (ఇ) మరియు ఆ తరువాత చేసిన సవరణ ప్రకారం, పారాదీప్ ఫాస్ఫేట్స్ లిమిటెడ్ (పిపిఎల్) ఈ క్రింద పేర్కొనబడిన 100% నీటిలో కరిగిపోయే ఎరువుల మిశ్రమాల నిల్వ మరియు విక్రయంని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రారంభించబోతోందనే విషయం ప్రజానీకానికి తెలియజేయడానికి మేము సంతోషిస్తున్నాము.

| | గ్రేడ్‌లు | 1 | 2 |
|---|---|---|---|
| | స్పెసిఫికేషన్/కంపోజిషన్ | ఎన్‌పికె 19:19:19 | ఎన్‌పికె 13:40:13 |
| 1 | బరువు పరంగా తేమ శాతం, గరిష్టంగా | 0.5 | 0.5 |
| 2 | బరువు పరంగా మొత్తం నత్రజని, కనీసం | 19.0 | 13.0 |
| 3 | బరువు పరంగా నీటిలో కరిగిపోయే భాస్వరం ($P_2O_5$గా), కనీసం | 19.0 | 40.0 |
| 4 | బరువు పరంగా నీటిలో కరిగిపోయే పొటాషియం ($K_2O$గా), కనీసం | 19.0 | 13.0 |
| 5 | పొడిదనం ఆధారంగా బరువు పరంగా సోడియం (Naclగా) శాతం, కనీసం | 0.5 | 0.5 |
| 6 | బరువు పరంగా నీటిలో కరిగిపోని పదార్థం, గరిష్టంగా | 0.5 | 0.5 |
| 7 | పొడిదనం ఆధారంగా బరువు పరంగా మొత్తం క్లోరైడ్ (Clగా), గరిష్టంగా | 1.5 | 1.5 |
| 8 | బరువు పరంగా లీడ్ (Pbగా) శాతం, గరిష్టంగా | 0.003 | 0.003 |
| 9 | బరువు పరంగా క్యాడ్మియం (Cdగా), గరిష్టంగా | 0.0025 | 0.0025 |
| 10 | బరువు పరంగా ఆర్సెనిక్ (Asగా) శాతం, గరిష్టంగా | 0.01 | 0.01 |

Paradeep Phosphates
పారాదీప్ ఫాస్ఫేట్స్ లిమిటెడ్ (పిపిఎల్)
రిజిస్టర్డు కార్యాలయం: 5వ అంతస్తు, బయన్ భవన్, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ మార్గ్, భువనేశ్వర్- 751 001, ఇండియా

వార్త

బుర్రలో ఎన్నో విషయాల్ని నింపి గందరగోళం చేసేది విద్య కాదు. వ్యక్తిలో శీలాన్ని పెంపొందించి,జీవితాన్ని తీర్చిదిద్దుకునే అవగాహన కలిగించేదే నిజమైన విద్య.

-ఆస్కార్‌వైల్డ్

# ఉభయ తారక తీర్పు

ఎందరో మేధావుల మధనంతో రూపకల్పన జరిగిన రాజ్యాంగ నిర్మాణంలో ఎన్నో ప్రాధాన్య తాంశాలు, ప్రాథమిక హక్కులు, ఉచితానుచిత నిర్ణయాలు, వాటి పరిష్కారం, సాధ్యాసాధ్యాల పరిశీలన, హేతుబద్ధత క్రోడీకరించిన అంశాలపై దేశ కాలమాన పరిస్థితుల రీత్యా మీమాంసలు తలెత్తడంసహజం. ప్రజాస్వామ్యానికి మూల స్థంబాలుగా చెప్పబడే నాలుగు వ్యవస్థకు ఎవరికి వారుగా వ్యవహరిస్తున్నా జీవన గమనంలో, విధి నిర్వహణలో కార్యాచరణలో తప్పటడుగులు పడకుండా తన వివేచనతో ధర్మాధర్మాల విచక్షణ మేరకు న్యాయ సూత్రాలకు లోబడి సుప్రీంకోర్టే సమవర్తిగా వ్యవహరిస్తోంది. సమయోచితం, సందర్భోచితంతో నిమిత్తం లేకుండా పాలకులు కానీ, ఆపై వ్యవస్థలు కానీ రాజకీయ ప్రేరేపణలతో సరైన నిర్ణయం తీసుకోలేదన్న అపప్రథలు మీద పడిన సంక్లిష్ట సమయాల్లో సుప్రీం ధర్మాసనాన్ని తగు మార్గదర్శకత్వాన్ని తీసుకోవడం ప్రతి వ్యవస్థకూ అనివార్యమైన విషయం. తాజాగా సుప్రీంకోర్టు పలు విచారణ అంశాలపై చేపట్టి జటిలమైన విషయాలను తేలిక చేయగలిగింది. విషయం సంక్లిష్టమైనదే. తమిళనాడు, కేరళ వంటి రాష్ట్రాలలో పాలకులు శాసనసభలో తీర్మానం చేసి ప్రజోపకర విధానాలను చేపట్టాలని గవర్నర్ ఆమోదముద్ర కోసం పంపితే అక్కడ గవర్నర్‌లు ఏ విషయమూ తేల్చకుండా తనకున్న అధికారాలను దుర్వినియోగం చేస్తూ ఆయా రాష్ట్ర ప్రభుత్వాల పాలనాధికారాన్ని నిర్వీర్యం చేస్తున్నారనే ఆరోపణలు ఈనాటివి కాదు. గతంలోనూ గవర్నర్ల వ్యవస్థపై తెలుగు దేశాధినేత ఆనాటి ముఖ్యమంత్రి ఎన్టీరామారావు ఒంటికాలిపై ధ్వజమెత్తారు. రాష్ట్రాల పాలన సజావుగా జరిగే విధంగా సందర్భోచితంగా సలహాలు సూచనలు ఇవ్వొచ్చు. కానీ అందుకు భిన్నంగా ప్రభుత్వ బిల్లులకు 'క్లీన్ చిట్'లు ఇవ్వకుండా తొక్కిపట్టి ఉంచడంతోనే అసలు తంటా వచ్చిపడింది. దాంతో 'ప్రెసిడెన్షియల్ రిఫరెన్స్'కు సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఏకాభిప్రాయ తీర్పునిచ్చింది. రాష్ట్రపతి ఉదహరించిన అన్ని ప్రశ్నలకు సమాధానం ఇచ్చింది. స్థూలంగా తీర్పు ఎలా ఉన్నా ధర్మాసనం చాకచక్యంగా ఇచ్చిన తీర్పుతో ప్రస్తుత అంశాలపై ముడిపడి ఉన్న డిఎంకె ప్రభుత్వం కూడా సంతృప్తి వ్యక్తం చేసింది. శాసననిర్మాణంలో రాష్ట్రపతి, గవర్నర్లు నిర్వర్తించాల్సిన బాధ్యతల్ని మరే వ్యవస్థ భర్తీ చేయలేదని స్పష్టం చేస్తూనే మరికొన్ని నిర్దిష్ట సూచనలు చేసింది. రాష్ట్రపతి, గవర్నర్లకు న్యాయస్థానాలు గడువు విధించలేవని స్పష్టం చేసింది. దేశసమాఖ్య వ్యవస్థలో గవర్నర్ల పాత్రపై చెలరేగిన చర్చపై నిశితంగా ధర్మాసనం పరిశీలించింది. కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో కోర్టులపరిధిలోకి న్యాయసమీక్ష అవకాశం ఉంటుందని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం అభిప్రాయపడింది. గవర్నర్లు, రాష్ట్రపతి తమ విధుల నిర్వహణలో కోర్టులకు జవాబుదారీ కాదన్న ఆర్టికల్ 361 కోర్టులకు శిరోధార్యమే అయినా, గవర్నర్లు ఆర్టికల్ 200 కింద తన నిర్ణయాన్ని జాప్యం చేస్తూ సుదీర్ఘకాలం సాచివేత ధోరణిలో ఉంచేస్తే ఆ సమయంలో కోర్టులు తన పరిమిత న్యాయసమీక్ష అధికారాన్ని వినియోగించుకోకుండా ఆ ఆర్టికల్ అడ్డుకోలేదని ధర్మాసనం అభిప్రాయపడింది. ఈ ధర్మాసనంలో జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ విక్రమ్‌నాథ్ జస్టిస్ పి.ఎస్. నరసింహ,జస్టిస్ ఎఎస్ చంద్రశేఖర్ సభ్యులుగా ఉన్నారు. రాష్ట్రపతి, గవర్నర్లకున్యాయస్థానం గడువు విధించిన సందర్భంలో రాష్ట్రపతి జస్టిస్ ముర్ము రాజ్యాంగంలోని 143వ నిబంధన కింది 14 ప్రశ్నలతో ప్రెసిడెన్షియల్ రిఫరెన్స్ కోరిన నేపథ్యంలో సర్వోన్నత న్యాయస్థానం తగు వివరణలతో తీర్పునిచ్చింది. తమిళనాడుకు చెందిన పది బిల్లులను గవర్నర్ తొక్కిపెట్టగా వాటిని ఆమోదిస్తున్నట్లు ఏప్రిల్ 8న సుప్రీంకోర్టు ద్విసభ బెంచ్ తీర్పునిచ్చింది. కాగా ఈ తీర్పును కేంద్ర ప్రభుత్వం పై కోర్టులో సవాల్ చేయలేదు. కానీ గవర్నర్, రాష్ట్రపతి నిర్ణయాధికారానికి గడువు విధించే విషయంలో న్యాయస్థానాలకు అధికారులు ఏ మేరకు ఉన్నదీ విశ్లేషించమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ద్వారాధర్మాసనాన్ని కోరింది. రాజ్యాంగాధినేతలకు బిల్లుల విషయమై గడువులు విధించడం సహేతుకం కాదన్నది. ఒకపక్క ఈ తీర్పులో సూచించిన అంశాలు కానీ అభిప్రాయాలు కానీ కర్ర విరగకుండా పాము చావకుండా అన్న ధోరణిలో తమ నిశిత పరిశీలనలను అభిప్రాయాల ద్వారా వ్యక్తీకరించారు. రాజ్యాంగంలోని 200 నిబంధన కింద రాష్ట్ర ప్రభుత్వ బిల్లులకు సమ్మతి తెలియ చేయడం కానీ సహేతుకం కాదని అభిప్రాయపడినప్పుడు గవర్నర్ ఆ బిల్లును తిప్పి పంపించవచ్చు. లేదా నేరుగా రాష్ట్రపతికే పరిశీలనకు పంపడం వంటి ఒక ఆప్షన్‌నుఎంచుకోవచ్చు. ఈ మూడు ఆప్షన్‌లు తప్ప గవర్నర్లకు సుదీర్ఘకాల బిల్లులను పెండిగ్‌లో పెట్టే అధికారం లేదంది. తగు సవరణలు సూచిస్తూ, అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ శాసనసభకు పంపించవచ్చు. లేదా రాష్ట్రపతికి పంపవచ్చు. సుదీర్ఘకాలం పెండింగ్‌లో ఉంచేందుకు గవర్నర్‌కు ఎలాంటి విచక్షణాధికారం లేదని వివరించింది. విధుల నిర్వహణలో గవర్నర్‌కు వ్యక్తిగతంగా రక్షణ ఉన్నప్పటికీ ఆయన కార్యాలయం కోర్టు విచారణ పరిధిలోనే ఉంది. ఇన్ని విషయాలను పూర్తిగా విశ్లేషించి తీర్పు చెప్పిన ధర్మాసనం ఏప్రిల్ 8 నాటి తీర్పును తోసిపుచ్చలేదు. దీంతో తమిళనాడు ప్రభుత్వం ఆనాటి తీర్పు, పరిణామాల పర్యవసానంపై ఎలాంటి పునరాలోచన చేయనవసరం లేదని భావించినట్లే.

పుస్తకం విలువ దాని ఖరీదుతో వెలకట్టకండి. ఆ పుస్తకం ఇచ్చే అపార విజ్ఞానంతో వెలకట్టండి.

ఆస్కార్‌వైల్డ్

ఎవరైనా మనకు ఇచ్చేది తాత్కాలికమైనది. కృషితో మనం సాధించుకునేది శాశ్వతమైనది.

మహాత్మా గాంధీ

# ఉపాధిని ఉరితాడుగా మార్చొద్దు

*గ్రామీణు లను ముఖ్యంగా అన్నదాతలను దృష్టిలోఉంచుకొని పథకాలు రూపొందించాలి. వ్యవసాయంపైనే ఆధారపడి జీవించేవారి ఆర్థిక పరిస్థితి మెరుగుపరిచే విధంగా విధానాలు రూపకల్పన చేయాలి. వాస్తవాన్ని దృష్టిలో ఉంచుకొని ముందుగా వారిలో ఆత్మవిశ్వా సం పెంచేందుకు రాజకీయాలకు అతీతంగా త్రికరణశుద్ధిగా ప్రయత్నం జరగాలి. ముందుగా నకిలీ, నాసిరకాలను పారద్రోలాలి. చేపట్టే కార్యక్రమాల్లో అవినీతికి ఆస్కారం లేకుండా చూడాలి. ప్రకృతి సహాయనిరాకరణకు మించి మానవ వంచనకు గురై కృంగికృశించిపోతున్న రైతాంగానికి అభయహస్తం అందించాలి. వారికున్న ఒకేఒక ఉపాధి వారిపాలిట మృత్యువుగా పరిణమించకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. అప్పుడే ఆ సినీ కవి స్వప్నం నిజమౌతుంది.*

దామెర్ల సాయిబాబ

'కల్లాకపటం కాననివాడా లోకం పోకడ తెలియనివాడా.. అంటూ రైతులను ఉద్దేశించి పాట రాస్తూ 'పల్లెటూళ్లలో చెల్లనివాళ్లు, పాలిటిక్స్‌తో బతికేవాళ్లు...ప్రజాసేవయని అరిచేవాళ్లు, ఓట్లు గుంజి నిను మరిచేవాళ్లు, పదవులు స్థిరమని భ్రమిసేవాళ్లు, నీవేదిక్కని వస్తురుపదవోయ్.. రోజులు మారాయి అంటూ ఏడు దశాబ్దాల క్రితమే ఒక సినీకవి కోసరాజు ఆశాభావం వ్యక్తం చేశారు. ఆ పరిస్థితి వచ్చే రోజు,ఈ రోజులు మారేరోజు, ఆ కవి కల నిజమయ్యే రోజు కనుచూపుమేరలో కన్పించడం లేదు. వ్యవసాయం పట్ల గౌరవం మరింత తగ్గిపోతున్నది. ప్రకృతి కూడా రైతుపై పగబట్టి, పిచ్చిపట్టినట్టు వ్యవహరిస్తున్నదేమోననిపిస్తున్నది. ఆటుపోట్లతో అతలాకుతలం అవుతున్న అన్నదాతలకు నేతలు ఇచ్చే ఉపన్యాసాలు, చేసే వాగ్దానాలు ఆకలి మంటలపై మాటలు చిలకరించినట్లుగా ఉంటున్నది. మొన్న ఖరీఫ్ దారుణంగా దెబ్బతీసింది. విడవని వర్షాలు, వరదలతో రైతులుపడ్డ కష్టాలు అన్నీఇన్నీ కావు. తొలకరి వర్షాలు ఖరీఫ్‌కు కొంత ఊరట కలిగించినా ఆ తర్వాత వాయు గుండాలు, తుఫాన్‌లు, సృష్టించిన బీభత్సంతో లక్షలాది ఎకరాల్లోని వరిపంట ముంపునకు గురైంది. ఇక మెట్ట పంటల గురించి చెప్పాల్సిన పనిలేదు. ముఖ్యంగా పత్తి, మొక్కజొన్న, మిర్చి పంటల రైతులకు కోలుకోలేని దెబ్బ తగిలింది. ఇప్పటికీ వర్షాలు వదలలేదు. మళ్లీ ఇప్పుడు తాజాగా ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడ్డ వాయుగుండం తుఫాన్‌గా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు రైతులను ఆందోళనకు గురి చేస్తున్నాయి. ఖరీఫ్‌కు సంబంధించిన ధాన్యం ఇంకా కళ్లాల్లోనే ఉంది. కొనుగోళ్లలో జరుగుతున్న తీవ్ర జాప్యం రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నది. మొత్తం మీద రెండు తెలుగు రాష్ట్రాల్లో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఈ క్లిష్టపరి స్థితుల్లో ఎదురొడ్డిపోరాడి అంతో ఇంతో పండించు కొని తెచ్చిన సరుకులను అమ్ముకోవడంలో అన్నదాతలు పడుతున్న ఇబ్బందులు పరాకాష్ఠగా చెప్పొచ్చు. అసలు పత్తి పెట్టవద్దు, పాణం మీదకు తెచ్చుకోవద్దని పెద్దలనాటినానుడి మళ్లీ ఇప్పుడు పత్తి రైతులకు పదేపదే గుర్తుకువస్తున్నది. రైతుల వద్ద ప్రతి యేడాది పత్తి కొనుగోలు చేసే కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఈసారి ఎందుకో సజావుగా కొనుగోలు చేయడం లేదు. తడిచిన పత్తిని కొనుగోలుకు ససేమిరా అంటున్నారు. నిబంధనల మీద నిబంధనలు విధిస్తున్నారు. ఎల్1, ఎల్2 అంటూ రైతులను ఇబ్బంది పెట్టేందుకు అన్నిదారులను అన్వేషిస్తున్నారు. రెండు రోజుల పాటు ఏకంగా కొనుగోళ్లు ఆపేశారు. చివరకు తెలంగాణ వ్యవసాయశాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జోక్యం చేసుకొని జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాలతో చర్చలు జరిపి కొనుగోలుకు తెరలేపించారు. ఇక మొక్క జొన్న రైతుల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. మొక్క జొన్నలు మార్కెట్‌కు తీసుకువచ్చిన తర్వాత తూకం వేసిన పిదప లారీలు వచ్చి లోడ్ చేసే వరకు రైతులదే బాధ్యత అని అధికారగణం ఆదేశాలు జారీచేసింది. తూకం ఎప్పుడు వేస్తారో తెలియదు. ఎప్పుడు లారీలు వస్తాయో అంత కంటే తెలియదు. వచ్చిన తర్వాత లోడ్ ఎప్పుడు చేస్తారో చెప్పేవారు ఉండరు.గతంలో ఎప్పుడూలేని నిబంధనలు ఇప్పుడు పెడుతున్నారు. దీంతో సరుకులు తూకం వేసిన తర్వాత లారీ వచ్చేవరకు మార్కెట్ యార్డులలోనే రైతులు కాపలా కాయాల్సివస్తున్నది. మరొకపక్క రాత్రిపూట దొంగలు క్వింటాళ్లకొద్దీ సరుకులను తరలించుకుపోతున్నారు. సిసికెమెరాల్లో రికార్డు అవుతున్నా చర్యలు అంతంత మాత్రంగానే ఉంటున్నాయి. ఇక వరి రైతుల గురించి ఎంత తక్కువగా చర్చిస్తే అంతమంచిదేమో. తెలం

## ఒక్క మాట


గాణ ప్రభుత్వం ప్రకటించిన క్వింటాలుకు ఐదువందలరూపాయల బోనస్ గత ఖరీఫ్ సీజన్‌లో ఇవ్వాల్సిన బోనస్ ఇప్పటికీ కొందరికి అందలేదు.తమ సమస్యల పరిష్కారం కొరకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోఅఖిలపక్షం ఆధ్వర్యంలో శుక్రవారం నలభైనాలుగు జాతీయ రహదారిపై ఆందోళనకు దిగారు. రాస్తారోకో చేయడంతో వందలాది వాహనాలు ఆగిపోయాయి. ప్రకృతి సహాయ నిరాకరణతోపాటు తోటి మానవుడు చేస్తున్న దోపిడీకి మరొకపక్క అన్నదాతలు విలవిల్లాడుతున్నారు. కళ్లముందు నకిలీ, నాసిరకం విత్తనాలు, పురుగుమందులతో రైతులు దోపిడీ చేస్తున్నా పట్టించుకోవడం లేదు.అందిన చోటల్లా అప్పులు చేసి పెట్టుబడిపెట్టి తీరాపంట వచ్చే సమయానికి విత్తనాలు నాసిరకమో, నకిలీవనో తేలడం, లేక వచ్చిన రోగానికి కొట్టిన పురుగు మందులు బోగస్ కావడమో జరిగి రైతులు కుప్పకూలిపోతున్నారు. మళ్లీ అప్పులు ఇచ్చేవారు లేక, పెట్టుబడి లేక మరోపక్క అన్నానికి జరక్క ఆత్మహత్యలవైపు అడుగులు వేస్తున్నారు. ఒక్కరు కాదు, ఇద్దరు కాదు దేశవ్యాప్తంగా వేలాదిమంది ఇప్పటికే ఆత్మహత్యలు చేసుకున్నారు. నేటికీ రోజుకు ఎక్కడో ఒకదగ్గర రైతులు బలవన్మరణానికి పాల్పడుతున్నారు. మరొకపక్క కన్నవారిని, పుట్టిన ఊరును వదిలి లక్షలాది మంది రైతు కూలీలు వలసబాట పడుతున్నారు. రానురాను వ్యవసాయం ఒక శాపంగా పరిణ మించింది. ఏ దిక్కులేక మరో గత్యంతరం లేనివారే గ్రామాల్లో వ్యవ సాయంతో జీవనం సాగిస్తున్నారు. ఏచిన్న అవకాశం దొరికినా గ్రామాన్ని, వ్యవసాయాన్ని వదిలి పట్టణాలవైపు పరుగులు తీయ దానికి వెనుకాడడం లేదు. అందుకే గ్రామాల్లో జనాభా తగ్గిపోతుంటే పట్టణాల్లో, నగరాల్లో ఊహకు అందకుండా పెరిగిపోతున్నది. ప్రభుత్వాల వైపునుంచి చేపడుతున్న చర్యలు ఆశించిన మేరకు ఫలితాలు ఇవ్వడంలేదు. ఉపన్యాసాలు, వాగ్దానాలు, పత్రికాప్రకటనలకు మాత్రం కొదవ ఉండడంలేదు. తమ ప్రభుత్వం రైతు పక్షమని, తాము రైతుల శ్రేయోభిలాషులమంటూ వ్యవసాయానికి అగ్రస్థానం ఇచ్చి అభివృద్ధివైపు నడుపుతామని ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని చాలా కాలంగా చెప్పుకుంటూనే ఉన్నారు. ఆత్మ హత్య సమస్యకు పరిష్కారం కాదని ధైర్యం కూడా చెబు తున్నారు. ఇలా అన్నదాతల్లో ఆత్మవిశ్వాసం పెంచేందుకు మాటల్లో అన్నిప్రయత్నాలు చేస్తున్నారు. రైతులు ఆత్మహ త్యలు చేసుకోవడానికి దారి తీస్తున్న కారణాలను అన్వేషించి పరిష్కార మార్గాలు సూచించేందుకు జయతీ ఘోష్ నేతృ త్వంలో ఏర్పాటైన నిపుణుల కమిటీ ప్రతిపాదనల్లో 114 సూచనలను ఆనాటి ప్రభుత్వం ఆమోదించింది. ఆ తర్వాత ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. మరెన్నో పథకాలు ప్రవేశ పెట్టారు.కోట్లాది రూపాయలు వెచ్చిస్తూనే ఉన్నారు. ఇంత చేస్తున్నా వ్యవసాయరంగం ఏమాత్రం కోలుకోలేకపోతున్నది. విత్తేదగ్గర నుంచి విక్రయించేవరకు అన్నీ కష్టాలే. పాలకులు మూలాల్లోకి పోవాలి. ఉపన్యాసాలతో వారిలో ఆత్మస్థైర్యం పెరగదు.తమ అభ్యున్నతి కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నదన్న విశ్వాసం, నమ్మకం వారిలో కలిగించాలి. ఉపన్యాసాలు, ప్రకటనలతోపాటు చేతల్లో ఫలితాలు అందినప్పుడే నమ్మకం, విశ్వాసం పెరుగుతుంది. అప్పుడే వారి ఉపన్యాసాలకు ఒక అర్థంపర్థం ఉంటుంది. ప్రభుత్వ విధానాల్లో మార్పురావాలి. ప్రపంచ బ్యాంకు పంథాలో కూడా మార్పు కన్పిస్తున్నది. పేదరికం అంతం కావాలంటే భారత్ లాంటి దేశాలు వ్యూహాన్ని మార్చుకోవాల్సిన అవసరం ఉందని గతంలో ప్రపంచ బ్యాంకు అభివృద్ధి నివేదికలో స్పష్టం చేసింది. మార్కెట్ ఆధారిత సంస్కరణల పేరుతో అనుసరిం చిన వ్యూహం పనిచేయ లేదని వాటి స్థితిగతుల ఫలితాలు ఇవ్వలేదని ప్రపంచబ్యాంకు ఏనాడో అంగీకరించింది. పేదరిక నిర్మూలన కార్యక్రమాలకు కొత్త ఊపిరి ఇవ్వాలంటే వ్యూహాన్ని పునర్ నిర్వచించుకోవాలని కోరింది. పేదలు తమ జీవనాన్ని మెరుగుపరుచుకోవడానికి ఇప్పుడు పరిస్థితులు సరిపోవడం లేదని భారత్ అభివృద్ధికి వ్యవసాయరంగమే ప్రధాన వనరు అని స్పష్టం చేసింది. గ్రామీణ భారతంలో పేదల ఆర్థిక పరిస్థితికి వ్యవసాయోత్పత్తుల పెరుగుదలే కీలకమని స్పష్టంచేసింది. ఇప్పటికైనా పాలకులు వాస్తవపరిస్థితులు గ్రహించాలి. గ్రామీణులను ముఖ్యంగా అన్నదాతలను దృష్టిలో ఉంచుకొని పథకాలు రూపొందించాలి. వ్యవసాయం పైనే ఆధారపడి జీవించే వారి ఆర్థికపరిస్థితి మెరుగుపరిచే విధంగా విధానాలు రూపకల్పన చేయాలి. వాస్తవాన్ని దృష్టిలో ఉంచుకొని ముందుగా వారిలో ఆత్మవిశ్వాసం పెంచేందుకు రాజకీయాలకు అతీతంగా త్రికరణశుద్ధిగా ప్రయత్నం జరగాలి. ముందుగా నకిలీ, నాసిరకాలను పారద్రోలాలి. చేపట్టే కార్యక్రమాల్లో అవినీతికి ఆస్కారం లేకుండా చూడాలి. ప్రకృతి సహాయ నిరాకరణకు మించి మానవ వంచనకు గురై కృంగికృశించి పోతున్న రైతాంగానికి అభయహస్తం అందించాలి. వారికి ఉన్న ఒకే ఒక ఉపాధి వారి పాలిట మృత్యువుగా పరిణమించకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. అప్పుడే ఆ సినీ కవి స్వప్నం నిజమౌతుంది. ●

# నిశ్శబ్దంగా రాలిపోతున్న యువత

సయ్యద్ నిసార్ అహ్మద్

రోజురోజుకు యువత ఆత్మహత్యలు పెరుగుతున్నాయి. ప్రభుత్వాలు మేలుకోకపోతే పెనుప్రమాదం. మన భారతదేశానికి ఊహించని ప్రమాద ఘటికలు మున్ముందు ఎదురయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఏ దేశానికైనా ప్రధాన ఆర్థిక వనరు మానవ వనరు. అందులోనూయువతే దేశానికి ప్రధాన ఆర్థిక వనరు. దేశంలో యువత ఎక్కువగా ఉంటే ఆ దేశం అంతవేగంగా అభివృద్ధి చెందుతుంది. ఈ కారణం చేతనే తన దేశంలో యువత సంఖ్యను గణనీయంగా పెంచేందుకు చైనా అధిక సంతానం కోసం అక్కడి ప్రజలను ప్రోత్సహిస్తోంది. ఇలా ప్రతిదేశం యువత సంఖ్య పెంచేందుకు నానాపాట్లు పడుతున్నాయి. కానీ అందుకు భిన్నంగా మన దేశంలోని వాతావరణం కనిపిస్తోంది. మన దేశానికి నేడు యువత సంఖ్య బలంగా ఉంది. ఇది సంతోషించదగ్గ పరిణామమైతే ఈ వనరు ఆకారణంగా చేజారుతోందన్న ఆందోళనకరమైన పరిస్థితి మరోవైపు కనిపిస్తోంది. దీనికి కారణం లేకపోలేదు. భారతదేశం అభివృద్ధిలో దూసుకుపోతున్న ఈ తరుణంలో, ఆ విజయాల వెనుక దాగి ఉన్న ఒక చీకటి సత్యాన్ని మనం తప్పక గుర్తించాలి. అదే భారత యువతలో పెరుగుతున్న మానసిక ఒత్తిడి, ఆత్మహత్యల సంఖ్య,సాంకేతిక ప్రగతి, ఆర్థికాభివృద్ధి గురించిమనం ప్రతిరోజూ మాట్లాడుతున్నా, మన యువతరం ఎదుర్కొంటున్న భావోద్వేగ పోరాటాల గురించి మాట్లాడటానికి మాత్రం చాలా అరుదుగా సిద్ధమవుతున్నాం. ఈ నిశ్శబ్దం ఇప్పుడు ప్రాణాలను బలిగొంటోంది. భారత ప్రజా ఆరోగ్యఫౌండేషన్ (పీహెచ్ఎఫ్ఐ) తాజా నివేదిక అందించిన గణాంకాలు మనల్ని తీవ్రంగా కలవరపెడుతున్నాయి. 15 నుండి 39 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న భారతీయుల్లో ఆత్మహత్యలు ఇప్పుడు ప్రధాన సమస్యగా మారుతోంది. ఇది కేవలం ఒక గణాంకం కాదు. ఇది మన సామాజిక వ్యవస్థలోని లోపాలను,కౌన్సిలింగ్ సేవల్లోని అంతరాలను, మానసిక ఆరోగ్యానికి మనం ఇస్తున్న ప్రాధాన్యత లేమిని ఎత్తి చూపుతోంది. మన యువతరం అనేక వైపుల నుండి తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కొంటోంది. ప్రపంచంలోనే అత్యంత కఠినమైన ప్రవేశ పరీక్షలు, కొద్దిపాటి ఉద్యోగాల కోసం తీవ్రమైన పోటీ. ఇవన్నీ యువతపై అపారమైన మానసిక భారాన్ని మోపుతున్నాయి. వైఫల్యంపై ఉన్న సామాజిక తీర్పు భయం వారిని మరింత కృంగదీస్తోంది. తమ పిల్లలుడాక్టర్లు లేదా ఇంజనీర్లు కావాలన్న తల్లిదండ్రుల అంచనాలు,వాటిని చేరుకోలేకపోతున్నామన్న భావన యువతలో ఆందోళనను పెంచుతోంది. సోషల్ మీడియాలో ఇతరుల 'పరిపూర్ణమైన' జీవితాలు, విజయాలు చూసి, తమ జీవితాలు అంత గొప్పగా లేవని భావించడం, నిరంతరం ఇతరులతో పోల్చుకోవడం వంటివి యువతలో తీవ్రనిరాశ, ఒంటరితనాన్ని పెంచి పోషిస్తున్నాయి. దురదృష్టవశాత్తు, మన సమాజంలో మానసిక సమస్యలు అంటే 'బలహీనత' అనే అపోహ ఉంది. 'మనసు బాగోలేదని చెబితే, సమాజం చిన్నచూపు చూస్తుందనే భయంతో చాలామంది యువకులు సహాయం అడగడానికి సంకోచిస్తున్నారు. ఈ ఆలస్యమే ప్రాణాలనుతీస్తోంది. కేవలం అవగాహన ప్రచారాలు సరిపోవు. మనకు ఇప్పుడు అత్యవసరం వ్యవస్థాత్మక మార్పులు, పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థుల మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి. అకడమిక్ విజయాలకే కాకుండా, భావోద్వేగ ఎదుగుదలకు, ఒత్తిడిని ఎదుర్కొనే నైపుణ్యాలను నేర్పడానికి ప్రత్యేకమైన తరగతులు,సెమినార్లు నిర్వహించాలి. ప్రతి విద్యా సంస్థలో అనుభవజ్ఞులైన, సులభంగా అందుబాటులో ఉండే కౌన్సిలర్లు ఉండేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాల్సివుంది. ఉద్యోగ స్థలాల్లో మానసిక ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మెరుగైన పని వాతావరణాన్ని సృష్టించాలి. ఉద్యోగులకు గోప్యతతో కూడిన కౌన్సిలింగ్ సేవలుఅందించాలి. ఉద్యోగులు విరామం తీసుకోవడానికి, వ్యక్తిగత జీవితానికి సమయం కేటాయించడానికి ప్రోత్సహించాలి. కౌన్సిలింగ్, థెరపీవంటి సేవలు శారీరక చికిత్సల మాదిరిగానే సాధారణంగా, ఆర్థికంగా అందుబాటులో ఉండాలి. గ్రామీణ ప్రాంతాలకుకూడా మానసిక ఆరోగ్య నిపుణుల సేవలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. యువత, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అందరూ ఒకరినొకరు అర్థం చేసుకోవాలి. విమర్శించడం కంటే, సహానుభూతితో వారి మాట వినాలి. ●

# ప్రజావాక్కు



## మావోయిస్టులకు జీవనోపాధి

**మావోయిస్టులు** తాము కోరుకున్న సమాజాన్ని తుపాకీ గొట్టంద్వారా సాధించలేరు. ఈమధ్య అనేక మంది ముఖ్య నాయకులు వారి అనుచర సభ్యులు ఎన్ కౌంటర్లో మరణించగామరెంతోమంది స్వచ్ఛందంగా పోలీసులకు లొంగిపోయారు. ఈమారణకాండలో గతంలోఎంతోమంది పోలీసులు కూడా మావోయిస్టులు పాతిన మందు పాతర్లలో, కాల్పులలో మరణించారు. కేంద్రప్రభుత్వం మావోయిస్టులను శాశ్వతంగా నిర్మూలించడానికి కంకణం కట్టుకుంది. అందుకోసం కాలపరిమితిని నియమించుకున్నది. అందుచేతఅందరూసాహసాలకు పోకలొంగిపోతే బాగుంటుంది. ప్రభుత్వం కూడా వారికి పునరావాసం కల్పిస్తామని అంటోంది. వీరంతా జనజీవన స్రవంతిలోకి త్వరలో వస్తారు.

*- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్*

## కొండెక్కిన కోడి గుడ్ల ధరలు

**తెలుగు** రాష్ట్రాల్లో సాధారణ ప్రజలు రోజూ వినియోగించే కోడిగుడ్డు ధరలుసామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి.. ఉత్పత్తి తగ్గి, డిమాండ్ పెరగడం వల్ల ధరలు ఒక్కసారిగా రికార్డు స్థాయికి చేరాయి. రిటైల్ మార్కెట్లో ఒక్కో గుడ్డు ధర రూ.7 దాటి పోవడం, హోల్‌సేల్ మార్కెట్లలోనూ ధరలు ఆల్‌టైమ్‌గరిష్టానికి చేరుకున్నాయి. ఈధరలు రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశంఉందని వ్యాపారులు అంచనా వేస్తున్నారు. ఉత్తర భారతంలో చలి తీవ్రత పెరగడంతో అక్కడికి తెలుగు రాష్ట్రాల నుంచి గుడ్ల ఎగుమతులు భారీగా పెరిగాయి. పెంచిన ధరలు తగ్గించాలి.

*- కామిడి సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా*

## నూతన విద్యావిధానం అవసరం

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీమెకాలే విద్యా విధానాన్ని 2035 నాటికి భారతదేశం నుండి పూర్తిగా తొలగించాలనే సంకల్పం వ్యక్తం చేయడం ఒక చారిత్రాత్మక నిర్ణయం అని చెప్పవచ్చు. ఇది భారత ఆత్మగౌరవాన్ని పునరుద్ధరించే సాహసోపేత ప్రయత్నం. ఇప్పటి ప్రపంచం టెక్నాలజీ ఆధారంగా వేగంగా మారిపోతోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అంటేఅంతర్జాతీయ మేధస్సు ముఖ్యంగా అమెరికన్ టెక్నాలజీ ప్రభావం ప్రపంచాన్ని ఒకే గ్లోబల్ విలేజ్‌గా మార్చేస్తోంది. అందువలన ప్రపంచధోరణికి అనుగుణంగా మన విద్యా విధానాన్ని మలచడం అవసరం.

*- వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి*

## ఏకరీతి అవయవ దానం అవసరం

**దేశంలో** అవయవ దానం, మార్పిడి వ్యవస్థను మరింత పారదర్శకంగా, నిష్పక్షపాతంగా మార్చేందుకు సుప్రీం కోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని ఏకరీతిగల జాతీయ అవయవ దాన విధానం రూపొందించాలని ఆదేశించడం ప్రశంసనీయం. ఇప్పటికీ రాష్ట్రాల వారీగా వేర్వేరు నియమాలు కొనసాగుతుండడం వలన అవయవాల కేటాయింపులోఅసమానతలు, పేదలపై అన్యాయం వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో దేశవ్యాప్తంగా ఒకే విధమైన నిబంధనలు ఉండటం అత్యవసరం. ప్రత్యేకంగా, అవయవ దాతల భద్రతపై కోర్టు చూపించిన శ్రద్ధ ప్రస్తావనీయమైనది. దాతలు ధనదాహం, ఒత్తిడి వంటి మార్గాల్లో దోపిడీకి గురికాకుండా స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించడం సమయావసరం. అంతేకాదు, రాష్ట్ర స్థాయి అవయవ మార్పిడి సంస్థలను ఏర్పాటుచేయాలని కోర్టు సూచించడం ద్వారా వ్యవస్థ మరింత బలపడే అవకాశం ఉంది.

*-తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి*

## ఆర్మీ పాలన

**పాకిస్తాన్‌లో** ఉపయోగిస్తున్న 27వ అధికరణ ఆర్మీ పాలనను మరింత కేంద్రీకృతంగా మరింత శక్తి వంతంగా మారుస్తున్నదా అంటే అవుననే సమాధానం వస్తుంది. ఇంతకు ముందు కూడా ఆర్మీ జనరల్ అధికారులు పాక్‌ను ఏలిన మునీర్ తన విశృంఖలతను చూపుతూ సర్వాధికారాలు చేలాయిస్తున్నారు. అది ఏమి చేస్తుంది? న్యాయ,కార్యనిర్వాహక వ్యవస్థలను ఆగం చేయడం, వాటికి వెన్నుముక లేకుండా చేయడం చేస్తుంది. ఆర్మీ దయాదాక్షి ణ్యాలపై ఆధార పడేట్టు చేస్తుంది.

*- భారత అవినాష్, జనగామ*

## రెవెన్యూ అధికారులు


**రాష్ట్రప్రభుత్వం** ఆర్థిక సహకారంతో రాష్ట్రంలోని నిరుపేదలకు పంచిన ఇండ్ల స్థలాలు కొన్నిచోట్ల భూకబ్జాలకు, భూ అక్రమాలు గురవుతున్నాయి. రెవిన్యూ కార్యాలయాలలో కాలనీలకు సంబంధించిన రికార్డులున్నాయి. ఇళ్ల స్థలాల కొలతలు, విస్తీర్ణం, కొనుగోలు అమ్మకాల వివరాలను సరిచేసి వివాదాలు లేకుండా చూడాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఆదేశించారు. ప్రభుత్వం పంచిన కాలనీలలో భూ కబ్జాల గురించి రెవిన్యూ అధికారులకు దరఖాస్తు చేసిన వికలాంగుల సమస్యలు పరిష్కారం చేయాలి.

*-రాపాక రవీందర్, జనగాం*

# పంచాయతీ పోరుకు రంగం సిద్ధం!

ఫిరోజ్‌ఖాన్

తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి డిసెంబర్ డెడ్‌లైన్ రాజకీయ వర్గాల్లో వేడి పుట్టిస్తోంది. కేంద్రం నుంచి రావాల్సిన సుమారు రూ.3,000 కోట్లు 15వ ఆర్థిక సంఘం నిధులను కాపాడుకునే ఏకైక లక్ష్యంతో, మార్చి 31వ తేదీలోపు ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వం వ్యూహాత్మకంగా లక్ష్యంగా పెట్టుకుంది. ఈ నేపథ్యంలో, రాష్ట్ర ఎన్నికల సంఘం ఈ నెల 25 లేదా 26 తేదీల్లో షెడ్యూల్ విడుదల చేసేందుకు ముమ్మర కసరత్తు చేస్తోంది. డెడికేటెడ్ కమిషన్ రిజర్వేషన్ల నివేదిక ప్రభుత్వానికి చేరినప్పటికీ, 50 శాతం పరిమితి, బీసీ కోటాపై హైకోర్టు విచారణ వంటి చట్టపరమైన సవాళ్లు ఇంకా వెంటాడుతూనే ఉన్నాయి. ప్రజాపాలన వారోత్సవాలు పూర్తవడానికి ముందే ఎన్నికల ప్రక్రియను ప్రారంభించడం వెనుక, అధికార పార్టీ తమ పథకాల ప్రచారాన్ని ఎన్నికల ప్రయోజనాలకు వాడుకోవాలనే రహస్య వ్యూహం దాగి ఉందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. రిజర్వేషన్ల విషయంలో పాత జీవోలను రద్దు చేయకుండా హడావుడిగా కొత్త నివేదికకు ఆమోదం తెలపడంచట్టపరమైన సవాల్‌కు తెరతీసింది. ఏదేమైనా, డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో మూడు దశల్లో పోలింగ్ నిర్వహించేందుకు యంత్రాంగం సిద్ధమవుతుండగా, ఆశావహులు తమ నామినేషన్లకు ముందే బినామీ వ్యూహాలను సిద్ధం చేసుకుంటున్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అత్యున్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు సంబంధించి తప్పులు లేకుండా ఓటర్ల జాబితా రూపొందించడం, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, సమస్యాత్మక కేంద్రాల గుర్తింపు, రిజర్వేషన్ల ప్రక్రియ, శాంతిభద్రతల అంశాలపై ఎస్ఈసీ దిశానిర్దేశం చేశారు. డిసెంబర్ 2025 తేదీలలోపు ఎన్నికల ప్రక్రియను ముగించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందనే సమాచారం వెలువడింది. భద్రతా కారణాల దృష్ట్యామూడు దఫాల్లో పోలింగ్ నిర్వహించడానికి ఎస్ఈసీ మొగ్గు చూపినట్లు తెలుస్తోంది. పంచాయతీ ఎన్నికల నిర్వహణలో అతి పెద్ద సవాలుగా ఉన్న రిజర్వేషన్ల అంశంపైనే ప్రస్తుతం ఉత్కంఠ కొనసాగుతోంది. 50 శాతానికి మించకుండా రిజర్వేషన్లు అమలు చేస్తూ డెడికేటెడ్ కమిషన్ నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. సామాజిక, ఆర్థిక, విద్య,



ఉపాధి, రాజకీయ, కుల సర్వే2024 నివేదిక ఆధారంగా బీసీ రిజర్వేషన్లను ఖరారు చేయాల్సి ఉంది. అయితే, గతంలో 42శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రయత్నించగా కొన్ని కారణాల వల్ల కోర్టు అడ్డుకుంది. ఈ నేపథ్యంలో, ఇప్పుడు బీసీల రిజర్వేషన్ కోటా పెంచుతారా లేదా పాత పద్ధతి (సుమారు 22.3 శాతం)నే కొనసాగిస్తారా అనేది తేలాల్సిఉంది. ఈ అంశంపై హైకోర్టు తీర్పు, ప్రభుత్వ తుది నిర్ణయానికి కీలకం కానుంది. డెడికేటెడ్ కమిషన్ నివేదికకు సర్క్యులేషన్ విధానంలో కేబినెట్ మంత్రుల ఆమో దం తీసుకునేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఈ ప్రక్రియ పూర్తయిన వెంటనే, పంచాయతీరాజ్ శాఖ రిజర్వేషన్ల శాతాన్ని ఖరారు చేస్తూ జీవో జారీ చేయనుంది. జీవో రాగానే, జిల్లా అధికారులు రెండు రోజుల్లో స్థానిక జనాభా ఆధారంగా రిజర్వేషన్లను ఖరారు చేస్తారు. సర్పంచుల రిజర్వేషన్లను ఆర్డీవోలు, వార్డు సభ్యుల రిజర్వేషన్లను ఎంపీడీవోలు ఖరారు చేసి, జాబితాను గెజిట్ రూపంలో ఈ నెల 23న ప్రచురించాలని పంచాయతీరాజ్ శాఖ ఆదేశాలు జారీ చేసింది. రిజర్వేషన్లు ఖరారు అయిన తర్వాత మార్పులు చేయరాదనే ఎస్ఈసీ ఆదేశంతో, అధికారులు తప్పులు లేకుండా జాబితా సిద్ధం చేసేందుకు అత్యంత అప్రమత్తంగా ఉన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ముందే, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను ఎస్ఈసీ పూర్తి చేస్తోంది. 23వ తేదీన తుది ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాలవారీగా ప్రచురించనున్నారు. ఓటర్ల అభ్యంతరాల స్వీకరణ, పరిష్కారం ప్రక్రియ కొనసాగుతోంది. ముఖ్యంగా, ఒకే ఇంట్లోని ఓటర్లు వేర్వేరు వార్డుల్లో ఉండకుండా, ఒకే వార్డు పరిధిలోకి వచ్చే విధంగా మ్యాపింగ్‌లో తప్పులను సవరించాలని ఎస్ఈసీ అధికారులను ఆదేశించింది. పాత జాబితాలో కొత్తగా ఓటర్లను చేర్చడం, తీసివేయడం చేయవద్దని స్పష్టం చేయడం ద్వారా, వివాదాలకు తావు లేకుండా ఎన్నికలకు వెళ్లాలని యంత్రాంగం భావిస్తోంది. ఎస్ఈసీకి పెద్దసవాలు మొత్తంగా, డిసెంబర్ డెడ్‌లైన్‌ను చేరుకునేందుకు యంత్రాంగం వేగంగా కదులుతోంది. ఈ హడావుడి వెనుక ఉన్న ఆర్థిక ఒత్తిడిని పక్కన పెడితే, ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరగడం అత్యవసరం. అయితే, క్షేత్రస్థాయిలో అధికార పార్టీ మద్దతుదారులు తమకు ఎన్నికల యంత్రాంగం నుంచి సహకారం ఉంటుందనే ధీమాతో ఉండగా, ప్రతిపక్ష శిబిరంలో మాత్రం రిజర్వేషన్ల ప్రక్రియలో లోపాలు జరుగుతాయేమోననే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అభ్యర్థుల ఎంపికలో పార్టీల బినామీవ్యూహాలు, ఆర్థిక బలం ప్రధాన పాత్ర పోషించనున్నాయి. ముఖ్యంగా, డబ్బు, మద్యం పంపిణీ సంస్కృతికి అడ్డుకట్ట వేయడం ఎస్ఈసీకి అతిపెద్ద సవాలు కానుంది. స్థానిక సంస్థల ఎన్నికలు ప్రజాస్వామ్యా నికి పట్టుకొమ్మలు. ఈ ఎన్నికల ద్వారా సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకోవాల్సిన బాధ్యత ఓటర్లపైనా, ఎన్నికల ప్రక్రియను నిష్పక్షపాతంగా నిర్వహించాల్సిన బాధ్యత ఎస్ఈసీపైనా ఉంది. ●

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)



## బ్రిటన్ వలస విధానాల్లో


# భారీ మార్పులు!

### పర్మనెంట్ రెసిడెన్సీకి 20యేళ్లకు పైగానే వెయిటింగ్

**లండన్, నవంబరు 21:** బ్రిటన్ ప్రభుత్వం గత 50 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా తమ వలస విధానంలో పెను మార్పులకు శ్రీకారం చుట్టింది. కీర్ స్టార్మర్ నేతృత్వంలోని ప్రభుత్వం తీసుకొస్తున్న కొత్త నిబంధనల ప్రకారం, చట్టబద్ధమైన వలసదారులు సైతం దేశంలో శాశ్వతంగా స్థిరపడటానికి (సెటిల్‌మెంట్) దరఖాస్తు చేసుకోవాలంటే 20 ఏళ్ల వరకు వేచి ఉండాల్సి రావచ్చు. దేశానికి, ఆర్థిక వ్యవస్థకు తోడ్పడే వారికి, నిబంధనలు పాటించే వారికి మాత్రమే ప్రాధాన్యత ఇచ్చేందుకే ఈ సంస్కరణలు చేపట్టినట్లు హోం సెక్రటరీ షబానా మహమూద్ స్పష్టం చేశారు. ప్రతిపాదిత కొత్త విధానం ప్రకారం, వివిధ రంగాల వారికి వేర్వేరు కాలపరిమితులుంటాయి. నేషనల్ హెల్త్ సర్వీస్ (ఎన్‌హెచ్‌ఎస్)లో పనిచేసే డాక్టర్లు, నర్సులు 5 ఏళ్లకే సెటిల్‌మెంట్‌కు అర్హత సాధిస్తారు. అత్యధికంగా సంపాదించేవారు, పారిశ్రామికవేత్తలు కేవలం 3 సంవత్సరాల్లోనే స్థిరపడేందుకు అవకాశం ఉంటుంది. అయితే, తక్కువ వేతనం ఉన్న కార్మికులు 15 ఏళ్లు, ప్రభుత్వ ప్రయోజనాలు (బెనిఫిట్స్) పొందే వలసదారులు 20 ఏళ్లు వేచి ఉండాలి. అక్రమ వలసదారులు, వీసా గడువు ముగిసినా దేశంలోనే ఉన్నవారు స్థిరపడాలంటే 30 ఏళ్లు ఆగాల్సి ఉంటుంది. ఈ మార్పులు 2021 నుంచి యూకేకి వచ్చిన దాదాపు 20 లక్షల మంది వలసదారులపై ప్రభావం చూపనున్నాయి. వీరిలో అత్యధిక నైపుణ్యం కలిగిన వలసదారులుగా ఉన్న భారతీయుల సంఖ్య కూడా గణనీయంగా ఉంది. అయితే, ఇప్పటికే సెటిల్డ్ స్టేటస్ పొందిన వారికి ఈ నిబంధనలు వర్తించవని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ కొత్త ప్రణాళికలపై 12 వారాల పాటు ప్రజాభిప్రాయ సేకరణ జరిపి, వచ్చే ఏడాది ఏప్రిల్ నుంచి అమల్లోకి తేవాలని ప్రభుత్వం భావిస్తోంది. మరో కీలక మార్పు ఏంటంటే, వలసదారులకు ప్రభుత్వ ప్రయోజనాలు, సామాజిక గృహ వసతి వంటివి సెటిల్‌మెంట్ పొందిన వెంటనే కాకుండా, బ్రిటిష్ పౌరసత్వం పొందాకే లభిస్తాయి. "బ్రిటన్‌లో స్థిరపడటం అనేది హక్కు కాదు, అదొక అదృష్టం. దాన్ని సంపాదించుకోవాలని హోం సెక్రటరీ షబానా మహమూద్ వ్యాఖ్యానించారు. ఈ సంస్కరణలు యూకే సెటిల్‌మెంట్ విధానాన్ని ఐరోపాలోనే అత్యంత కఠినమైనదిగా మార్చనున్నాయి.

# తక్షణమే 'సర్' నిలిపేయండి

- ఎన్నికల సంఘానికి మమతాబెనర్జీ లేఖ - ఘాటుగా జవాబిచ్చిన అమిత్ షా
- 'సర్'కు వ్యతిరేకంగా పిటిషన్లు - విచారణకు సుప్రీంకోర్టు అంగీకారం - ఇసికి త్రిసభ్య ధర్మాసనం నోటీసులు



**న్యూఢిల్లీ, నవంబరు 21:** పశ్చిమబెంగాల్‌లో తక్షణమే 'సర్'ను నిలిపేయాలని కోరుతూ కేంద్ర ఎన్నికల సంఘం(సిఇసి)కు ముఖ్యమంత్రి మమతాబెనర్జీ లేఖ రాశారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ బెంగాల్‌లో అరాచకంగా, బలవంతంగా, ప్రమాదకరంగా సాగుతోందని ఆ లేఖలో ఆరోపించారు. ప్రణాళిక లేకుండా, స్పష్టమైన సమాచారం లేకుండానే ఎస్ఐఆర్ చేపట్టారని మండిపడ్డారు. ఎస్ఐఆర్‌లో పాల్గొం టున్న అధికారులు అసాధారణ పని ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే కొందరు ఉద్యో గులు ఆస్పత్రి పాలయ్యారు. ఇద్దరు ఆత్మహత్య చేసుకున్నారు. అందుకు దారితీసిన పరిస్థితులు, కారణాలు వివరిస్తూ సిఇసి జ్ఞానేశ్ కుమార్‌కు మూడు పేజీల లేఖ రాశారు. ఎస్ఐఆర్‌ను తక్షణమే నిలిపేయాలని కోరారు. క్రమంగా దేశంలోకి వస్తున్న చొరబాటుదారులను కొన్ని రాజకీయ పార్టీలు రక్షి ంచే ప్రయత్నం చేస్తున్నా యని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆరో పించారు. కొన్ని రాష్ట్రాలు, రాజకీయ పార్టీలు చొరబాటుదారులను రక్షి ంచేందుకు ప్రయత్ని స్తున్నాయన్నారు. చొరబాటు దారులను అడ్డు కోవడం దేశ భద్రతకు ఎంతో కీలకమని చెప్పా రు. ప్రజాస్వామ్య పరి రక్షణకు చొరబాట్లను నిరోధించాల్సిన అవసరం ఉందని, కానీ కొన్ని రాజకీయ పార్టీలు చొరబాటు దారులను సమర్థించే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శిం చారు. ఈ మేరకు అమిత్ షా శుక్రవారం ఎక్స్‌లో ట్వీట్ చేశారు. అయితే ఆయన నేరుగా మమతా బెనర్జీ పేరును ప్రస్తావించలేదు. ఇసికి మమత లేఖ రాసిన నేపథ్యంలో అమిత్ షా వ్యాఖ్యలకు ప్రాధాన్యత ఏర్పడింది. ఆ తర్వాత బిఎస్ఎఫ్ డైమండ్ జూబ్లీ వేడుకల్లోనూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఇదే అంశాన్ని పునరుద్ఘాటించారు. ఉత్తరప్రదేశ్, తమిళనాడు, కేరళ సహా ఇతర రాష్ట్రాల్లో ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను నిర్వ హించాలనే ఎన్నికల కమిషన్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పటిషన్లను విచారించ డానికి సుప్రీంకోర్టు శుక్రవారం అంగీకరించింది. కేరళ ప్రభుత్వంతోపాటు పలువురు రాజకీయ నేతలు వేర్వేరు కారణాలతో వివిధ రాష్ట్రాల్లో చేపట్ట నున్న ఎస్ఐఆర్‌ను సవాలు చేస్తూ పిటిషన్లు దాఖలు చేశారు. వీటిని విచారించ డానికి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎస్‌విఎన్ భట్టి, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం అంగీకరించింది. అంతేకాదు దీనిపై వివరణ ఇవ్వాలని ఎన్నికల కమిషన్‌కు త్రిసభ్య ధర్మా సనం నోటీసులు జారీ చేసింది. కేరళలో ఎస్ఐ ఆర్ చేపట్టడాన్ని సవాల్ చేసిన పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ మాట్లాడారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగాల్సి ఉందని, అందువల్ల ఎస్ఐఆర్ అత్యవసర విచారణ అవసమన్నారు. దీనితో కేరళలో ఎస్ఐఆర్‌ను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై నవంబర్ 26న విచారణ చేస్తామని సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. అలాగే ఇతర రాష్ట్రాల్లో ఇదే అంశంపై దాఖలైన పిటిషన్లను డిసెంబర్ మొదటి లేదా రెండో వారంలో విచారణ చేస్తా మని స్పష్టం చేసింది. వాస్తవానికి దేశవ్యాప్తంగా ఎస్ ఐఆర్ నిర్వహించాలని ఈసీ తీసుకున్న నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు ఇప్పటికే విచారణ చేస్తోంది. ఇక నవంబర్ 11న, తమిళనాడు, బంగాల్‌లో ఎస్ఐఆర్ నిర్వహణను సవాల్ చేస్తూ డిఎంకె, సిపిఎం, కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్ పిటిషన్లపై సుప్రీంకోర్టు,

## గవర్నర్లకు గడువు విధించేలా రాజ్యాంగంలో సవరణలు తేవాలి

### అంతవరకు పోరాడుతూనే ఉంటాం: తమిళ సిఎం స్టాలిన్

**చెన్నై, నవంబర్ 21:** శాసనసభలు ఆమోదించి పంపించిన బిల్లులకు సమ్మతి తెలిపే విషయంలో రాష్ట్రపతి, గవర్నర్లకు న్యాయస్థానాలు గడువు విధించలేవని సుప్రీంకోర్టు స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. దీనిపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ స్పందించారు. బిల్లులపై నిర్ణయం తీసుకునేలా గవర్నర్లకు గడువు విధించే విధంగా రాజ్యాంగంలో సవరణలు తెచ్చేవరకు తమ పోరాటం ఆపబోమని వెల్లడించారు. ప్రెసిడెన్షియల్ రిఫరెన్స్‌లో సుప్రీంకోర్టు ఇచ్చిన అభిప్రా యం ఏప్రిల్ 8 నాటి తీర్పును ప్రభావితం చేయలేదు. వాస్తవానికి ఎన్నికైన ప్రభుత్వం డ్రైవర్ సీటులో ఉండాలని, రాష్ట్రంలో రెండు పాలక వర్గాలు ఉండకూడదని సుప్రీం తీర్పు పునరుద్ఘాటించింది. బిల్లులను పక్కన పడేసేలా వీటో అధికారం చూపే అవకాశం గవర్నర్లకు ఉండదు. బిల్లులను నిలిపివేసే అధికారం వారికి లేదు. రాష్ట్ర హక్కులు, సమాఖ్యవాదం కోసం మా పోరాటం కొనసాగుతూనే ఉంటుంది అని స్టాలిన్ స్పష్టం చేశారు. తమిళనాడు గవర్నర్ బిల్లులను నిరవధికంగా నిలిపివేయడాన్ని సవాల్ చేస్తూ ఆ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ ఆర్.మహదేవన్ ధర్మాసనం ఏప్రిల్ 8న నిర్ణయం వెలువరించింది. ఆ తీర్పు రాష్ట్రపతి, గవర్నర్ అధికారాల్లో జోక్యం చేసుకున్నట్లుగా ఉండటంతో మే 13న ప్రథమ పౌరురాలు ద్రౌపదీ ముర్ము 14 ప్రశ్నలతో సిజెఐకి లేఖ రాశారు.

# ఐదేళ్లూ సిద్దరామయ్యే సిఎం

### స్పష్టం చేసిన డి సిఎం శివకుమార్

### కర్ణాటక రాజకీయ సంక్షోభానికి తెర



**బెంగళూరు, నవంబర్ 21:** కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వంలో నాయకత్వం మార్పు ప్రచారానికి ఎట్టకేలకు తెరపడింది. ముఖ్యమంత్రిగా అయిదేళ్లు సిద్ధరామయ్యే కొనసాగుతారని డిప్యూటీ సిఎం డికె శివకుమార్ స్పష్టం చేశారు. తామంతా ఆయనకు సహకరిస్తామని వెల్లడించారు. ఈ మేరకు ఎక్స్ పోస్ట్‌తో క్లారిటీ ఇచ్చారు. మొత్తం 140 మంది శాసనసభ్యులు నా ఎమ్మెల్యేలే. గ్రూప్‌లు కట్టడం నా రక్తంలోనే లేదు. మంత్రివర్గ పునర్‌వ్యవస్థీకరణ చేపట్టాలని సిఎం నిర్ణయించారు. మంత్రి కావాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. ఈ క్రమంలోనే ఢిల్లీలోని హైకమాండ్‌తో వారు సమావేశం అవడం సాధారణమే. అది వారి హక్కు కూడా. అధిష్టానం వద్దకు వెళ్లవద్దని మేం వారిని ఆపలేం కదా! అయిదేళ్లు తానే ముఖ్యమంత్రిగా కొనసాగుతానని సిఎం చెప్పారు. ఆయనకు మేమంతా అభినందనలు తెలియజేస్తున్నాం. ఆయనతో కలిసి పనిచేస్తాం. సిఎం అయినా, నేనైనా పదే పదే చెప్పేది ఒక్కటే హైకమాండ్ ఆదేశాలకు మేం కట్టుబడి ఉంటాం అని డికె శివకుమార్ తన పోస్టులో రాసుకొచ్చారు. 2023లో జరిగిన కర్ణాటక విధానసభ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కాంగ్రెస్ గద్దెనెక్కిన నాటి నుంచీ రెండున్నరేళ్ల తర్వాత అధికార పంపిణీ ఉంటుందని ప్రచారంలో ఉంది. గురువారంతో సిద్ధరామయ్య నేతృత్వంలోని సర్కార్‌కు రెండున్నరేళ్లు నిండాయి. దీంతో రాజకీయం వేడెక్కింది. సిద్ధరామయ్య, డికె శివకుమార్ మద్దతుదారులు ఒక్కొక్కరుగా ఢిల్లీలకి వెళ్లడంతో ఈ ప్రచారం మరింత జోరందుకుంది. సిఎంగా శివకుమార్‌కు పగ్గాలు ఇవ్వాలని ఆయన మద్దతుదారులు హైకమాండ్‌ను అభ్యర్థించినట్లు కూడా వార్తలు వచ్చాయి. అయితే అధికార పంపిణీ అంశాన్ని మొదటి నుంచి తోసిపుచ్చుతున్న సిద్ధరామయ్య అయిదేళ్లు తానే సిఎంగా ఉంటానని పలుమార్లు బహిరంగంగానే చెప్పారు. ఎమ్మెల్యేల్లో అత్యధికుల మద్దతు తనకు ఉందని అన్నారు. ఈ క్రమంలోనే ఇటీవల ఢిల్లీ వెళ్లిన సిద్ధరామయ్య లోక్‌సభ విపక్ష నేత రాహుల్‌గాంధీ, ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేలతో వేర్వేరుగా సమావేశమై మంత్రివర్గ విస్తరణకు అవకాశం ఇవ్వాలని కోరారు. క్యాబినెట్‌లో మార్పులు చేస్తే అసంతృప్తులను బుజ్జగించవచ్చని సిఎం భావించారు.

## 23 యేళ్లనాటి మర్డర్ మిస్టరీ ఛేదించిన ఢిల్లీ పోలీస్!





**న్యూఢిల్లీ, నవంబరు 21:** ఢిల్లీలో దాదాపు 23 ఏళ్ల క్రితం సంచలనం సృష్టించిన జంట హత్యల కేసు మిస్టరీని క్రైమ్ బ్రాంచ్ పోలీసులు ఛేదించారు. ఒక మహిళ, ఆమె రెండేళ్ల కుమార్తెను అత్యంత కిరాతకంగా హత్య చేసి దశాబ్దాలుగా తప్పించుకు తిరుగుతున్న ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు పోలీసులు శుక్రవారం వెల్లడించారు. నిందితుల్లో ఒకరు 23 ఏళ్లుగా పరారీలో ఉండగా, మరొకరు ఇదే కేసులో శిక్ష పడి 18 ఏళ్ల క్రితం పెరోల్‌పై విడుదలై తప్పించుకు తిరుగుతున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, నిందితులను బీహార్ శివ్‌హార్ జిల్లాకు చెందిన అమలేష్ కుమార్, సుశీల్ కుమార్‌గా గుర్తించారు. 2002 జనవరి 28న సరితా విహార్‌లోని మదన్‌పూర్ ఖాదర్‌లో ఈ దారుణం జరిగింది. అనిల్ కుమార్ అనే వ్యక్తి ఇంటికి తిరిగి వచ్చేసరికి, అతని భార్య అనిత (22), రెండేళ్ల కుమార్తె మేఘ వంటగదిలో కత్తిపోట్లతో రక్తపు మడుగులో పడి ఉన్నారు. ఇంట్లోని వస్తువులు చిందరవందరగా పడి ఉన్నాయి. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టగా, టైలరింగ్ వ్యాపారంలో పోటీనే ఈ హత్యలకు కారణమని తేలింది. బాధితురాలి భర్త అనిల్ కుమార్‌కు వ్యాపారం బాగా జరగడంతో అసూయ చెందిన నిందితులు ఈ ఘాతుకానికి పాల్పడ్డారు. ఈ కేసులో సుశీల్ కుమార్‌కు ట్రయల్ కోర్టు మరణశిక్ష విధించగా, ఢిల్లీ హైకోర్టు దానిని యావజ్జీవ శిక్షగా మార్చింది. అయితే 2007లో పెరోల్‌పై బయటకు వచ్చిన సుశీల్ అప్పటి నుంచి పరారీలో ఉన్నాడు. టెక్నికల్ అనాలిసిస్, గ్రౌండ్ ఇంటెలిజెన్స్ సాయంతో పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. హత్య జరిగినప్పటి నుంచి తప్పించుకు తిరుగుతున్న అమలేష్ కుమార్‌ను గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో గుర్తించారు. అక్కడ అతను మారుపేరుతో కూలీగా పనిచేస్తున్నాడు. మరో నిందితుడు సుశీల్ కుమార్‌ను ఇండో నేపాల్ సరిహద్దులోని లాల్‌గఢ్ గ్రామంలో అదుపులోకి తీసుకున్నారు.

ఇద్దరు నిందితులు తమ నేరాన్ని అంగీకరించారని, వారిపై చట్టప్రకారం కేసులు నమోదు చేశామని డీసీపీ పంకజ్ కుమార్ తెలిపారు. ఎంతకాలం దాక్కున్నా చట్టం నుంచి ఎవరూ తప్పించుకోలేరని ఈ అరెస్టు నిరూపిస్తోందని పోలీసులు వెల్లడించారు.

## రాజీనామా తర్వాత తొలిసారి ప్రజల్లో కనిపించిన మాజీ ఉపరాష్ట్రపతి

### ఆర్ఎస్ఎస్ రచయిత పుస్తకావిష్కరణ సభలో పాల్గొన్న ధన్‌ఖడ్



**భోపాల్,నవంబరు 21:** ఉపరాష్ట్రపతిగా రాజీనామాచేసిన తర్వాతరాజ్యసభ మాజీ ఛైర్మన్ జగదీప్‌ధన్‌ఖర్ మొట్టమొదటిసారి ప్రజాబాహుళ్యంలో కనిపించారు. ఆరోగ్యకారణాల రీత్యా తాను తప్పుకుంటున్నట్లు ప్రకటించిన ధన్‌ఖర్ శుక్రవారం భోపాల్‌లో దర్శనమిచ్చారు. అందులోనూ ఆర్ఎస్ఎస్ అనుబంధ సమావేశంలో ఆయన కనిపించారు. 74 ఏళ్ల సుప్రీం న్యాయవాది గత జులై 21వ తేదీ వైద్యసలహామేరకు దిగిపోతున్నట్లు తెలిపారు. అంతకుముందు ఇదే ఏడాది గుండెపోటు కూడా రావడంతో ఆయన ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామాచేసారు. కాగా తాజాగా ఆయన ఆర్ఎస్ఎస్ ప్రతినిది డాక్టర్ మన్‌మోహన్ వైద్య "మనం మన విశ్వం" పేరిట రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించే సభలో పాల్గొన్నారు. కుశభవ్ థాక్రే కన్వెన్షన్ సెంటర్‌లో ఈ కార్యాక్రమం జరిగింది. సంఘ్ సిద్ధాంతకర్తలు, మేధావులు, బిజెపి ఆర్ఎస్ఎస్ మద్దతుదారులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. రాజీనామా తర్వాత మొట్టమొదటిసారి తన పుస్తకావిష్కరణకు విచ్చేసిన ధన్‌ఖర్‌కు రచయిత వైద్య ధన్యవాదాల చెపుతూ కార్యకర్తలకు ఇది స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని అన్నారు. పాశ్చాత్య ధోరణులమధ్యకొట్టుమిట్టాడుతున్న నేటి తరుణంలో భారత సంస్కృతి సంప్రదాయాలను చాటి చెపుతుందని ధన్‌ఖర్ అన్నారు.

## సంక్షిప్తంగా..

### కాప్ సదస్సులో అగ్నిప్రమాదం - 21 మందికి గాయాలు

**బ్రసిలా, నవంబరు 21:** బ్రెజిల్‌లోని బెలెమ్‌లో నిర్వహిస్తున్న కాప్-30 సదస్సులో అగ్నిప్రమా దం జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 21 మంది గాయపడ్డారు. మైక్రోవేవ్‌లో మంటలు రేగడంతో ప్రమాదం సంభవించిందని అగ్ని మాపక అధికారులు భావిస్తున్నట్లు తెలుస్తోంది. వాతావరణ సంక్షోభవం పరిష్కారానికి అంతర్జా తీయ ప్రయత్నాల బలోపేతానికి ఒప్పందం కుదుర్చుకోవడంపై చర్చలు జరుగుతుండగా ఈ ప్రమాదం జరిగింది. గురువారం సదస్సుకు సంబంధించిన సమావేశాలతోపాటు సంప్ర దింపులు, వివిధ దేశాలు నెలకొల్పిన పెవి లియన్లు, మీడియా సెంటర్ వంటి కీలక ప్రదేశాలు ఉన్న 'బ్లూ జోన్'లో మంటలు చెల రేగాయి. ఈ ఘటనలో 21 మంది గాయ పడగా.. సదస్సుకు హాజరైన వేలాది మంది ప్రాణభయంతో పరుగులు తీశారు.

ఈ క్రమంలో అగ్నిమాపక సిబ్బంది వెంటనే స్పందించి.. మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.

### మంటల్లో నుంచి ఎగిరిపడిన విమాన ఇంజిన్!

**వాషింగ్టన్, నవంబరు 21:** అమెరికాలోని కెంటకీలో ఇటీవల ఘోర విమాన ప్రమాదం జరిగింది. కార్గో విమానం కూలి 14 మంది దుర్మరణం చెందారు. ఈ దుర్ఘటనకు సంబంధించిన కీలక విషయాలు తాజాగా వెలుగులోకి వచ్చాయి. విమానం నుంచి ఇంజిన్ విడిపోవడంతోనే ప్రమాదం జరిగినట్లు దర్యాప్తు బృందం నిర్థారించింది. మంటల్లో నుంచి విమానం ఇంజిన్ ఎగిరిపడిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. టేకాఫ్ అవుతుండగా విమానానికి ఎడమవైపున ఉన్న రెక్క భాగంలోని ఇంజిన్ విడిపోవడం మొదలుపెట్టిందని దర్యాప్తు బృందం నిర్థారించింది. కాసేపటికే ఆ ఇంజిన్ విమానం నుంచి ఊడి ఎగిరిపడింది. విమానం మండుతూ ఊడి పడుతున్న దృశ్యాలు సిసిటివిలో



రికార్డయ్యాయి. వాటిని దర్యాప్తు బృందం విడుదల చేసింది. ప్రమాద సమయంలో విమానం కేవలం భూమికి 30 అడుగుల ఎత్తులోనే ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.

### పంజాబ్‌ప్రావిన్స్‌లో బాయిలర్‌పేలుడు -15 మంది మృతి, ఏడుగురికి గాయాలు


**కరాచి, నవంబరు 21:** పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌లో గల ఒక జిగురు తయారీ కర్మాగారంలో బాయిలర్ పేలిన ఘటనలో దాదాపు 15 మంది కార్మికులు మరణించగా, ఏడుగురు గాయపడ్డారు. ఈ దుర్ఘటన లాహోర్ నుంచి 130 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఫైసలాబాద్ జిల్లాలో శుక్రవారం ఉదయం సంభవించింది. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, శిథిలాల కింద మరికొంతమంది ఉండి ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు.

ఈ ఘటన జరిగిన వెంటనే ఫ్యాక్టరీ యజమాని పరారీ కాగా, మేనేజర్‌ను స్థానిక పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

### ఢిల్లీ కాలుష్యంపై క్రికెటర్ జాంటిరోడ్స్ ఆందోళన!



**న్యూఢిల్లీ, నవంబరు 21:** ఢిల్లీ వాయు కాలుష్యంపై దక్షి ణాఫ్రికా క్రికెటర్ జాంటీ రోడ్స్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాడు. ప్రస్తుతం తన కుటుంబంతో గోవాలో నివసిస్తున్న రోడ్స్, ఢిల్లీకి రాగానే గాలిలో నాణ్యత ఎంత దారుణంగా ఉందో వెంటనే అర్థమైందని అన్నాడు. ఈ కాలుష్య వాతావరణంలో పిల్లలను బయటకు వెళ్లి ఆడుకోమని ప్రోత్సహించడం ఎలా సాధ్యమని ఆవేదన చెందాడు. ఎన్డీటీవీకి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో రోడ్స్ ఈ కీలక వ్యాఖ్యలు చేశాడు. మేము గోవాలో సముద్రం పక్కన నివసిస్తాం. అక్కడ పరిశ్రమలు తక్కువ, గాలి ఎప్పుడూ స్వచ్ఛంగా ఉంటుంది. కానీ ఢిల్లీకి రాగానే ఆ తేడా స్పష్టంగా తెలిసిందని రోడ్స్ వివరించాడు. క్రీడలను ప్రోత్సహిస్తూ పిల్లలను బయట ఆడుకోమని చెప్పే తాను, ఢిల్లీ పరిస్థితులు చూసి అయోమయానికి



# అమలులోకి కొత్త లేబర్‌కోడ్స్!

**40 కోట్లమంది కార్మికులకు లబ్ది**
**కేంద్ర కార్మిక మంత్రిమన్సుక్ మాండవీయ**

**న్యూఢిల్లీ, నవంబరు 21:** కార్మికశాఖపరిధిలో అమలవుతున్న 29 చట్టాలస్థానంలో కేంద్రప్రభుత్వం నాలుగు కార్మిక కోడ్‌లను తీసుకువచ్చింది. కొత్త లేబర్‌కోడ్‌లప్రకారం మహిళలు రాత్రి షిఫ్టుల్లోకూడా ఏ రంగంలో అయినా పనిచేసు కోవచ్చు. పనికి తగిన వేతనం, సమాన పని, సమాన వేతనం అనేవి ఇపుడు చట్టంగా అమలులోకి వచానచయి. 40 ఏళ్లకుపైబడిన ఉద్యోగులకు తరచూ వైద్యపరీక్షలునిర్వహించాలని కూడా నిబంధనలు విధించారు. సంఘటిత, అసంఘటి తరంగాల్లోని అందరు కార్మికులకు నియామక ఉత్తర్వులు అనేవి తప్పనిసరిచేసింది. కనీస వేతన హామీ, సామాజికభద్రత ప్రతి ఒక్క ఉద్యోగికి ఉండాలని నిర్ణయించింది. గిగ్,ప్లాట్‌ఫామ్ వర్కర్లకు కూడా సమానపని సమానవేతనాలు ఉంటాయని నిర్దేశించింది. ఇప్పటికే రాత్రిషిఫ్టుల్లో మహిళల విధినిర్వహణ అనేది 20 రాష్ట్రాలు అమలుచేస్తుండటం విశేషం. దేశవ్యాప్తంగా కార్మికులు అందరికీ కార్మిక రాజ్యభీమా (ఇఎస్ఐసి) వర్తింపచేయాలనినిర్ణయించింది. పదిమందికంటే తక్కువ కాని ఉద్యోగులున్న సంస్థలన్ని కూడా విధిగా ఇఎస్ఐ అమలుచేయాలి. ప్రమాదకర విభాగాల్లోపనిచేస్తున్నవారికయితే మరింత భద్రతాపూర్వక బీమా కల్పించాలనినిర్ణయించింది. కొన్ని నిర్దేశిత రంగాలకు మాత్రమే ఇఎస్ఐసి కవరేజి ఉండేది. పదిమంది ఉద్యోగులకంటేతక్కువ ఉన్నవారిని సహజంగానే మినహాయించింది. కార్మిక మంత్రి మన్సుక్ మాండవీయ మాట్లాడుతూ ప్రతి కార్మికుడికి కొత్త కార్మికచట్టాలు హుందాతనాన్ని పెంచుతాయని అన్నారు. 40 కోట్లమంది కార్మికులకు సామాజికభద్రత పెరుగుతుందని, గ్రాట్యుటీ సదుపాయం స్పష్టమైన ఉద్యోగులకు ఏడాది జరిగిన తర్వాతనే లభిస్తుంది. ఐటి ఉద్యోగులకు ఏడో తేదీలోపే వేతనాలు చెల్లించాలి. మహిళా ఉద్యోగుల కుటుంబంలో అత్తమామలకు చోటు. దీనివల్ల డిపెండెంట్‌కవరేజి పెరుగుతుంది.

గిగ్‌వర్కక, ప్లాట్‌ఫామ్‌వర్క్, అగ్రిగేటర్స్‌కు చట్టంలో తొలిసారి నిర్వచనం. అగ్రిగేటర్లు వార్షిక టర్నోవర్‌లో 1నుంచి 2శాతం సామాజికభద్రతకు నిధులు కేటాయించాలి. ఆదార్ అనుసంధానిత యుఎఎన్ ద్వారా ఈ ప్రయోజనాలు అందించాలి.యుఎఎన్‌సాయంతో పోర్టబుల్‌చేసుకునే వెసులుబాటు కల్పించింది.



## గాజాలో ఏడు కిలోమీటర్ల నిడివికలిగిన సొరంగం

### 25 మీటర్లలోతున 80 అధునాతన గదులతో నిర్మాణం

**గాజాసిటీ, నవంబరు 21:** ఇజ్రాయెల్ రక్షణరంగ దళాలు గాజాస్ట్రిప్‌లో భారీ ఎత్తున నిర్మించు కున్న హమాస్ సొరంగాన్ని గుర్తించారు. ఇజ్రాయెల్ లెఫ్టినెంట్ హదర్ గోల్డిన్ మృత దేహం బయటపడిన చోట ఈ టన్నెల్ ఉన్నట్లు గుర్తించారు. గాజాపై ముప్పేట దాడిలో గోల్డిన్ మృతిచెందారు. రఫా పరిసరాల్లోనే ఈ అతిపెద్దభారీ టన్నెల్ ఉందని, ఈ సొరంగం హమాస్ కమాండర్లు ఆయుధ సామగ్రి భద్ర పరుచుకోవడం, దాడులకు ప్రణాళికలు చేయ డం, సుదీర్ఘకాలం బసచేసేందుకు వినియోగించే వారని తేలింది. ఏడు కిలోమీటర్ల పొడవున ఉన్న ఈ సొరంగంలో 80 గదులున్నాయి. 25 మీటర్ల లోతున ఏర్పాటుచేసిన ఈసొరంగం అత్యంత సురక్షితంగా ఉందని ఇజ్రాయెల్ దలా లు గుర్తించాయి. ఇజ్రాయెల్‌కు చెందిన షాయే టెట్13 నావల్ కమాండో యూనిట్, ఎలైట్ యాహాలోమ్ కంబాట్ ఇంజనీరింగ్ యూనిట్లు సంయుక్తంగా జరిపిన సోదాల్లో ఈ సొరంగం బయటపడింది. ముహమ్మద్ సిన్వర్‌తోపాటే చనిపోయిన మహమ్మద్ షబానాలు కూడా ఇక్కడే ఉన్నట్లు ఆనవాళ్లులభించాయి.

## ఇరాన్ చమురుపై అమెరికా ఆంక్షలు.. వాటిలో భారత్ సంస్థలు సైతం!

**వాషింగ్టన్, నవంబరు 21:** ఇరాన్ నుంచి చమురును ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలకు సరఫరా కాకుండా అడ్డుకునేందుకు అమరికా చర్యలు చేపట్టింది. అందులో భాగంగా ఆ దేశంలోని పలు కంపెనీలు, వ్యక్తులపై తాజాగా ఆంక్షలు విధించింది. ఇందులో భారత్‌కు చెందిన కంపెనీలతోపాటు కొందరు వ్యక్తుల పేర్లు కూడా ఉన్నాయి. టెహ్రాన్ సైనిక కార్యకలాపాలపై ఆర్థిక ఒత్తిడి తెచ్చే ప్రయత్నాల్లో భాగంగా ఈ ఆంక్షలు విధించినట్లు తెలుస్తోంది. ఇటీవల ఇజ్రాయెల్‌తో జరిగిన 12 రోజుల యుద్ధంలో ఓటమి నేపథ్యంలో టెహ్రాన్ సైనిక దళాలకు నిధులు సమకూర్చేందుకు ఈ చమురు ద్వారా వచ్చే ఆదాయం కీలకంగా మారిందని ట్రెజరీ పేర్కొంది. 'ఇరాన్ అణ్వాయుధాల అభివృద్ధికి, ఉగ్రవాద ప్రాక్సీలకు మద్దతు ఇచ్చేందుకు నిధులు అందకుండా చేసేందుకు ట్రెజరీ చర్యలు చేపట్టింది. అందులో భాగంగా మొత్తం 17 సంస్థలు, వ్యక్తులపై ఆంక్షలు విధించింది. ఆ దేశంపై ఆర్థిక ఒత్తిడి తెచ్చేందుకు ఇది ఉపయోగపడుతుంది' అని ట్రెజరీ శాఖ కార్యదర్శి స్కాట్ బెసెంట్ పేర్కొన్నారు. యుఎస్ విధించిన ఆంక్షల్లో భారత్ కేంద్రంగా పనిచేస్తున్న టిఆర్6 పెట్రో కంపెనీ కూడా ఉంది. ఈ సంస్థ 2024-25 మధ్య బహుళ కంపెనీల నుంచి 8 మిలియన్ డాలర్ల చమురును దిగుమతి చేసుకుందనే ఆరోపణలు ఉన్నాయి.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

# పోలవరం లో కేంద్ర బృందం పర్యటన

పోలవరం, నవంబర్ 21:ప్రభాతవార్త :పోలవరం ప్రాజెక్ట్ ను శుక్రవారం కేంద్ర జల సంఘం ప్రతినిధులు పరిశీలించారు. ఢిల్లీ నుంచి వచ్చిన కేంద్ర జల సంఘం డిజైన్లు, పరిశోధన విభాగం ఎక్సఫిషియో సభ్యుడు ఆదిత్య శర్మ, కేంద్ర జల సంఘం చీఫ్ ఇంజనీర్ ఎస్ ఎస్ భక్షిలతో పాటు పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ సభ్య కార్యదర్శి ఎం. రఘురాం ప్రాజెక్టును సందర్శించారు. ప్రాజెక్ట్ లో జరుగుతున్న పనులను వారు ఆసాంతం పరిశీలించారు. వారికి జలవనరుల శాఖ ఈ ఎన్ సి కె నరసింహమూర్తి, పోలవరం ఎస్ ఈ కె రామచంద్ర రావు, క్వాలిటీ కంట్రోల్ విభాగం సిఈ కె శేషుబాబు, డీఈలు కె బాలకృష్ణ, డి . శ్రీనివాస్, ప్రేంచంద్ , ఎం ఈ ఐ ఎల్ జిఎం ఏ గంగాధర్, డిజీఎం మురళి తదితరులు పనులు జరుగుతున్న తీరును చూపించటంతో పాటు వివరాలు అందించారు. పోలవరం ప్రాజెక్ట్ వ్యూ పాయింట్ నుంచి మొత్తం పనుల వివరాలను కేంద్ర బృందానికి జలవనరుల శాఖ, కాంట్రాక్టు సంస్థ ఎం ఈ ఐ ఎల్ ప్రతినిధులు వివరించారు. ఆ తరువాత వారు మోడల్ డ్యామ్ పరిశీలించారు. అక్కడ ప్రతి విభాగం గురించి అధికారులు తెలిపారు.






# దేశానికి పెద్ద ఎత్తున మారకద్రవ్యాన్ని మత్స్యపరిశ్రమ అందిస్తోంది

- రూ 13 కోట్ల విలువైన సామాగ్రి సబ్సిడీపై మంజూరు
- 216 జాతీయ రహదారి పనులు త్వరలో ప్రారంభం
- కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయం మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ.





**నరసాపురం ప్రభాతవార్త :** ప్రాణాలు లెక్కచేయకుండా సముద్రంలో వేటాడి దేశానికి విదేశీ మార్గద్రవ్యాన్ని తెస్తున్న ఘనత మత్స్యకారులు దేనని అందుకే వారికి దేశ ప్రధాని మోడీ అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతో%శీ%దని కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ అన్నారు. గురువారం ప్రపంచ మత్స్య దినోత్సవ సందర్భంగా నరసాపురం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన భారీ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, రాష్ట్ర నీటిపారుదల శాఖ మాత్యులు నిమ్మల రామానాయుడు, ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యులు పాకా సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తొలుత జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సమావేశంలో కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ మాట్లాడుతూ సముద్ర, దేశీయ నది జలాలను పరిరక్షించి భావితరాలకు మత్స సంపదను అందించే లక్ష్యంతో 1997 సంవత్సరంలో 18 దేశాల ప్రతినిధులతో న్యూఢిల్లీలోని వరల్డ్ ఫోరం ఆఫ్ ఫిష్ హార్వెస్టర్స్ అండ్ ఫిష్ వర్కర్స్ అనే సంస్థ ప్రతి సంవత్సరం నవంబర్ 21న ప్రపంచ మత్స్య దినోత్సవంను జరుపుకోవడానికి నిర్ణయించడం జరిగిందన్నారు. భావితరాలకు మత్స్య సంపదను అందించడమే కాకుండా ఈ రంగంపై ఆధారపడి జీవిస్తున్న వారికి సుస్థిరమైన ఆర్థిక భరోసాను కల్పించడమే లక్ష్యం అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యేను, రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ను ఈ ప్రాంతం వారినే, మత్స్య వర్గాలనే నియమించడం రాజకీయంగా కూడా పైకి తీసుకురావాలనే ఆలోచన చేస్తున్నదన్నారు. మత్స్య సంపద ద్వారా అనేక కోట్లాది మందికి జీవనోపాది కల్పిస్తుందన్నారు. మత్స్యకారులు లేకపోతే ప్రాసెసింగ్ యూనిట్స్, ఆక్వా ఎగుమతులు లేవని గమనించాలన్నారు. భారతదేశానికి పెద్ద ఎత్తున మారకద్రవ్యాన్ని సంపాదించి పెడుతున్న పరిశ్రమ

7వ పేజీలో







మత్స్య సంపద అని, దీని ద్వారా విదేశీ మారకద్రవ్యం వస్తున్నది

# ఉప ముఖ్యమంత్రి పర్యటనకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

ప్రభాతవార్త కొయ్యలగూడెం : కొయ్యలగూడెం మండలం రాజవరం శుక్రవారం సాయంత్రం పెద్ద చెరువు సమీపంలో ఉన్న దేవుడు మాన్యం నందు హెలిప్యాడ్ ను, ద్వారకాతిరుమల మండలం ఐయస్ జగన్నాధపురం లో మ్యాజిక్ డ్రైన్ ను, శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం ప్రాంగణాన్ని, శ్రీ మహదర్శన నవ నరసింహ యజ్ఞశాలను జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్, జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ, పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సంయుక్తంగా పరిశీలించారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో వివిధ శాఖలు అధికారులు, దేవాలయం అధికారులతో అత్యవసర సమావేశాన్ని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్, జిల్లా జాయింటు కలెక్టరు యం.జె. అభిషేక్ గౌడ, పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సంయుక్తంగా నిర్వహించారు. హెలిప్యాడ్ నిర్మాణం అత్యంత పకడ్బందీగా చేపట్టాలని ఆర్ & బి అధికారులకు ఆదేశించారు. భారీకేడింగు, ఐరన్ మెస్ లు ఏర్పాట్లను సకాలంలో పూర్తి చెయ్యాలని ఆదేశించారు. పార్కింగు ప్లేస్లు, ట్రాపిక్



అంతరాయం లేకుండా ఏర్పాట్లు పక్కాగా ఉండాలని అన్నారు. పారిశుద్ధ్యం నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. విద్యుత్తుకు ఏటువంటి అంతరాయం కలగకుండా అవసరమైన విద్యుత్ లైన్స్ ఏర్పాటు చేయడంతో పాటు, జనరేటర్లను కూడా సిద్ధంగా ఉంచాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. రహదారులు తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని జిల్లా కలెక్టరు ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ఈ నెల 24వ తేదీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పర్యటనకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తున్నామని తెలిపారు. కొయ్యలగూడెం మండలం రాజవరం పెద్ద చెరువు సమీపంలో ఉన్న దేవుడు మాన్యం నందు హెలిప్యాడ్ లో దిగుతారని, ద్వారకాతిరుమల మండలం ఐయస్ జగన్నాధపురం లో మ్యాజిక్ డ్రైన్ ను, కొన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నారని అన్నారు. శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని తెలిపారు. అనంతరం దేవాలయం కొండ క్రింద పాత్రికేయులు సమావేశాన్ని నిర్వహిస్తారని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు కార్యక్రమాలు దేవాలయం కొండ క్రింద యల్ఇడి స్క్రీన్లు ప్రజలు తిలకించుటకు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి హెలిప్యాడ్ ల్యాండు అయిన దగ్గరనుండి తిరిగి వెళ్ళేవరకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో జంగారెడ్డిగూడెం ఆర్డీవో యం.వి.రమణ, వివిధ శాఖలు జిల్లా, మండల అధికారులు, దేవాలయ అధికారులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల రుణం తీర్చుకునేలా విశ్రాంతి లేకుండా పని చేస్తున్నా - మంత్రి రామానాయుడు

పాలకొల్లు ప్రభాతవార్త : పాలకొల్లు నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి, సంక్షేమంతో పాటు నన్ను ఆశీర్వదించి గెలిపించిన ప్రజల రుణం తీర్చుకునేలా సెలవు, విశ్రాంతి అనేది లేకుండా పనిచేస్తున్నానని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లులో లైన్స్ కమ్యూనిటీ హాల్ లో జరిగిన టిడిపి పాలకొల్లు పట్టణ అనుబంధ విభాగాల కమిటీల ప్రమాణ స్వీకారోత్సవ సభలో ఆయన మాట్లాడారు. ముందుగా స్థానిక బ్రాడీపేట నుంచి పార్టీ శ్రేణులతో జరిగిన భారీ మోటార్ సైకిల్ ర్యాలీలో మంత్రి రామానాయుడు ముందుండి మోటార్ సైకిల్ నడపగా పార్టీ శ్రేణులు అనుసరించారు. భారీ ర్యాలీ విజయోత్సవ ర్యాలీగా సాగింది. నూతన కమిటీ కమిటీ సభ్యులతో మంత్రి రామానాయుడు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం 16 నెలల పాలనలో పెద్ద ఎత్తున చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పార్టీ శ్రేణులంతా గడపగడపకు తీసుకువెళ్లాలన్నారు. గత ఐదేళ్ల దుర్మార్గపు పాలన అందించిన వైసీపీకి , ఆ నాయకులకు ప్రజల్లో తిరిగే అర్హత గానీ, మాట్లాడే హక్కు గానీ లేదన్నారు. పరిపాలన దక్షత గల ముఖ్యమంత్రి చంద్రబాబు మొదటి ఏడాది పాలనలో సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చారంటూ పెన్షన్ సొమ్ము పెంపు, తల్లికి వందనం కింద చదువుకునే



పిల్లలందరికీ 15000,అన్న క్యాంటీన్లు, డీఎస్సీ ద్వారా 16,300 ఉపాధ్యాయ పోస్టులు, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, మూడు వంట గ్యాస్ సిలిండర్లు , అన్నదాత సుఖీభవ కింద రైతులకు 20,000, మత్స్యకారులకు 20000, ఆటో డ్రైవర్లకు 15000 వంటివి అందిస్తున్నామన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఆన్లైన్ కోర్సుల సర్టిఫికెట్ల బహుకరణ

ప్రభాతవార్త జంగారెడ్డిగూడెం : స్థానిక చత్రపతి శివాజీ త్రి శతజయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ డా. ఎన్ ప్రసాద్ బాబు అధ్యక్షతన స్వయం లో నేషనల్ ప్రోగ్రాం ఆన్ టెక్నాలజీ ఎన్హన్స్డ్ లెర్నింగ్ ద్వారా నిర్వహించే ఆన్లైన్ కోర్సులను పూర్తి చేసి సర్టిఫికెట్లను పొందిన విద్యార్థులకు అభినందన సభను నిర్వహించడం జరిగింది. ఆర్గనైజేషనల్ బిహేవియర్ అనే కోర్సు నందు ఎనిమిది మంది కామర్స్ విద్యార్థులు, ప్రిన్సిపల్స్ ఆఫ్ ఎకనామిక్స్ అనే అంశం నందు ఒక బి ఎ విద్యార్థిని, ఇంట్రడక్షన్ టు సెల్ బయాలజీ అనే అంశంపై బిఎస్సీ విద్యార్థిని స్వయం నందు కోర్సులకు రిజిస్టర్ అయ్యి ఆన్లైన్లో వారు నిర్వహించిన ఎస్సైన్మెంట్లు పూర్తిచేసి, కోర్సు పూర్తి చేసిన తర్వాత స్వయం వారు ఆన్లైన్లో నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణత సాధించి సర్టిఫికెట్లను పొందడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎన్. ప్రసాద్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు కళాశాలలో యూనివర్సిటీ వారు ఆదేశాల మేరకు నిర్వహించే అనేక పరీక్షలతో పాటు స్వయం వారు ఆన్లైన్ ద్వారా నిర్వహించిన క్లాసులకు అటెండ్ అయ్యి వారు ఆన్లైన్ ద్వారా నిర్వహించిన అసైన్మెంట్లు లో ఉత్తీర్ణులై కోర్సు పూర్తి చేసిన తర్వాత నిర్వహించిన ఆన్లైన్ పరీక్షలో కూడా మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించడం జరిగిందని ఆ విద్యార్థులకు సభాముఖంగా అభినందనలు తెలియజేస్తున్నానని, విద్యార్థులు దృష్టిపెడితే సాధించనిదంటూ ఏదీ ఉండదని దానికి నిదర్శనం మన కళాశాల విద్యార్థులేనని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్. ప్రిన్సిపల్ అర్థశాస్త్ర అధ్యాపకులు బి. శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు ఈ విధంగా ఆన్లైన్ క్లాసులకు అటెండ్ అయ్యి ఆన్లైన్ లోనే కోర్సులు పూర్తిచేసి ఆన్లైన్ పరీక్షకు హాజరు అయ్యి మంచి మార్కులతో సర్టిఫికెట్లను పొందడం ఆనందం గా ఉందని విద్యార్థులకు ఇది మంచి అనుభవం కల్పించిందని, మిగిలిన విద్యార్థులకు, తరువాతి సంవత్సరాల విద్యార్థులకు కూడా ఇది చైతన్యం కలిగిస్తుందని అన్నారు. స్వయం కోఆర్డినేటర్, కామర్స్ విభాగపు అధిపతి డా. కే. ఉత్తర సాగర్ మాట్లాడుతూ మన కళాశాల నుంచి పదిమంది విద్యార్థులు స్వయం ద్వారా నిర్వహించిన ఆన్లైన్ కోర్సులలో పాల్గొని మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి సర్టిఫికెట్లను కైవసం చేసుకోవడం జరిగిందని, విద్యార్థులు వారి పూర్తి వివరములతో కూడిన ప్రొఫైల్ లో కూడా దీనిని చూపించుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐక్యూఎసి కోఆర్డినేటర్ డా.ఎమ్. మధు, గణిత అధ్యాపకులు డా.సిహెచ్. భదరీ నారాయణ, ఆంగ్ల అధ్యాపకులు డా. జి. శ్రీనివాసరావు,ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి పర్యటనకు
# కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు.

ప్రభాతవార్త కొయ్యలగూడెం : కొయ్యలగూడెం మండలం రాజవరం శుక్రవారం సాయంత్రం పెద్ద చెరువు సమీపంలో ఉన్న దేవుడు మాన్యం నందు హెలిప్యాడ్ ను, ద్వారకాతిరుమల మండలం ఐయస్ జగన్నాధపురం లో మ్యాజిక్ డ్రైన్ ను, శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం ప్రాంగణాన్ని, శ్రీ మహదర్శన నవ నరసింహ యజ్ఞశాలను జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్, జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ, పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సంయుక్తంగా పరిశీలించారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో వివిధ శాఖలు అధికారులు, దేవాలయం అధికారులతో అత్యవసర సమావేశాన్ని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్, జిల్లా జాయింటు కలెక్టరు యం.జె. అభిషేక్ గౌడ, పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సంయుక్తంగా నిర్వహించారు. హెలిప్యాడ్ నిర్మాణం అత్యంత పకడ్బందీగా చేపట్టాలని ఆర్%డ%బి అధికారులకు ఆదేశించారు. భారీకేడింగు, ఐరన్ మెస్ లు ఏర్పాట్లను సకాలంలో పూర్తి చెయ్యాలని ఆదేశించారు. పార్కింగు ప్లేస్లు, ట్రాపిక్ అంతరాయం లేకుండా ఏర్పాట్లు పక్కాగా ఉండాలని అన్నారు. పారిశుద్ధ్యం నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. విద్యుత్తుకు ఏటువంటి అంతరాయం కలగకుండా అవసరమైన విద్యుత్ లైన్స్ ఏర్పాటు చేయడంతో పాటు, జనరేటర్లను కూడా సిద్ధంగా ఉంచాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. రహదారులు తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని జిల్లా కలెక్టరు ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ఈ నెల 24వ తేదీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పర్యటనకు కట్టుదిట్టమైన



భద్రతా ఏర్పాట్లు యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తున్నామని తెలిపారు. కొయ్యలగూడెం మండలం రాజవరం పెద్ద చెరువు సమీపంలో ఉన్న దేవుడు మాన్యం నందు హెలిప్యాడ్ లో దిగుతారని, ద్వారకాతిరుమల మండలం ఐయస్ జగన్నాధపురం లో మ్యాజిక్ డ్రైన్ ను, కొన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నారని అన్నారు. శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని తెలిపారు. అనంతరం దేవాలయం కొండ క్రింద పాత్రికేయులు సమావేశాన్ని నిర్వహిస్తారని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు కార్యక్రమాలు దేవాలయం కొండ క్రింద యల్ఇడి స్క్రీన్లు ప్రజలు తిలకించుటకు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి హెలిప్యాడ్ ల్యాండు అయిన దగ్గరనుండి తిరిగి వెళ్ళేవరకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో జంగారెడ్డిగూడెం ఆర్డీవో యం.వి.రమణ, వివిధ శాఖలు జిల్లా, మండల అధికారులు, దేవాలయ అధికారులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జంగారెడ్డిగూడెం గురుకుల పాఠశాలలో విద్యార్థి ఆత్మహత్య



ప్రభాతవార్త జంగారెడ్డిగూడెం :పాఠశాల తరగతి గదిలో ఓ విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన జంగారెడ్డిగూడెం పట్టణంలో శుక్రవారం సంచలనం సృష్టించింది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. జంగారెడ్డిగూడెం మండలం జొన్నవారిగూడెం గ్రామానికి చెందిన పొడపాటి కావ్య (15).. జంగారెడ్డిగూడెం పట్టణంలోని గురుకుల పాఠశాలలో పదో తరగతి చదువుతోంది. శుక్రవారం ఉదయం పాఠశాల భోజనం విరామ సమయంలో విద్యార్థులందరూ భోజనం చేసేందుకు వంటశాల వద్దకు వెళుతుండగా.. భోజనం ప్లేట్ తెచ్చుకునేందుకు కావ్య తిరిగి తరగతి గదిలోనికి వెళ్ళింది. అయితే భోజనానికి ఎంతసేపటికి రాకపోవడంతో కావ్యను పిలుచుకొని రావలసిందిగా పిలుచుకొని ఉపాధ్యాయురాలు తోటి విద్యార్థులను తరగతి గదిలోనికి పంపించారు. ఈ క్రమంలో తరగతి గదిలో ఫ్యానుకు చున్నీతో కావ్య ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడి ఉండడాన్ని విద్యార్థులు గుర్తించారు. దీంతో కేకలు వేయడంతో ఉపాధ్యాయులు వచ్చి చూసి ఉరి వేసుకున్న కావ్యను కిందకు దింపి జంగారెడ్డిగూడెం ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు అప్పటికే కావ్య మృతి చెందిందని ధ్రువీకరించారు. కాగా ఘటన స్థలాన్ని జంగారెడ్డిగూడెం సిఐ సుభాష్, ఎస్సై వీరప్రసాద్ లు పరిశీలించారు. తోటి విద్యార్థులతో మాట్లాడి వివరాలు సేకరిస్తున్నారు. ఇదిలా ఉండగా కావ్య తండ్రి గంగాధర్ కార్ డ్రైవర్ గా పని చేయగా, తల్లి ఉష డయాలసిస్ పేషెంట్ కావడంతో కొంతకాలంగా చికిత్స పొందుతున్నారు.



# ఘనంగా పోలి పాడ్యమి దీపారాధన

అత్తిలి -నవంబర్ 21( ప్రభాతవార్త ):కార్తీక మాసం అనంతరం వచ్చే పాడ్యమి రోజున పోలి పాడ్యమి దీపాలు వదిలే కార్యక్రమాన్ని అత్తిలి మండలంలో ఘనంగా నిర్వహించారు తెల్లవారుజామునే మహిళలు కాలువల వద్దకు చేరుకుని పోలీ పాడ్యమి దీపాలను కాలువలను వదిలారు. అనంతరం పురోహితులకు దానాలు ఇచ్చారు. ఈ సందర్భంగా అత్తిలి వేణు గోపాలస్వామి వారి ఆలయం లో తీర్చిదిద్దిన పోలి స్వర్గం ప్రత్యేక ముగ్గులు పలువురిని ఆకట్టుకున్నాయి.



# కుష్టు వ్యాధి నివారణ పై ఇంటింటా సర్వే.

అత్తిలి- నవంబర్ 21( ప్రభాతవార్త) :అత్తిలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో కుష్టు వ్యాధి నివారణపై ఈ నెల 30 వరకు ఇంటింటా సర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అత్తిలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కె. నాగరాజు తెలిపారు. శరీరంపై స్పర్శ లేనిరాగి రంగు మచ్చ ఉంటే వెంటనే సిబ్బందికి తెలియజేయాలని కోరారు. సకాలంలో గుర్తించి మందులు వాడితే కుష్టు వ్యాధిని నివారించవచ్చని తెలిపారు. ఇంటింటికి వచ్చే ఆరోగ్య సిబ్బందికి ఆశా వర్కర్లకు సహకరించాలని కోరారు.



# జుత్తిగ "రైతు సేవ కేంద్రం" ప్రారంభం

పెనుమంట్ర-ప్రభాతవార్త,:మండలంలోని జుత్తిగ రైతు సేవా కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ వీరవల్లి రాంబాబు, సర్పంచ్ తమనంపూడి వీర్రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం అందించి అన్ని పథకాలు రైతు సేవ కేంద్రం ద్వారా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతు సేవా కేంద్రాలు రైతులు పాలిట కల్పవృక్షాలని కొనియాడారు. పంటలకు సంబంధించి ప్రతి సమస్యకు ఇక్కడ పరిష్కారం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు గొలుగూరి శ్రీనివాస్ రెడ్డి, బిజెపి నాయకులు బ్రహ్మానంద రెడ్డి, జనసేన నాయకులు సానబోయిన ప్రకాష్, రైతులు వీరవల్లి సత్యనారాయణ, అమ్మిరెడ్డి సాయిబాబా, రెడ్డి ఎర్రబ్బులు, పీవీ రెడ్డి, భాస్కర్ రెడ్డి, సానబోయిన ప్రసాద్, గూడూరి లక్ష్మణ్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# శ్రీదేవి జానకి థియేటర్ ను పరిశీలించిన జెసి రాహుల్ కుమార్ రెడ్డి

మొగల్తూరు నవంబర్ 21 ( ప్రభాతవార్త) శ్రీదేవి జానకి థియేటర్ ను పశ్చిమగోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి శుక్రవారం ఉదయం పరిశీలించారు. సినీ ప్రేక్షకుల సౌకర్యం కోసం థియేటర్ యాజమాన్యానికి పలు సూచనలు సలహాలు చేశారు. థియేటర్లో ఎగ్జిక్యూటివ్ బోర్డులు, ఫైర్ సేఫ్టీ బాక్సులు, త్రాగునీరు, పరిసరాలు పరిశుభ్రత తుప్పు పట్టిన ఫ్లెక్సీ ప్రేమలను తొలగించాలని థియేటర్ నందు టిక్కెట్ ధరలపై ప్రేక్షకులు ధరలపై ఫిర్యాదు చేసేందుకు కనిపించేలా థియేటర్ యాజమాన్యం సెల్ నెంబరు, స్థానిక తాసిల్దార్ అధికారి సెల్ నెంబరు ఉండేటట్లు చూడాలని ఆదేశించారు. వారితో పాటుగా మండల తాసిల్దార్ కే రాజ్ కిషోర్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ముచ్చర్ల నిరంజన్ కృష్ణ, వీఆర్వో దోసనపూడి సత్యనారాయణ, వీఆర్ఏలు ఉన్నారు.



## సత్యసేవా సమితి కార్యక్రమాలు ఆదర్శంగా తీసుకోవాలి
### శతజయంతి వేడుకల్లో ఎమ్మెల్యే రాధాకృష్ణ



తణుకు, నవంబర్ 21 ( ప్రభాత వార్త): సత్యసాయి సేవా సమితి చేస్తున్న సేవా కార్యక్రమంలో భాగంగా చేస్తున్న సేవా కార్యక్రమాలు ఆదర్శనీయంగా తీసుకోవాలని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ కోరారు. సత్యసాయి శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకుని తణుకు ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం నిర్వహించిన సేవాకార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. అందర్నీ ప్రేమించు... అందరినీ సేవించు అంటూ సత్యసాయి చెబుతున్న ప్రవచనాలు ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు. సత్యసాయి శత జయంతి పురస్కరించుకుని సత్యసాయి సంస్థ సభ్యులు చేస్తున్న అనేక సేవా కార్యక్రమాలను అభినందించారు. జిల్లాలో మొట్టమొదటి సారిగా నిత్యాన్నదాన వితరణ సేవా కేంద్రాన్ని ప్రారంభించి 2017 నుంచి నిరంతరాయంగా అన్నదాన వితరణ కొనసాగించడం అభినందనీయమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ తదితరులు పుట్టపర్తి వెళ్లి స్వామివారి మహాసమాధి వద్ద నివాళులు అర్పించారని కొనియాడారు. ఈ సందర్భంగా సత్యసేవా సమితి సభ్యులను ఎమ్మెల్యే రాధాకృష్ణ అభినందించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## జనసేనలోకి సింగం సుబ్బారావు

తాడేపల్లిగూడెం, ప్రభాతవార్త: తాడేపల్లిగూడెం మాజీ కౌన్సిలర్, ఎస్టీ గిరిజన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సింగం సుబ్బారావు ఆధ్వర్యంలో శనివారం జనసేన పార్టీలో చేరనున్నారు. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ నివాసం సమీపంలో భారీగా జనసేన పార్టీలోకి వెళుతున్నారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పనితీరు నచ్చి సుబ్బారావు ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెం, పెంటపాడు మండలాలకు చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా చేరనున్నట్టు సింగ సుబ్బారావు తెలియజేశారు. ఈ కార్యక్రమం శనివారం మధ్యాహ్నం 3 గంటలకు కోసం రేలంగి థియేటర్ నుంచి ర్యాలీగా బయలుదేరి ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ నివాసం సమీపంలో అంబేద్కర్ విగ్రహం వద్ద జనసేన పార్టీలో చేరనున్నారు.

## పాత్రికేయుని వైద్య ఖర్చులకు రూ.10,000 ఆర్థిక సాయం




పోడూరు, నవంబర్ 21, ప్రభాత వార్త: సంక్షోభ సమయంలో సహానుభూతి చూపుతూ ముందుకొచ్చిన దాతృత్వ సంస్థ పరకాల ట్రస్ట్ మరోసారి సేవాస్ఫూర్తిని చాటుకుంది. పోడూరు మండలం వేడంగికి చెందిన సీనియర్ పాత్రికేయుడు కొట్టి రామం వైద్య చికిత్సలకు రూ. 10,000 ఆర్థిక సాయాన్ని అందించినట్లు ట్రస్ట్ చైర్మన్ పరకాల సూర్య మోహన్ రావు గురువారం వెల్లడించారు. ఒక నెల క్రితం జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ప్రాణాపాయ పరిస్థితికి చేరిన రామం, పాలకొల్లు మరియు విజయవాడ ఆసుపత్రులలో చికిత్స పొందుతూ కోలుకుంటున్న నేపథ్యం ట్రస్టు దృష్టికి వచ్చిందని తెలిపారు. కోలుకునేంతవరకు ఇంకా వైద్య సేవలు కొనసాగుతున్నందున, ఆర్థిక సాయం నేరుగా ఆయన బ్యాంకు ఖాతాకు జమ చేసినట్లు సూర్య మోహన్ రావు తెలిపారు. పోడూరు%-%కవిటం%-%పరికర గ్రామాల్లో పరకాల ట్రస్ట్ కొనసాగిస్తున్న సామాజిక సేవల్లో వైద్య సహాయం, విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు, పాఠశాలలకు క్రీడా సామగ్రి అందజేయడం వంటి కార్యక్రమాలు ముఖ్యస్థానం దక్కించుకున్నాయి. అదే సేవాస్ఫూర్తితో పాత్రికేయుడు రామంకు కూడా సహాయం చేసినట్లు ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా పాత్రికేయుడు కొట్టి రాము, ఆయన కుమారుడు కొట్టి నవీన్తో పాటు కుటుంబ సభ్యులు ట్రస్ట్ చైర్మన్ పరకాల సూర్య మోహన్, పరకాల రమేష్, రాజేశ్వరరావు, రథాంగ ఫాణిలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## సియంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



వేలేరుపాడు, నవంబర్ 21, ప్రభాత వార్త :వేలేరుపాడు మండలంలోని భూదేవిపేట గ్రామానికి చెందిన కర్నాటి సునీత అనే మహిళ ఆరోగ్య ఖర్చుల నిమిత్తం సియంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకోవడం జరిగింది.దానికి సంబంధించి శుక్రవారం నాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 40,000 వేల రూపాయల చెక్కును ఆమె కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత నుండి పేదలకు అండగా సియంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తూ వారి కుటుంబానికి అండగా నిలుస్తున్నది అని అన్నారని లబ్ధిదారులు తెలియజేశారు. అదేవిధంగా చెక్కు అందుకున్న కుటుంబ సభ్యులు కూటమి ప్రభుత్వానికి మరియు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేలేరుపాడు జనసేన నాయకులు దేవిరెడ్డి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అత్తిలిలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం



అత్తిలి -నవంబర్ 21 (ప్రభాత వార్త ): అత్తిలి గ్రామ పంచాయతీ వద్ద తణుకు శాసన సభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ పర్యవేక్షణలో క్లిన్ అండ్ గ్రీన్ కార్యక్రమం క్రింద అత్తిలి పంచాయతీ సిబ్బంది, మండలంలోగల పారిశుధ్య సిబ్బంది చే గ్రామమంతా శానిటేషన్ పనులు నిర్వహించారు. కూటమి నాయకులు అధికారులు గ్రామం లో పారిశుధ్య పనులు నిర్వహించారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని కోరారు తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి డంపింగ్ యార్డ్ కు అందజేయాలని కోరారు. ఏఎంసీ చైర్మన్ దాసం ప్రసాద్, ఎంపీపీ మక్కా సూర్యారావు, సర్పంచి గంటా విజేత, సొసైటీ అధ్యక్షుడు పోలిశెట్టి గోపికృష్ణ, ఎంపీడీవో పి. శామ్యూల్, కార్యదర్శి జి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## థీమ్-5 క్లిన్ గ్రీన్ విలేజ్ కార్యక్రమం



వేలేరుపాడు, నవంబర్ 21, ప్రభాత వార్త : వేలేరుపాడు మండలం రుద్రంకోట గ్రామ పంచాయతీలో థీమ్-5 క్లిన్, గ్రీన్ విలేజ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య నిర్వహణ మరియు ఇంటింటికి తడి చెత్త ,పొడి చెత్త సేకరణ మరియు నిర్వహణ అంశాల పై తొమ్మిది గ్రామ పంచాయతీల నుండి వచ్చిన క్లాప్ మిత్రలకు ,సిర్ పి లకు అవగాహన మరియు ఆచరణాత్మక శిక్షణ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా ఆయా గ్రామాల నుండి వచ్చిన క్లాప్ మిత్రలతో , సచివాలయం సిబ్బంది తో టీములు వారీగా ఏర్పడి రుద్రంకోట గ్రామంలో వీధులను శుభ్రపరిచారు.చెత్తను తొలగించుట, డ్రెయిన్లు పూడిక తీయించడం చేశారు, వాటర్ ట్యాంక్ ను శుభ్రపరిచారు. ఇంటింటికి వెళ్లి తడి చెత్త, పొడి చెత్త గురించి అవగాహన కల్పించారు.అనంతరం స్థానిక %బాపూజ% వద్ద శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలొఎంపీడీఓ శ్రీహరి, స్థానిక సర్పంచ్ ,ఉప సర్పంచ్ ,కూటమి నాయకులు , పంచాయతీ కార్యదర్శి లు సచివాలయ సిబ్బంది మరియు డ్వాక్రా సిర్ పి లు పాల్గొన్నారు.

## మాకు అసెంబ్లీకి ఎంపికైన రామన్నపాలెం హైస్కూల్ విద్యార్థి



మొగల్తూరు నవంబర్ 21 ( ప్రభాతవార్త) ఇటీవల రాష్ట్ర ప్రభుత్వము ప్రవేశపెట్టిన పాఠశాల విద్యార్థులతో పాఠశాలకు చెందిన మాకు అసెంబ్లీ నిర్వహించేందుకు ఎంపిక చేసిన విద్యార్థులలో నరసాపురం నియోజకవర్గం పరిధిలో మొగల్తూరు మండలం రామన్నపాలెం గ్రామం పిప్పళ్ళ వారి తోట హైస్కూల్లో పదవ తరగతి చదువుతున్న పిప్పళ్ళ గుణ శివ రామ్ కుమార్ శుక్రవారం మాకు అసెంబ్లీకి ఎంపికయ్యారు. నవంబర్ 26వ తేదీన అమరావతి అసెంబ్లీలో నిర్వహించే మాకు అసెంబ్లీ కార్యక్రమమునకు రామ్ కుమార్ ఈనెల 25వ తేదీన వెళున్నారు. పాఠశాల పదవ తరగతి విద్యార్థి రామ్ కుమార్ మాకు అసెంబ్లీకి నియోజకవర్గం తరఫున ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెమ్మరాజు శ్రీనివాస్, రామన్నపాలెం గ్రామ సర్పంచ్ బందెల ఎలీషా, ఉప సర్పంచ్ మేకల పరుశురాం (ఆజా), రామన్నపాలెం గ్రామ పెద్దలు పిప్పళ్ళ సత్యనారాయణ, ఆకన లక్ష్మీనారాయణ, పిప్పళ్ళ రాఘవేంద్రరావు, విద్యార్థి తండ్రి పిప్పళ్ళ మురళీకృష్ణ, తల్లి దుర్గ భవాని వారి కుమారుడు మేఘ శరవన్ సాయిరాం అభినందనలు తెలియజేశారు.

## ఎన్ సి పి శిబిరాన్ని సందర్శించిన డిఎంహెచ్వో ప్రసాద్



మొగల్తూరు నవంబర్ 21 ( ప్రభాతవార్త) రామన్నపాలెం 2 సచివాలయం పరిధి ఆకన వారి తోటలో నిర్వహిస్తున్న ఎస్. సి. పి. శిబిరమును డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ. వి ప్రసాద్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రసాదు సిబ్బంది నిర్వహిస్తున్న ఆసుపత్రి రికార్డులను, ప్రభుత్వ పథకాలు ప్రజలకు అమలు పరుస్తున్న వైద్య సేవలు తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పెనుమత్స రంగరాజు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ హీనా, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## దేశానికి పెద్ద ఎత్తున మారకద్రవ్యాన్ని

అన్నారు. దీనికి మూల కారణం మత్స్యకారులని గుర్తు చేశారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ మత్స్యకారులకు చేయూతనివ్వాలని వారి జీవన ప్రమాణాలు పెంచాలని పిఎంఎంఎస్ వై పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. అలాగే వ్యవసాయ శాఖ మంత్రిత్వ శాఖలో ఉన్న మత్స్యశాఖను విడదీసి ప్రత్యేకంగా ఒక క్యాబినెట్ మంత్రిని నియమించిన ఘనత నరేంద్ర మోడీదన్నారు. వారికి ఆర్థిక భరోసా, ఆర్థిక భద్రత కల్పించాలనేదే దీని ముఖ్య ఉద్దేశం అన్నారు. మత్స్య పరిశ్రమ అభివృద్ధి చెందాలంటే పడవలు, వలలు, వేట సామాగ్రి, వాటి ఉత్పత్తుల అమ్మకానికి వాహనాలు పి ఎం ఏం ఎస్ వై ద్వారా కేంద్ర ప్రభుత్వం సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. కోస్తాతీరం కలుపుతూ నిర్మించిన ఎన్ హెచ్ 216 ను త్వరలో 4 లైన్ల రహదారిగా విస్తరించడం జరుగుతుందని, కోస్తాతీరాన్ని కలుపుతూ ఈ రహదారిని నిర్మించడం ప్రధాన ఉద్దేశం తీరప్రాంతాలలో ఉన్న మత్స్యకారుల సంపదను బయటికి తీసుకెళ్లడానికి అనువుగా ఉండేందుకు ఒంగోలు వరకు ఎన్ హెచ్ ని అభివృద్ధి చేయడం జరిగిందని గుర్తు చేశారు. సొంత ప్రయోజనాలు మానుకుని ప్రజల కోసం పనిచేసే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రస్తుతం పాలనలో ఉన్నాయన్నారు. మత్స్యకారులకు ప్రమాద ఎక్స్గ్రేషియా, 50 సంవత్సరాలకు పింఛను కు ఒక ఆలోచన చేస్తామన్నారు. మత్స్యకారుల కుటుంబాల్లో ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువుకోలేని వారి విద్యను కొనసాగించేందుకు తీసుకోవాల్సిన చర్యలను కూడా మీ శాసనసభ్యులతో కలిసి ఆలోచన చేస్తానన్నారు.

## 9వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి
### - సిపిఐఎంఎల్ నేత హరినాథ్



చాట్రాయి, నవంబర్ 21, ప్రభాతవార్త :సిపిఐ ఎంఎల్ లిబరేషన్ కడప జిల్లాలో జరుగు 9వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి హరినాథ్ కోరారు. శుక్రవారం చాట్రాయిలో సిపిఎం లిబరేషన్ మండల కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బిజెపి తొత్తులుగా జనసేన తెలుగుదేశం కూటమిపరిపాలన కొనసాగిస్తున్నాయని ప్రతిపక్ష వైయస్సార్సీపి బాధ్యతగల ప్రతిపక్షంగా వ్యవహరించడం లేదని ఆరోపించారు రాష్ట్రానికి ప్రత్యేక హోదా విభజన హామీలు వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్యాకేజీ గురించి 16 నెలల్లోమోడీ ముందర నోరు ఎత్తటం లేదని విమర్శించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులపై చంద్రబాబు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. .రాష్ట్రంలో ప్రజా సమస్యలపై తృతీయ ప్రత్యామ్నాయంగా వామపక్ష ప్రజాస్వామ్య లౌకిక శక్తులతో ఐక్య సంఘటన ఏర్పాటు చేయటానికి సిపిఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర మహాసభల్లో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. మహాసభలకు సౌహార్ద సందేశం ఇవ్వటానికి సిపిఐ, సిపిఎం, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నేతలను ఆహ్వానిస్తున్నట్టు తెలిపారు. మహాసభలో ప్రవేశపెట్టే డాక్యుమెంట్ రాష్ట్రస్థాయి నుండి జిల్లా కింది స్థాయి వరకు కార్యకర్తల అభిప్రాయాలు సేకరిస్తున్నట్లు జిల్లా కార్యదర్శి దుర్గం పుల్లారావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు వేముల బక్కయ్య, చాట్ల బాబురావు, కలపాల వెంకటేశ్వరరావు, దుర్గం పూజిత, సీతామాలక్ష్మి, భవాని, కళావతి మారేశ్వరరావు, తిరుపతిరావు ,రేగుల రాముడు తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్య రహిత జిల్లాగా ఏలూరును రూపొందించాలి

ఏలూరు, ప్రభాతవార్త : యువత ఉజ్వల భవిష్యత్తును అంధకారం చేసే గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలనిజిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశపు హాలులో శుక్రవారం మాదకద్రవ్యాల నిరోధక కమిటీ సమావేశంలో కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ మాదకద్రవ్య రహిత జిల్లాగా ఏలూరు జిల్లాను రూపొందించేందుకు సమాజంలోని ప్రతీ ఒక్కరూ సహకరించాలన్నారు. గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలు జోలికి వెళితే భవిష్యత్తు అంధకారమవుతుందని యువతలో అవగాహన కలిగించి, యువత మాదకద్రవ్యాల జోలికి పోకుండా చూడాలన్నారు. మాదకద్రవ్యాలతో పట్టుబడితే కఠిన శిక్షలు తప్పవనన్నారు. గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలు కలిగివున్నా , వినియోగం, రవాణా చేసే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించడం జరుగుతుందన్నారు. ఉద్యోగాలకు, పాస్పోర్ట్ ల జారీ కి అనర్హతతో పాటు శాశ్వత క్రిమినల్ రికార్డు కలిగి ఉంటారని, భవిష్యత్తు మొత్తం అంధకారం అవుతుందన్నారు.

## శ్రీశైలం దర్శన యాత్రకు సిద్ధమైన శివస్వాములు
### గ్రామంలో ఘన నగర సంకీర్తన

పెనుగొండ, నవంబర్ 21 (ప్రభాత వార్త): పెనుగొండ మండలం సిద్ధాంతం గ్రామం శుక్రవారం నాడు అపూర్వ ఆధ్యాత్మిక చైతన్యంతో మార్మోగిపోయింది. గురుస్వామి నక్క సూర్యనారాయణ స్వామి ఆధ్వర్యంలో 48 రోజుల దీక్ష పూర్తి చేసుకుని శివమాలలను ధరించిన భక్తులు అఘోరల వేషధారణలో భక్తిశ్రద్ధలతో నగర సంకీర్తన నిర్వహించడం గ్రామంలో సరికొత్త అనుభూతిని కలిగించింది.ఉదయం పూట నుండి గ్రామ వీధులన్నీ “ఓం నమఃశివాయ హర హర మహాదేవ శంభో శంకర ' నినాదాలతో మార్మోగుతూ ఆధ్యాత్మిక చిరునవ్వులు చిందించాయి. శివభక్తుల పాదయాత్రకు గ్రామస్తులు ఇరువైపులా నిలబడి దర్శించుకొని పూలదండలు అర్పించి స్వాగతం పలికారు. పురుషులు, మహిళలు, యువత, చిన్నారులు తరతరాలుగా అందరూ భక్తి తాండవంలో తేలిపోయారు. భజనలు డప్పులు ఘంటానాదాలతో అంబరమెగిసిన శివనామం భజనమండళులు సంగీత వాద్యాలతో ముందుకు నడిపిన ఈ సభలో డప్పుల మ్రోగింపు, ఘంటానాదాలు, శివతాండవ గానం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వీధులన్నీ శివాలయ వాతావరణాన్ని తలపించేవిగా తీరిగమనాయి. ఆధ్యాత్మిక తరంగాలతో ఊరంతా ఒక్క పెద్ద క్షేత్రంలా మారగా, శివమాల దారులు శివతత్వం, శివభక్తి సందేశంతో గ్రామ ప్రజలకు శాంతి సత్యం ధర్మం యొక్క విలువలను నూరిపోశారు. చాలా మంది భక్తులు దీక్షా స్వాములకు పాదాభివందనాలు చేస్తూ తమ కోరికలు నెరవేర్చుకోవాలని ప్రార్థనలు చేశారు.



**శ్రీశైలం దర్శన యాత్రకు సిద్ధమైన శివస్వాములు**

48 రోజుల దీక్షను భక్తితో కష్టపడి పూర్తి చేసిన శివస్వాములు రాబోయే శనివారం శ్రీశైలం శ్రీ మల్లికార్జున స్వామి వారి దర్శనార్థం బయలుదేరనున్నట్లు గురుస్వామి నక్క సూర్యనారాయణ స్వామి తెలిపారు. దీక్షలో భాగంగా చేసిన సేవలు, నిత్య పూజలు, ఉపవాసాలు, జపాలు శివకృపాకటాక్షం పొందించే మార్గమని ఆయన వివరించారు.గ్రామ పెద్దలు, భక్తుల ఆశీర్వచనాలు ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, యువసేవా సంఘాలు, స్థానిక భక్తులు విస్తృతంగా హాజరై శివస్వాములను అభినందించారు. దీక్షను పూర్తి చేసిన భక్తులను ఘనంగా సత్కరించి వారికి ఆశీర్వచనాలు తెలియజేశారు. పంచాయతీ గల వీధుల్లో శివమాల దారుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయడం గ్రామ ప్రజల భాగస్వామ్యానికి ప్రతీకగా నిలిచింది.సిద్ధాంతంలో ఆధ్యాత్మిక పండుగలా సందడి.నగర సంకీర్తన ముగిసే వరకు గ్రామంలోని ప్రతి మూలా శివనామస్మరణతో నిండిపోయి ఆధ్యాత్మిక పండుగలా సందడి కనిపించింది. శివమాల దారుల నడక చుట్టూ ఏర్పడిన భక్తి వాతావరణం గ్రామాన్ని కొత్త వెలుగుతో నింపింది.

## ఆచంట నియోజకవర్గ స్టూడెంట్ ఎమ్మెల్యేగా కోడెల్లి సరిత ఎంపిక




పెనుగొండ, నవంబర్ 21 (ప్రభాతవార్త): భారత రాజ్యాంగ దినోత్సవ పోటీల్లో భాగంగా, దేవ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థిని కోడెల్లి సరిత ఆచంట నియోజకవర్గ స్టూడెంట్ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు.పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి. సత్య ప్రియరామ్ మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణ మరియు పట్టుదలతో చదివితే ఏదైనా సాధించగలరని పేర్కొన్నారు. నియోజకవర్గ స్థాయిలో స్టూడెంట్ ఎమ్మెల్యేగా పెనుగొండ మండలం దేవ హైస్కూల్ నుండి ఎన్నిక కావడం, అలాగే 26న జరగబోయే అసెంబ్లీ సమావేశాల్లో ఆచంట నియోజకవర్గాన్ని ప్రతినిధి చేస్తుండడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నల్లూరి సత్యనారాయణ, వెలిచేటి బాబు రాజేంద్రప్రసాద్, మన్నె శ్రీహరి విశ్వేశ్వర పెళ్ళికొడుకు మరియు గ్రామ పెద్దలు, ప్రజలు, విద్యార్థి తల్లిదండ్రులు కోడెల్లి వెంకటేశ్వరరావు, పార్వతీ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## అధిక కేసులు పరిష్కారానికి నిరంతర కృషి



నరసాపురం ప్రభాతవార్త : ఈ సంవత్సరంలో చివరి మరియు 4వ జాతీయ లోక్ అదాలత్ అనగా డిసెంబర్ 13వ తారీకున జరిగనున్న జాతీయ లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులకు సమన్యాయం అందించే దిశగా న్యాయవాదులు సహకరించాలని నరసాపురం 10వ అదనపు జిల్లా న్యాయమూర్తి మరియు న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్ ఎ. వాసంతి ఈ రోజు బార్ అసోసియేషన్ సభ్యులతో నిర్వహించిన సమావేశంలో అన్నారు. క్రిమినల్ కేసులతో బాటు ప్రామిస్సరీ నోట్, ఎగ్జిక్యూషన్ పిటిషన్ లు, చెక్ బౌన్స్ , భూ తగాదాలు , కుటుంబ తగాదాలు వంటి కేసుల్లో ఇరుపార్టీలను సమన్వయ పరిచి లోక్ అదాలత్ ముఖోద్దేశాన్ని వివరించి సాధ్యమైనంత వరకు కేసులు పరిష్కారం అయ్యేలా ప్రయత్నించాలని లోక్ అదాలత్ లో న్యాయవాదులు భాగస్వామ్యం కావాలన్నారు. ప్రతిరోజూ కోర్టు లో జరుగుతున్న మధ్యవర్తిత్వం ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి జి. గంగరాజు, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు వి. నాగేశ్వరరావు, జనరల్ సెక్రెటరీ వి. సూర్య ప్రకాశరావు , ట్రెజరర్ పి . శ్రీనివాస్, పాలకొల్లు బార్ అసోసియేషన్ సెక్రెటరీ చక్రవర్తి, సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు మహిళా న్యాయవాదులు



వార్త
విలేకరులు కావలెను
వార్త తెలుగుదిన పత్రిక నందు పని చేయుటకు ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబంధించి వివిధ మండల కేంద్రాలలో పని చేయుటకు విలేకరులు కావలెను.
ఏలూరు జిల్లా... జంగారెడ్డిగూడెం, జంగారెడ్డిగూడెం రూరల్, ఏలూరు, ద్వారకాతిరుమల, కామవరపుకోట, టి.నర్సాపురం, పెదవేగి, పోలవరం,కొయ్యలగూడెం
పశ్చిమ గోదావరి జిల్లా... ఆకివీడు, గణపవరం, నిడమర్రు, ఆచంట, పాలకొల్లు, వీరవాసరం, యలమంచిలి, పెనుగొండ
ఆసక్తి గల అభ్యర్థులు ఈ క్రింది ఫోన్ నెంబర్కు సంప్రదించవలెను.
ఫోన్:9704502377

## జాతీయస్థాయి యోగా పోటీలకు చంద్రశేఖర్



తాడేపల్లిగూడెం, ప్రభాతవార్త: తాడేపల్లిగూడెం మండలం మోదుగగుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న బడుగు చంద్రశేఖర్ ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ జాతీయ స్థాయి యోగ పోటీలకు అర్హత సాధించారు. విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో శుక్రవారం ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ రాష్ట్ర స్థాయి యోగ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో బడుగు చంద్రశేఖర్ యోగాసన పోటీలలో ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానం సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. రానున్న జనవరి మాసం లో గోవాలో నిర్వహించబోయే జాతీయస్థాయి పోటీలకు ఎంపిక అయిన బడుగు చంద్రశేఖర్ను పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రముఖులు అభినందించారు.

## జిల్లా వైఎస్సార్సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా చిన్నం ఏడుకొండలు:



పెనుగొండ, నవంబర్ 21 ( ప్రభాతవార్త ): పశ్చిమ గోదావరి జిల్లాలో వైఎస్సార్సీపీ ఎస్సీ సెల్ కొత్త అధ్యక్షుడిగా పెనుగొండ మండలం సిద్ధాంతం గ్రామానికి చెందిన ఎంపీటీసీ సభ్యుడు చిన్నం ఏడుకొండలు నియమితులయ్యారు. పార్టీ అధిష్ఠానం ఈ నిర్ణయం ప్రకటించడంతో శుక్రవారం మండలం అంతటనుండి పలువురు వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు ఆయనను ఆత్మీయంగా అభినందించారు. ఈ సందర్భంగా ఏడుకొండలు మాట్లాడుతూ,“మాజీ మంత్రివర్యులు చెరుకువాడ శ్రీరంగనాథరాజు గారి ప్రోత్సాహం, సహకారంతో పార్టీ అధిష్ఠానం నన్ను గుర్తించి ఈ బాధ్యత ఇవ్వడం ఎంతో గౌరవంగా భావిస్తున్నాను. జిల్లా ఎస్సీ సెల్ బలోపేతం, పార్టీ విజయానికి నిష్టతో పనిచేస్తాను” అని తెలిపారు.నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## ఉచిత హోమియోపతి వైద్య శిబిరం

పెనుగొండ, నవంబర్ 21( ప్రభాతవార్త ):పెనుగొండ తేతల వారి వీధిలో గల బ్రహ్మకుమారీస్ (ఓం శాంతి) సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 22వ తేదీ శనివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ఉచిత హోమియోపతి వైద్యం మెడికల్ క్యాంప్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.డాక్టర్ పర్యవేక్షణలో అన్ని రకాల అనారోగ్య సమస్యలకు నిర్ధారణతో పాటు ఉచిత మందుల పంపిణీ కూడా నిర్వహించబడనుంది. స్థానిక ప్రజలు ఈ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.సాధారణంగా ప్రతి నెల 3వ బుధవారం నిర్వహించే ఈ మెడికల్ క్యాంప్, ఈ నెల ప్రత్యేకంగా 22-11-2025 శనివారంకు మార్చినట్టు బ్రహ్మకుమారీస్ ప్రతినిధులు తెలిపారు. ఈ మార్పు ఈ ఒక్క నెలకే పరిమితమని, భవిష్యత్తులో క్యాంప్ మళ్లీ నిర్ణీత బుధవారం నిర్వహించబడుతుందని పేర్కొన్నారు.

## ఎస్ టి యు మండల అధ్యక్షుడుగా అమరయ్య



చాట్రాయి, నవంబర్ 21, ప్రభాతవార్త : చాట్రాయి మండల ఎస్ టి యు ఉపాధ్యాయ సంఘ అధ్యక్షుడిగా జి అమరయ్య ఎన్నికయ్యారు. అదేవిధంగా ప్రధాన కార్యదర్శిగా ఎస్ నరసింహారావు ఎన్నికైనట్లు ఎన్నికల పరిశీలకులు సుధాకర్ రావు, ప్రభాకర్ లు తెలిపారు. మండల ఉపాధ్యక్షులుగా ఆడిమెల్లి రమేష్, మహిళా అధ్యక్షురాలుగా కారుమంచి దేవి, ఆర్ అనూష, కార్యదర్శులుగా ఏ విజయభాస్కర్, కుమారి, పి రవి లు ఎన్నికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు అమరయ్య మాట్లాడుతూ ఎస్ టి యు ఉపాధ్యాయ యూనియన్ ప్రతిష్టత కోసం పనిచేస్తానని ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాటం సాగిస్తామని చెప్పారు. ఉపాధ్యాయులు ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని సమస్య పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని చెప్పారు.

## సివిల్ సర్వీసెస్ -2026 పరీక్షలకు ఉచిత శిక్షణ

ఏలూరు, నవంబరు 21: జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆద్వర్యములో నిర్వహించే బి.సి, ఎస్.సి మరియు ఎస్.టి అభ్యర్థులకు సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్ మరియు మెయిన్స్ పరీక్షల ఉచిత శిక్షణ కొరకు ది. 5-12-2025 న రాజమహేంద్రవరం లో స్క్రీనింగ్ పరీక్ష జరుగుతుందని జిల్లా బి.సి. సంక్షేమశాఖ అధికారి ఆర్.వి. నాగరాణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# త్వరలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపు



- సాధ్యమైనంత త్వరగా వర్సిటీల్లో అధ్యాపక పోస్టుల భర్తీ
- విద్యాసంస్థల్లో రాజకీయ ప్రసంగాలు, జెండాలను అనుమతించం
- విద్యార్థి, యువజన సంఘాల నాయకుల సమావేశంలో మంత్రి నారా లోకేష్


విజయవాడ, నవంబరు 21 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టంచేశారు. ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేష్‌తో విద్యార్థి, యువజన సంఘాల జెఎసి నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా 11 అంశాలతో కూడిన వినతిపత్రాన్ని విద్యార్థి, యువజన సంఘ నాయకులు మంత్రి లోకేష్‌కు సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... విద్యార్థి సంఘ నాయకులకు ఆయా విద్యాసంస్థల పనివేళలు పూర్తయిన తర్వాత రాజకీయేతర సమస్యలపై చెప్పుకోవ డానికి ప్రత్యేక వేదికపై అవకాశమిస్తామని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను పూర్తిస్థాయిలో చెల్లిస్తామని, ఈ విషయంలో ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడితెస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు. గత ప్రభుత్వం ఫీజు రీఎంబర్స్ మెంట్ బకాయిలు సుమారు రూ.4,200 కోట్ల రూపాయలు పెండింగ్‌లో పెట్టిందని, ఆ సొమ్మును కూడా ఆర్థిక వెసలుబాటు చూసుకొని దశలవారీగా చెల్లిస్తామని తెలిపారు. విద్యార్థి సంఘాలు కళాశాలల్లో నిర్వహించే యాంటీ ర్యాగింగ్, యాంటీ డ్రగ్ క్యాంపెయిన్ కు సహకరిస్తామని అన్నారు. అపార్ ఐడితో అనుసంధానం ద్వారా విద్యార్థుల బస్ పాస్‌ల జారీకి సులభతరమైన విధా నాన్ని తీసుకువస్తామని తెలిపారు. రాష్ట్రంలోని కళాశాలలు, యూనివర్సిటీల్లో రాజకీయ ప్రసంగా లను ఎట్టిపరిస్థితుల్లో అనుమతించబోమని స్పష్టంచేశారు.
ఈసారి కళాశాలల్లో అడ్మిషన్లు ఆలస్యం కాకుండా తగుచర్యలు చేపడతామని అన్నారు. వచ్చే ఏడాది కామన్ ఎంట్రన్స్ టెస్ట్‌లకు సంబంధించిన షెడ్యూలును ఈ ఏడాదే ప్రకటిస్తామని, షెడ్యూలు ప్రకారమే సెట్ ల నిర్వహణకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. వివిధ యూనివర్సిటీల్లో మిగిలినపోయిన సీట్లకు నేరుగా అడ్మిషన్లకు అవకాశం కల్పించాలని విద్యార్థి సంఘ నేతలు కోరగా, బేసిక్ ఎగ్జామినేషన్ పాస్ కావాల్సిం దేనని స్పష్టంచేశారు. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో 4,300 అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉన్నాయని, న్యాయపరమైన చిక్కులను అధిగమించి సాధ్యమైనంత త్వరగా వాటిని భర్తీచేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.
విద్యార్థి యువజన సంఘాల జెఎసి మంత్రి లోకేష్ దృష్టికి తెచ్చిన సమస్యల వివరాలిలావున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీఎంబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేయాలి. విద్యాసంస్థల్లోకి విద్యార్థి సంఘ నాయకుల ప్రవేశాన్ని నిషేధిస్తూ విడుదల చేసిన ఉత్తర్వులను ఉపసంహరించాలి. డిగ్రీ ఆన్ లైన్ అడ్మిషన్లను రద్దుచేసి ఆఫ్ లైన్ విధానాన్ని ప్రవేశపెట్టాలి. పేదవిద్యార్థులకు పిజి విద్యను దూరంచేసే జిఒ నెం. 77ని రద్దుచేయాలి. కామన్ పిజి సెట్ విధానాన్ని రద్దుచేసి ప్రతి యూనివర్సిటీకి ప్రత్యేకంగా ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహించాలి. పిపిపి విధానంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ఏర్పాటును నిర్మించే జిఒ నెం.107, 108లను రద్దుచేయాలి. రాష్ట్రవ్యాప్తంగా విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ పాఠశాల విద్యను కాపాడాలి. గత ప్రభుత్వం మూసివేసిన 2వేలకు పైగా పాఠశాలలను పునః ప్రారంభించాలి. ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు నిత్యావసర ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు పెంచాలి. ఇటీవల కాలంలో సంక్షేమ హాస్టళ్లలో సంభవిస్తున్న ఆత్మహత్యల నివారణకు చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో ఖాళీగా ఉన్న వార్డెన్, కుక్, కమాటీ, వాచ్ మెన్ పోస్టులను భర్తీ చేయాలి. యూనివర్సిటీలు, కళాశాలల్లో విద్యార్థి సంఘ ఎన్నికలు నిర్వహించాలి. గత ప్రభుత్వం విద్యార్థి సంఘ నాయకులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని ఎపి విద్యార్థి యువజన సంఘాల జెఎసి నాయకులు విజ్ఞప్తిచేశారు. ఈ సమావేశంలో విఎంఆర్ డిఎ చైర్మన్ ప్రణవ్ గోపాల్, శాప్ చైర్మన్ రవినాయుడు, కె.శివారెడ్డి, బి.నాజర్ జీ, జి.వాలరాజు (ఎఐఎస్ఎఫ్), కె.ప్రసన్న, పి.రామ్మోహన్ (ఎస్ఎఫ్ఐ), భాస్కర్, వినోద్ (పిడిఎస్ యు), వి.శ్రీనివాసరావు (ఎన్ఎస్ యుఐ), ఎల్.భానుసూరి (పిడిఎస్ఒ), జి.రామన్న, వై.రాము (డివైఎఫ్ఐ), పి.రాజేంద్రబాబు, యుగంధర్ (ఎఐవైఎఫ్) తదితరులు పాల్గొన్నారు.

# గంగపుత్రుల సంక్షేమానికి ప్రాధాన్యం

వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



విజయవాడ, నవంబరు 21 ప్రభాత వార్త: ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా గంగపుత్రులందరికీ రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖ మంత్రి శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. మత్స్యకారుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, గంగపుత్రుల జీవనోపాధి, వారి కుటుంబాల భద్రత కోసం కూటమి ప్రభుత్వం అచంచల కట్టుబాటుతో పనిచేస్తోందని తెలిపారు. సముద్రాలు, నదులు, చెరువులు లాంటి ప్రకృతి సంపదలపై ఆధారపడి జీవనోపాధి సాగిస్తున్న లక్షలాది కుటుంబాల కోసం కూటమి ప్రభుత్వం సంపూర్ణ కట్టుబాటుతో పనిచేస్తోంది. మత్స్య ఉత్పత్తిని అభివృద్ధి చేయడమే కాక, ఈ రంగంలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు, మత్స్యకారుల ఆదాయాన్ని పెంపొందించేందుకు, ఆధునిక సాంకేతికతను అందుబాటులోకి తేవడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. స్థిరత్వం, సమతుల్యత, నాణ్యత ఈ మూడు లక్ష్యాలను దృష్టిలో ఉంచుకొని చేపట్టే చర్యల ద్వారానే నీలి విప్లవం నిజస్వరూపం దాల్చుతుంది. రాష్ట్రంలో ఆక్వా రంగం మరింత పురోగమించేలా, అంతర్జాతీయ స్థాయిలో పోటీ చేసేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. మత్స్యకారుల పట్ల ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం మాట నిలబెట్టుకుని, వేట నిషేధకాలంలో గత ప్రభుత్వం ఇచ్చిన రూ.10,000 భృతిని కూటమి ప్రభుత్వం రూ.20,000కు పెంచినట్లు తెలిపారు. మత్స్యకారుల సేవలో పథకం ద్వారా ఈ మొత్తం నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా 1,29,178 మత్స్యకార కుటుంబాలకు మొత్తం రూ.259 కోట్ల ఆర్థిక లాభం కల్పించామని పేర్కొన్నారు. కేవలం వేట నిషేధ కాలంలో ఆర్థిక సాయం ఇవ్వడం మాత్రమే కాకుండా, వలసలు వెళ్లే మత్స్యకారులకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. దీర్ఘ తీరరేఖ కలిగిన రాష్ట్రం కావడంతో తీరం అభివృద్ధి ద్వారా మత్స్యకార కుటుంబాలకు స్థిరమైన ఆర్థిక భద్రత కల్పించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఎన్డీయే ప్రభుత్వ హయాంలో మత్స్య పరిశ్రమ సమగ్ర అభివృద్ధే లక్ష్యమని, కేంద్రంతో సమన్వయం చేసుకుంటూ ఆక్వా రంగానికి ఊతమిచ్చే విధంగా అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని మంత్రి గారు చెప్పారు. ఆక్వా రైతులకు విద్యుత్ టారిఫ్ తగ్గించి, రంగం అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తున్నామని వెల్లడించారు. తీవ్ర తుఫానులు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో మత్స్యకారుల ప్రాణ, ఆస్తి రక్షణ కోసం ముందస్తు చర్యలు, హెచ్చరిక వ్యవస్థలను బలోపేతం చేసినట్లు తెలిపారు. మత్స్య సంపద ఉత్పత్తిలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ను అగ్రస్థానంలో నిలబడటానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయని ఇందుకు అనుగుణంగా వ్యాపార అవకాశాల వృద్ధికి అన్ని చర్యలూ తీసుకుంటున్నామని, తీర ప్రాంత ప్రజలు తమ పరిధిలో వీటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ముఖ్యంగా విద్య, ఆరోగ్యంపై శ్రద్ధవహించి, సామాజిక ఆర్థిక రంగాలలో ఉన్నతి సాధించాలని కోరారు. సముద్రమే జీవనోపాధిగా చేసుకున్న గంగపుత్రుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వారి అభివృద్ధి, భద్రత, ఆత్మగౌరవం తమ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశాలు అని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పునరుద్ఘాటించారు.



# బంగ్లాదేశ్‌లో భూకంపం.. బెంగాల్‌లోనూ ప్రకంపనలు

**కోల్‌కతా, నవంబరు 21:** బంగ్లాదేశ్‌లో సంభ వించిన భూకంపం పశ్చిమ బెంగాల్‌ను వణికిం చింది. ఈ ఉదయం కోల్‌కతాతో పాటు రాష్ట్రం లోని పలు ప్రాంతాల్లో భారీ భూప్రకంపనలు చోటుచేసుకున్నాయి. దీంతో ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురై ఇళ్లు, కార్యాలయాల నుంచి బయటకు పరుగులు తీశారు. భారత కాలమానం ప్రకారం ఉదయం 10:08 గంటలకు ఈ ప్రకంపనలు సంభవిం చాయి. బంగ్లా దేశ్‌లోని నర్సింగ్ది ప్రాం తానికి 13 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 5.2గా నమోదైంది. భూమికి కేవలం 10 కిలోమీటర్ల లోతులోనే భూకంపం రావడంతో ప్రకంపనల తీవ్రత ఎక్కువగా ఉంది. ఈ ఆకస్మిక పరిణా మంతో కోల్‌కతా, దాని శివారు ప్రాంతాల్లోని ప్రజలు భయంతో వణికిపోయారు. అపార్ట్‌మెంట్లు, ఆఫీసుల్లో ఉన్నవారు వెంటనే భవనాలను ఖాళీ చేసి సమీపంలోని ఖాళీ ప్రదేశాలకు చేరుకున్నారు. నేను ఆఫీస్ కాన్ఫరెన్స్ కాల్‌లో ఉండగా అకస్మాత్తుగా సోఫా కదిలింది. కొన్ని క్షణాల్లోనే అది భూకంపమని అర్థమైంది. ఇంత బలమైన ప్రకంపనలు రావడం నా జీవితంలో ఇదే తొలిసారని బారానగర్‌కు చెందిన ప్రియాంక చతుర్వేది తెలిపారు. అలీపూర్‌కు చెందిన 75 ఏళ్ల రవీంద్ర సింగ్ మాట్లాడుతూ, ప్రకంపనలు 30 సెకన్లకు పైగా కొనసాగాయి. మొదట నాకు కళ్లు తిరుగుతున్నాయేమోనని కుటుంబసభ్యులు అన్నారు, కానీ అది భూకంపమేనని తర్వాత స్పష్టమైందని చెప్పారు. అయితే, ఈ భూకంపం వల్ల ఇప్పటివరకు ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరిగినట్లు సమాచారం లేదని పశ్చిమ బెంగాల్ విపత్తు నిర్వహణ శాఖ ప్రాథమికంగా వెల్లడించింది. అధికారులు పరిస్థితిని నిశితంగా సమీక్షిస్తున్నట్లు తెలిపారు. అయితే బంగ్లాదేశ్‌లో సంభవించిన భూకంపం రిక్టర్ స్కేలుపై 5.7గా నమోదయింది. ముగ్గురు చనిపోయారు. మరో పదిమంది తీవ్ర గాయాలపాలయినట్లు బంగ్లా ప్రభుత్వం ప్రకటించింది.

# కలసిరాని కాలం.. అరటి తీరు ఘోరం

**అరటి రైతు ఆవేదన.. పట్టింపులేని నివేదన**

**ఉత్తరాదిన పెరిగిన వేళ.. దక్షిణాదిర తరిగిన వెల**

**రెండో, మూడో పంటలు మట్టిపాలే..!**

**అనంతపురం జిల్లాలో కౌలు కూడా దక్కని దుస్థితి**



తాడిపత్రి, నవంబరు 21 ప్రభాతవార్త: పంటః అరటి, జిల్లాలో సాగు విస్తీర్ణంః సుమారు 35 వేల ఎకరాలు, తాడిపత్రి ప్రాంతంలో సాగు విస్తీర్ణంః2,600 ఎకరాలు, ఎకరాకు పెట్టుబడిః రూ.1.5 లక్షలు, దిగుబడిః 20 టన్నులు, టన్ను ధరః రూ. 8 వేలు. ప్రతిఫలంః సొంత భూమి ఉన్న రైతులకు అరకొర గిట్టుబాటు, కౌలు రైతులకు రూ. 25 వేల నుంచి 30 వేల వరకు నష్టం. విపణిలో డజను(1.5 కిలో) అరటిపండ్లుః రూ.45లు, అంటే కిలో రూ.30లు లెక్కన టన్నుః30 వేలు. కానీ రైతుకు దక్కుతోంది: రూ.3 వేలు నుంచి రూ. 8 వేలు మాత్రమే. అంటే అన్నదాత నుంచి అమ్మకందారుని వద్దకు వచ్చే సమయానికి టన్నుకు దాదాపు రూ.20 వేల నుంచి రూ.27 వేలు దళారులు మింగేస్తున్నారన్న మాట. మొక్కల్లో మోసం. పెనుభారంగా మారిన పెట్టుబడులు. పీడించే చీడపీడలు. ఆపై ప్రకృతి చిన్నచూపు. ఇలా అన్నింటిని జయించి రేయింబవళ్లు కంటికి రెప్పలా కాపాడి అన్నదాతలు పండించిన పంటలకు ప్రభుత్వాల నిర్లక్ష్యం ఫలితంగా ఆశించిన ధర లభించడం లేదు. జిల్లాలో అరటి దిగుబడులకు కొద్ది రోజులుగా తగ్గుతున్న ధరలు అన్నదాతలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. కష్టానికి తగ్గ ఫలితం దక్కని కర్షకులు కంటిమీద కునుకులేక తల్లడిల్లుతున్నారు. కలసిరాని కాలం.. జూదంలా మారిన వ్యవసాయం. రెక్కల కష్టానికి ఫలితం అప్పులు.. అవస్థలు. ఇలాంటి పరిస్థితుల్లోనూ తమకు తెలిసింది వ్యవసాయమే కావడంతో కర్షకులు వేరే దారిలేక కష్ట నష్టాలను భరిస్తూ సాగునే నమ్ముకొని ముందుకు సాగుతున్నారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా అరటి రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది. గిట్టుబాటు ధర లేక కంటికి రెప్పలా కాపాడుకున్న అరటి పంటను కళ్లెదుటే కూల్చేసుకుంటున్నారు. జిల్లాలో దాదాపు 35 వేల ఎకరాలు, ముఖ్యంగా తాడిపత్రి ప్రాంతంలో కూడా దాదాపు 2,600 ఎకరాల్లో అరటి సాగు చేసిన రైతుల వేదన అరణ్య రోదనగా మారింది.

**జిల్లాలో కౌలు కూడా దక్కని దుస్థితి**

అనంతపురం జిల్లా వ్యాప్తంగా 35 వేల ఎకరాల్లో అరటి సాగు చేయగా రెండో పంటకు రూ.175 కోట్లు పెట్టుబడికి ఖర్చయ్యింది. రెండో పంట ఎకరాకు సగటున 20 టన్నుల దిగుబడి వంతున 7 లక్షల టన్నులు రాగా..టన్ను రూ. వెయ్యి ధర కూడా పలకడం లేదు. ఒకవేళ ఆ మాత్రమైనా పలుకుతుంటే వచ్చే రాబడి రూ.70 కోట్లు. అన్నదాతలకు ఎకరాకు మిగులుతోంది కేవలం రూ.20 వేలు. రూ.1.5 లక్షలు పెట్టిన చోట రూ.20 వేలు మిగిలితే రైతు ఏ రీతిన బయట పడాలని రైతు సంఘాల నాయకులు వాపోతున్నారు. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో రెండో, మూడో పంటకు గిరాకీనే లేకపోవడంతో పెట్టిన పెట్టుబడి, రెక్కల కష్టం మట్టిపాలు కావాల్సిందేనని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీరిలో 50 శాతం పైగా కౌలు రైతులే. కౌలు ధర కూడా దక్కడం లేదు. ఇక రెండో పంటయితే ఆ రాబడి కూడా గగనమే. గతేడాది ఇదే సమయంలో పలికిన ధర రూ.20 వేలు కాగా ఆ లెక్కన రైతులకు రాబడి రూ. 1,400 కోట్లు రావాల్సి ఉంది. కానీ నేటి ధరలతో పోల్చితే అది గగనమే. అంతా సవ్యంగా ఉంటే జిల్లా వ్యాప్తంగా అన్నదాతలకు రెండో పంటకు రూ.6 వేలు టన్ను పలికినా రూ.420 కోట్లు మిగిలేది. అంటే వారు గతేడాదితో పోల్చితే నష్టపోతోంది సుమారు. 350 కోట్లు. తాడిపత్రి ప్రాంత రైతులైతే 2,600 ఎకరాలకు దాదాపు రూ.31 కోట్లు అంటే మొత్తం జిల్లా వ్యాప్తంగా పోల్చుకుంటే 10శాతం ఇక్కడి రైతులే నష్టపోతున్నారన్నమాట.

**అధిక దిగుబడే అన్నదాతలను ముంచుతోందా..!**

ఈ ఏడాది అనంతపురం జిల్లాలో 30 శాతం సాగు విస్తీర్ణం పెరగడం, మహారాష్ట్ర,ఉత్తప్రదేశ్ లాంటి ఉత్తరాది రాష్ట్రాల్లో అరటి సాగు, దిగుబడి పెరగడంతో ఈ పరిస్థితి తలెత్తుతోందని అధికారులు చెబుతున్నారు. అనంతపురం జిల్లా నుంచి అరటి ఎక్కువగా ఢిల్లీకి ఎగుమతి అవుతూ ఉంటుంది. ఉత్తరాది రాష్ట్రాల నుంచి డిల్లీకి అరటి వెళుతుండటంతో మన జిల్లా అరటికి డిమాండు తగ్గిందని, దీంతో స్థానిక మార్కెట్ మీదనే రైతులు ఆధారపడాల్సి వస్తోందని యంత్రాంగం అభిప్రాయపడుతోంది. రెండో పంట, మూడో పంటలో నాణ్యత తగ్గిందని, అదే సరుకు మహారాష్ట్రలో నాణ్యత బాగా ఉండటంతో మన అరటికి డిమాండు తగ్గుతోందనే వాదన వ్యాపారుల్లో బలంగా వినిపిస్తోంది. బయట టన్ను రూ.25 వేలు పలుకుతోంటే ఇక్కడ కనీసం రూ. 6 వేలైనా చెల్లించకపోతే ఎలా అని అనంతపురం జిల్లా కలెక్టర్ వ్యాపారులపై అసహనం వ్యక్తం చేయడం అన్నదాతల దీనావస్థకు నిదర్శనమని చెప్పవచ్చు.

# ఢిల్లీ కారుబాంబు పేలుడు కేసులో మరిన్ని సంచలన విషయాలు

**బాంబుల తయారీని బిర్యానీగా, దాడులను దావత్‌గా కోడ్ భాషగా మార్చిన ఉగ్రవాదులు**

**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** ఢిల్లీలో జరిగిన కారు బాంబు దాడులకు సంబంధించి మరిన్ని సంచలన విషయాలు వెలుగు చూశాయి, ఈ దాడి ఆత్మాహుతి దాడిగా దర్యాప్తు సంస్థలు నిర్ధారించడం తెలిసిందే. కాశ్మీర్‌కు చెందిన వైద్యుడు ఉమర్ నబీ ఆత్మాహుతి బాంబర్‌గా మారి ఈ దాడికి తెగబడడం విదితమే. ఈ దాడిలో 13 మంది మరణించగా 25 మంది గాయపడ్డారు. ఈ దాడి జరిగి రెండు వారాలు కావస్తుండగా దీనికి సంబంధించి పలువురు నిందితులు పట్టుబడగా వీరిని విచారిస్తుండగా రోజుకో విషయాలు వెలుగు చూస్తున్నాయి. తాజాగా దీనికి సంబంధించి మ రిన్ని సంచలన విషయాలు రట్టయ్యాయి. ఈ దాడికి పాల్పడ్డ ఉగ్రవాదులు బాంబుల తయారీని బిర్యానిగానూ దాడులను ధావత్‌గానూ కోడ్ భాష లో వాడినట్లు దర్యాప్తు సంస్థలు తేల్చాయి. ఈ కోడ్ భాషలు తెలంగాణ యాసతో పోలి వుండడంతో కారు బాంబు పేలుడుకు తెలంగాణకు ఏదైనా సం బంధం వుందా...? అనే కోణంలో విచారణ జరిగినా దీనిపై ఎలాంటి ఆధారాలు పోలీసులకు లభించలేదు. ఈ నేపథ్యంలో మరింత లోతుగా విచారించగా ఈ దాడికి కారణమైన జైష్ ఏ మహమ్మద్ ఉగ్రవాదులు బాంబుల తయారీని కోడ్ భాషలో బిర్యానీగా పిలుచుకున్నారు. దాడులకు దావత్‌గా నామకరణం చేశారు. కారు బాంబు పేలుడుకు కారకులైన హరియాణాలోని అల్‌ఫలా యూనివర్శిటీ వైద్యులకు పాక్ కేంద్రంగా పనిచేసే జైష్ ఏ మహమ్మద్ ఉగ్రవాదులు ఆన్‌లైన్ ద్వారా బాంబుల తయారీని నేర్పించినట్లు తేలింది. ఇందుకోసం కాశ్మీర్‌కు చెందిన కొందరు ఉగ్రవాదులు సహ కరించినట్లు వెల్లడయ్యింది. ఢిల్లీ సహా దేశ వ్యాప్తంగా పలుచోట్ల దాడులకు ఉగ్రవాదులు 200 శక్తివంతమైన బాంబులను సిద్ధం చేసినట్లు తేలింది. ఇందులో కొన్నింటిని భద్రతా బలగాలు స్వాధీనం చేసుకోగా మిగతావి ఇంకా పట్టుబడలేదు. వీటి కోసం కాశ్మీర్‌తో పాటు హరియాణా, ఢిల్లీలలో గాలిస్తున్నారు.




# అన్నపూర్ణ, రామానాయుడు స్టూడియోలకు నోటీసులు

**హైదరాబాద్ (జూబ్లీహిల్స్), నవంబరు 21, ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్‌లోని హైదరా బాద్‌లోని అన్నపూర్ణ స్టూడియో, రామనాయుడు స్టూడియోలకు జీహెచ్ఎంసి అధికారులు నోటీసులు జారీ చేశారు. పూర్తిస్థాయిలో ట్రేడ్ లైసెన్స్ ఫీజు చెల్లించాలంటూ అధికారులు ఈ నోటీసులు అందించారు. ఈ రెండు స్టూడియోలు ట్రేడ్ లైసెన్స్ ఫీజు తక్కువ చెల్లిస్తున్నట్లు జీహెచ్ఎంసీ గుర్తించింది. హీరో అక్కినేని నాగార్జునకు చెందిన అన్నపూర్ణ స్టూడియోస్‌కు చెందిన ట్రేడ్ లైసెన్స్‌వివరాలు పరిశీలించగా కేవలం రూ.49వేలు ఫీజు చెల్లిస్తున్నట్లు తేలింది. అన్నపూర్ణ స్టూడియోస్ విస్తీర్ణాన్ని పరిశీలించగా 1.92లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో వ్యాపారం చేస్తుండగా కేవలం 8100 చదరపు అడుగులకే ట్రేడ్ లైసెన్స్ ఫీజు చెల్లిస్తున్నారని తేలింది. దీంతో 1.92ల క్షల చదరపు అడుగుల విస్తీర్ణంలోని అన్నపూర్ణ స్టూడియోస్ నిర్వాహకులు ట్రేడ్ లైసెన్స్ ఫీజుగా రూ.11.52లక్షలు చెల్లించాలంటూ జీహెచ్ ఎంసీ సర్కిల్-18 డీఎంసీ సమ్మయ్య నోటీసులు అందించారు. జూబ్లీ హిల్స్‌లోని రామానాయుడు స్టూడియో 68,270 చదరపు అడుగుల విస్తీర్ణంలో వ్యాపారం చేస్తుండగా కేవలం 1900 చదరపు అడుగుల విస్తీర్ణంలోనే వ్యాపారం చేస్తున్నామంటూ యేటా రూ.7600 ట్రేడ్ లైసెన్స్ ఫీజుగా చెల్లిస్తున్నారని తేలింది. దీంతో రూ. 2.73 లక్షల ట్రేడ్ లైసెన్స్ ఫీజు చెల్లించాలంటూ రామానాయుడు స్టూడియోస్ నిర్వాహకులైన సురేష్ ప్రొడక్షన్స్ సంస్థకు నోటీసులు అందజేశారు. డబ్బులు చెల్లించాలంటూ ఆయా సంస్థలకు నోటీసులు ఇచ్చామని సమ్మయ్య వివరించారు.

## వరల్డ్ ఛాంపియన్ నిఖత్‌జరీన్‌కు డిజిపి అభినందన

**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** యుపిలోని నోయిడాలో జరిగిన ప్రపంచ మహిళా బాక్సింగ్ ఛాంపియన్ షిప్‌లో స్వర్ణ పతకం సాధించిన తెలంగాణ స్పెషల్ పోలీసు డిఎస్‌పి బాక్సర్ నిఖత్ జరీన్‌ను డిజిపి శివధర్ రెడ్డి అభినందించారు. ఈ మేరకు ఆయన శుక్రవారం నాడు ఒక ప్రకటన విడుదల చేస్తూ నిఖత్ జరీన్ విజయం పోలీసు శాఖకు గర్వకారణమని కొనియాడారు. ఈ విజయం నిఖత్ జరీన్ శక్తి, సామర్థ్యాలకు, అంకిత భావానికి నిదర్శనమని డిజిపి తెలిపారు. ఆమె సాధించిన విజయం ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తుందని, సాటి క్రీడాకారులకు ఆదర్శంగా వుంటుందని డిజిపి తెలిపారు. భవిష్యత్తులో నిఖత్ జరీన్ మరిన్ని విజయాలను అందుకోవాలని డిజిపి ఆకాంక్షించారు.

# ఐ బొమ్మ రవికి పోలీసుల షాక్

**మరో నాలుగు కేసులు నమోదు**



**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా అనేక భాషల సిని మాలు, ఒటిటి కంటెంట్లను పైరసీ చేసి, బెట్టింగ్ యాప్‌లతో జతకట్టి కోట్ల రూపాయలు సంపాదించిన ఐ బొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవికి పోలీసులు గట్టి షాక్ ఇచ్చారు. ఇతనిపై ఇప్పటికే సైబర్ క్రైం పోలీసులు న మోదు చేసిన కేసుకు అదనంగా మరో నాలుగు కేసులను తాజాగా నమోదు చేశారు. ఇప్పటికే మొదటి కేసులో రవిని అరెస్టు చేసి జైలుకు తరలిం చి, కస్టడీకి తీసుకుని విచారిస్తుండగా మిగతా నాలుగు కేసుల్లోనూ అరెస్టు చేయాలని పోలీసులు నిర్ణయించారు. దీంతో పాటు ఆయా కేసుల్లో నిందితుడిని కస్టడీలోకి తీసుకుని విచారించాలని పోలీసులు నిర్ణయించి ఈ మేరకు శుక్రవారం నాడు నాంపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. మొదటి కేసు పైరసీకి సంబంధించినది కాగా రెండవ కేసు సినీ నిర్మాతలు ఇచ్చిన ఫిర్యాదు కారణంగా నమోదు చేశారు. మిగతా మూడు కేసులు బెట్టింగ్ యాప్‌లతో జత కట్టడం, ప్రజల డాటా చోరీ చేయడం, వీటిని ఇతరులకు అమ్మడంపై నమోదయ్యాయి.

**ముగిసిన రెండోరోజు విచారణ**

ఇదిలా ఉండగా పైరసీ కేటుగాడు రవి రెండవ రోజు కస్టడీ శుక్రవారం ముగిసింది. కోర్టు ఆదేశాలతో రవిని ఐదు రోజుల కస్టడీ విచారణ కోసం గురువారం నాడు సిసిఎస్ పోలీసులు అదుపులోకి తీసుకోవడం తెలిసిందే. ఈ విచారణ సోమవారం వరకు కొనసాగనుంది,
కాగా రెండవ రోజు విచార ణలో సినీ పైరసీలో రవికి సహకరించిన వారు ఎవరు...? ఇతను ఒక్కడే ఇదంతా చేశాడా...? ఇం కా ఎవరైనా ఇతని వెంట వున్నారా...? ఇందు కు కావలసిన సాంకేతిక సహకారం అందించిన వారు ఎవరు...? ఇతని నెట్‌వర్క్ ఏ ఏ ప్రాంతాలకు విస్తరించి వుంది...? ఇందులో వున్న వారు ఎవరు..? విదేశాలకు క్రిప్టో కరెన్సీ ద్వారా డబ్బులు ఎలా తరలించాడు...? కరేబియన్ దీవుల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యాలయంలో ఇతనితో పాటు ఎవరెవరు వున్నారు...? వంటి అంశాలను సిసిఎస్ అధికారులు రవి నుంచి అడిగి తెలుసుకున్నారు. రెండవ రోజు విచారణ కూడా ఆరు గ ంటల పాటు సాగింది.

# స్కానింగ్ సెంటర్లపై నిరంతర తనిఖీలు

**ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా**



విజయవాడ (గన్నవరం), నవంబరు 21 ప్రభాతవార్త: గర్భస్థపిండం లింగనిర్ధారణ నివారించేందుకు స్కానింగ్ కేంద్రాలపై నిరంతర నిఘా ఏర్పాటు చేయటంతోపాటు, తనిఖీలు ముమ్మరం చేయాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశా వైద్యఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. గర్భస్థపిండ లింగనిర్ధారణ నిషేధ చట్టం, ఏఆర్‌టి-సరోగసి చట్టాల అమలుపై శుక్రవారం జిల్లాకలెక్టర్ కార్యాలయంలో జిల్లాస్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈకమిటీ చైర్మన్ లక్ష్మీశా మాట్లాడుతూ గర్భస్థపిండం లింగనిర్ధారణ నిషేధచట్టాన్ని పకడ్బందిగా అమలు చేసేందుకు అధికారులు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫిర్యాదులు వస్తే వెంటనే విచారించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈచట్టాన్ని ప్రజలకు వివరించి వారికి అవగాహన కల్పించాలని కోరారు. ఈచట్టాన్ని సక్రమంగా అమలు చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాల్సి ఉందన్నారు. జిల్లాలో అవసరమైన వైద్యపరీక్షలు నిర్వహించేందుకు కొత్తగా స్కానింగ్ సెంటర్ల ఏర్పాటుకు 12 ధరఖాస్తులు రాగా, 13 రెన్యూవల్ ధరఖాస్తులు, 19 మార్పులు చేర్పులకు సంబందించిన ధరఖాస్తులను పరిశీలించిన కమిటీ ఆమోదించింది. సరోగసి ధరఖాస్తులు 4 రాగా వాటిని కమిటీ అమోదించింది. స్కానింగ్ కేంద్రాల ఏర్పాటు, రెన్యూవల్, మార్పులు చేర్పులకు సంబందించిన ధరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం కమిటీకి నివేదించాలని కలెక్టర్ ఆదేశించారు. సుఖప్రసవానికి యోగా ఆసనాలు పోస్టర్‌ను కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో కమిటీ సభ్యులు జిల్లాన్యాయమూర్తి ఏ.సత్యానంద్, డియంహెచ్ఒ డాక్టర్ యం.సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరూ.. మ్యాచింగ్.. మ్యాచింగ్

ఫ్యాషన్ ఫ్యాషన్






పండేగలు, వేడుక లంటే చాలు ఇంట్లో హడావుడి అంతా చిన్నపిల్లలదే! 'ఈపండక్కి నాకు డ్రెస్సు కౌంటున్నారా కలర్ కొంటున్నావ్...అంటూ ప్రశ్నల కురిపిస్తారు. ఒక్కరే నచ్చింది కకఅ మంచి డ్రెస్సు కొన్నావ్. కొనివ్వొచ్చు. ఇద్దరుంటే తల్లిదండ్రులకి కష్టమే. అల్లరి, గిల్లికజ్జాలు ఓ పట్టాన ఆ 'కకఅ మంచి డ్రెస్సు కొన్నావ్. నాది బాలేదు'. తమ్ముడి డ్రెస్సు కలర్ బాగుంది... నరకూ కావాలి. అంటూ వాళ్ల మారాం అంతాఇంతా తయారీదారులు ఇందుకోసం ప్రత్యేకించి సిబ్లింగ్ మ్యాచింగ్ అవుట్ఫిట్స నన రూపొందిస్తున్నారు. పైగా దీపావళికి అనుగుణంగా వీటిని కా ఫ్యాబ్రిక్ తయారుచేస్తున్నారు. అంతేకాదు, నచ్చిన డిజైన్లోనూ వీటిని కుట్టించుకోవచ్చు. వేర్వేరు వేసుకున్నామనే ఉండదు. మీకు నచ్చాయా! అయితే ఇంకెందుకు ఆలస్యం

# ఎంతో మంది ఆడబిడ్డలకు స్ఫూర్తి !




అంత సులభం కాదు. అనుసరించడానికి అనుభవజులు.. పంచుకోవడానికి ప్రవేశం ఉన్నవారు ఉవరు ఇదే విషయాన్ని ప్రముఖ వ్యాపారవేత్త మహీంద్రా తన ఎక్స్ ఖాతాలో చెప్పుకొచ్చారు. అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో ఐపీఎస్ నిలిచిన టెంజిన్ కింగ్ కిని ప్రశంసిస్తూ ఆయన ఈ పోస్ట్ చేశారు. 'మండే మోటివేషన్' అంటూ ఆయన చేసిన పోస్ నెట్టింట వైరల్‌గామారింది. ఈ నేపథ్యంలో టెంజిన్ గురించి మిన్న విశేషాలు తెలుసుకుందాం..

అందరూ ప్రభుత్వ అధికారులే..! అరుణాచల్ ప్రదేశ్ తవాంగ్ జిల్లాకు చెందిన టెంజిన్ తల్లిదండ్రులిద్దరూ ప్రభుత్వ అధికారులే. ఆమె తండ్రి Thupten Tempa, ఐఏఎస్, ఐఆర్‌పిలో సేవలందించారు. ఆతర్వాత రాజకీయాల్లోకి అడుగుపెట్టి మంత్రిగానూ పనిచేశారు. Jigmi choden jigmi choden సర్వీస్ ఆఫీసర్ పనిచేసి రిటైయ్యరు. టెంజిన్ డిగ్రీ వరకు అస్సాంలోనే చదువుకున్నారు. ఆతర్వాత ఢిల్లీకి వచ్చిన ఆమె జవహర్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో చదివారు. ఆతర్వాత ఇంగ్లాండ్ వెళ్లి అక్కడి యూనివర్సిటీ నుంచి మరో డిగ్రీ. పట్టా అందుకున్నారు. 2017 కమిషన్ నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణురాలై.. సియాంగ్ జిల్లా ఆఫీసర్‌గా పని చేశారు. వారసత్వాన్ని పుణికి పుచ్చుకుని.. లా టెజిన్ ఒకవైపు ప్రభుత్వ ఉద్యోగం చేస్తూనే.. మరోవైపు రీసెర్చ్ స్కలర్ పనిచేశారు. దేశ సేవను వారసత్వంగా పుణికిపుచ్చు 2022 ఆలిండియా స్థాయిలో 545వ ర్యాంక్ సాధిచారు. ఈ క్రమంలోనే ఆమెకు ఐపీఎస్ క్యాడర్ ఐపీఎస్ ఆఫీసర్‌గా ఘనత సాధించారు. ఇందులో భాగంగానే హైదరాబాద్‌లోని పోలీస్ అకాడమీలో ప్రాథమిక శిక్షణ పూర్తి చేసుకొని.. ఇటీవల జరిగిన పాసింగ్ పరేడ్లో పాల్గొన్నారు. 77వ బ్యాచ్ ఐపీఎస్ అధికారుల కోసిరర్ ఈశిక్షణలో 36 శాతం మహిళలు చోటు దక్కడం విశేషం. ఈ సందర్భంగా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఖండూ, ప్రముఖ వ్యాపారవేత్త ఆనంద్ అత్ మాధ్యమాల్లో పోస్టులు చేశారు. దాంతో టెంజిన్ మరోసారి వార్తల్లో నిలిచారు.

**ఎంతోమంది ఆడబిడ్డలకు స్ఫూర్తి..!**

అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రం నుంచి తొలి ఐపీఎస్ ఆఫీసర్ నిలిచిన టెంజినకు పూర్వక అభినందనలు. అరుణాచల్లోని అందమైన పర్వతాల నుంచి హైదరాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ జాతీయ పోలీస్ అకాడమీ వరకు సాగిన ఆమె అద్భుతమైన ప్రయాణం.. ధైర్యం, పట్టుదల, పనిపట్ల ఆమెకున్న అంకితభావానికి నిదర్శం. ఆమె సాధించిన ఈ విజయం కేవలం తనకు మాత్రమే పరిమితం కాదు.. రాష్ట్రానికి కూడా గర్వకారణం. ఈ విజయం నారీ శక్తిని ప్రతిబింబించడమే కాకుండా. ఎంతో మంది అరుణాచల్ ఆడబిడ్డలకు గొప్ప కలలు కనేలా, దేశానికి సేవ చేయాలనే స్ఫూర్తిని కలిగించేలా ప్రేరేపిస్తుంది. దేశ సేవలో ఆమె మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నా అంటూ పెమా ఖండూ చెప్పుకొచ్చారు. ◘

# సేవాస్ఫూర్తి సత్యసాయి



అవతార ఆగమనం ఆయన జీవితం. లక్షలాది మందిని ఆయన కమల పాదాలకు తీసుకువచ్చి దైవిక ప్రేమ ఆనందాన్ని రుచి చూసేలా చేసి, వారి జీవితాలను మార్చే లక్ష్యం. 1947లో ఆయన తన సోదరుడు శ్రీ శేషమరాజుకు రాసిన ఒక లేఖలో, శ్రీ సత్యసాయి బాబా తాను వచ్చిన గొప్ప ఉద్దేశ్యాన్ని స్పష్టంగా ప్రకటించారు. సమస్త మానవాళిని పెంపొందించడం వారందరికీ ఆనందం నిండిన జీవితాలను అందించడం. సరళ మార్గం నుండి తప్పిపోయిన వారందరినీ మళ్ళీ మంచితనంలోకి నడిపించి వారిని రక్షించడం. పేదల బాధలను తొలగించి, వారికి లేనిది వారికి అందించడం నాకు చాలా ఇష్టమైన పని. నన్ను పూజించే ఆరాధించే వారందరినీ నేను రక్షిస్తాను కాబట్టి నేను గర్వపడటానికి ఒక కారణం ఉంది. ఆ యుగపు లేఖ రాసినప్పటి నుండి గడిచిన దశాబ్దాలు ఆయన దార్శనికత ఎంత గొప్పగా రూపుదిద్దుకుందో తెలియజేస్తున్నాయి. ఉచితంగా తృతీయ స్థాయి వైద్య సంరక్షణ అందించే ప్రపంచ స్థాయి. సూపర్- స్పెషాలిటీ ఆసుపత్రులు, విలువలతో కూడిన విద్యను అందించే పాఠశాలలు కళాశాలలు, భారీ తాగునీటి పరఫరా ప్రాజెక్టులు ఆయన చేపట్టిన అనేక ఇతర సేవా ప్రాజెక్టులు ఆయన నిస్వార్థ ప్రేమ మానవత్వం పట్ల ఆయన సందేశాన్ని వ్యాప్తి చేయడానికి ప్రేమ, సోదరభావాన్ని పెంపొందించడానికి అవిశ్రాంత ప్రయత్నాలు ప్రపంచ వ్యాప్తంగా ముఖ్యమైనవి. శ్రీ సత్యసాయి కేంద్రాలు మానవ విలువలలో విద్య కార్యక్రమాల ద్వారా, ప్రపంచవ్యాప్తంగా వేలాది మంది ఆయన సూత్రాలను ఆచరణలో పెట్టడం ద్వారా నారాయణ సేవ (పేదలకు ఆహారం ఇవ్వడం) ఉచిత వైద్య శిబిరాలు వంటి సేవా కార్యక్రమాలలో పాల్గొనడ ద్వారా తమ జీవితాలను పవిత్రం చేసుకున్నారు. నిజంగా సత్యసాయి అవతారం మానవజాతి చరిత్రలో ఒక స్వర్ణ యుగానికి నాంది పలికింది. ◘

# చిలగడదుంప పిజ్జా!

అస్తమానూ పిజ్జా, బర్గర్ అంటూ జంక్ అడిగే అల్లరి పిడుగులకు ఇంట్లోనహఅహ పిజ్జా చేసి పెట్టండి. ఎంచక్కా ఎంజాయ్ చేస్తారు, మళ్లీ మళ్ల చేయమని అడుగుతారు! **కావాల్సినవి:** చిలగడదుంపలు 2, మొక్కజొ గింజలు పావుకప్పు, జొన్నపిండి లేదేవ ఏదైనా పిండి పావుకప్పు, మిరియాల పొడి, కొత్తిమీర కొద్దిగా, చీజ్ 4 చెంచాలు, తగినంత, చిల్లి ఫ్లేక్స్ కొద్దిగా. **తయారీ:** చిలగడదుంపలను చెక్కు తీసి అందులో జొన్నపిండి, మిరిరల పొలపొడి, కొద్దిగా నీళ్లు పోసుకుని కాస్త గట్ మిశ్రమంలా కలపాలి. తరవాత ఒక పాన్ పెట్టి వేడయ్యాక నూనాక కలిపిపెట్టిన మిశ్రమాన్ని పి జరకరక లేదా నచ్చిన ఆకారంలో వేసి రెండు నిమా ఉడకనివ్వాలి. చిన్నారి పొట్టకోసం ఇంకోవైపు తిప్పుకొని, పైన ఉడికించిన మొక్కజొన్న గింజలు, చీజ్, చిల్లి పట్టి, కొత్తిమీర వేసి మూత పెట్టి, చీజ్ కరఠి సన్నని సెగపై ఉడికించాలి. అంతే, శరీరానికి కావాల్సిన పోకరలఅ ఆరోగ్యకరమైన పిజ్జా సిద్ధమై పోతుంది. ◘



ఆరోగ్య భాగ్యం


# తుమ్మి ఆకు ప్రయోజనం



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి


ఇది పొడి బహిరంగ ఇసుక నేలలో, బంజారు భూముల్లో చెరువులు, పొలం గట్ల మీద, రోడ్డు కిరువైపులా ఎక్కడైనా పెరిగే వార్షిక మొక్క లేదా పొదలు చెప్పవచ్చు. ఆహారానికి సువాసనను అందించడానికి ఆహారంలో ఉపయోగించే ఒక ఆకుకూర లేదా అడవి కలుపుమొక్క అని చెప్పవచ్చు. ప్రకృతి సిద్ధంగా పెరిగే తుమ్మి మొక్క ఎక్కువగా భారతదేశంలో, ఫిలిప్పైన్స్‌లో, చైనా, మారిషస్, జావా దేశాల్లో పెరుగుతుంది. ఇది వర్షాకాలంలో ఎక్కువగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పెరగుతుంది. ఈ మొక్క రెండు రకాలుగా లభ్యమవుతుంది. 1. పెద్దతుమ్మి మొక్క, 2. చిన్న తుమ్మి మొక్క ఇది 30 సెం.మీ ఎత్తు వరకు పెరిగే మొక్క. దీని కాండం నాల్గు పలకలుగా ఉండి దానికి సన్నని నూగు ఉంటుంది. దీని ఆకులు సన్నగా, కోసుగా, పొడవుగా ఉండి ఘాటైన వాసన కల్గి ఉంటాయి. కాండానికి ఇరువైపులా ఎదురెదురుగా ఆకులుంటాయి. దీని వేర్లు చాలా ఇరుకైనవి. కొమ్మల చివర్లో గుత్తులుగా తెల్లని పువ్వులు పూస్తాయి. ఈ తుమ్మిపూలని స్నీజ్ ఫ్లవర్స్ అంటారు. లేక ల్యూకస్ జిలానికా అని అంటారు. సహజ సిద్ధంగా పెరిగే ఈ పువ్వులు సౌందర్యానికి ప్రతీకనే కాకుండా శివుడిని పూజించడానికి ఉపయోగిస్తారు. ఇవి బంతిపువ్వు రేకు అంత పరిమాణంలో ఉండి తెల్లగా మనిషి పాదాల ఆకారంలో ఉంటాయి. తుమ్మిపండ్లు 2.5 మి.మీ పొడవుతో గోధుమ రంగులో ఉండి, వీటిలో నునుపుగా, దీర్ఘచతురస్రాకారంలో ఉండే గింజలుంటాయి. పండు యొక్క బైటి భాగం గుండ్రంగా, లోపలిభాగం కోణీయంగా ఉంటుంది. తుమ్మిమొక్కలో ఎన్నో ఔషధగుణాలున్నాయి కాబట్టి వినాయక చవితి పండుగనాడు తుమ్మికూరని సంప్రదదాయ బద్దంగా వండే ఆచారం చాలా ప్రాంతాల్లో ఉందనే చెప్పాలి. ఈ అద్భుతమైన కూరమొక్క యొక్క శాస్త్రీయనామం లీకస్ ఆస్పెరా ఇది లామినేసియే కుటుంబానికి చెందినది. దీన్నే లూంయకాస్పె సెఫలోట్స్ అని అంటారు. ఇది ల్యూకాస్ జాతికి చెందిన మొక్క దీన్ని తెలుగులో-పెద్ద తులసి, తుమ్మి, మరాఠిలో-తుబారి, తుబ, గుజారతీలో-కుబో, కన్నడంలో-తుంబే, నరతాక్, షుపా. తుంబేగిడ, సంస్కృతంలో - ద్రోణఛత్ర, ద్రోణపుష్పి, ద్రోణకురంభక, గుమ, చిత్రపత్రిక, కౌండిన్య, కుటుంబ. ఒక పడవ ఆకారపు పుష్పాలు. హిందీలో-గోమా, మదుపటి చోటా కల్కుస, తమిళంలో తుంబై తుంబరి. మలయాళంలో-తుబ అని వివిధ పేర్లతో వ్యవహరిస్తారు. **పోషక విలువలు :** 100గ్రా. తుమ్మిమొక్కలోని పోష విలువలు. తేమ: 11.8నగ్రా, కార్బోహైడ్రేట్స్: 57.3గ్రా. క్రొవ్వులు: 0.5గ్రా. ప్రోటీన్స్: 22గ్రా. ఫైబర్: 5.3 గ్రా. మినరల్స్: 3.1 మి.గ్రా. ఐరన్: 7.6 మి.గ్రా. కాల్షియం: 0.28 మి.గ్రా. కేలరీలు: 321, నికోటినిక్ ఆసిడ్ : 1.5 మి.గ్రా. కెరోటిన్: 11.9 ఐయు, ఫాస్పరస్ : 0.39 మిగ్రా. విటమిన్ బి. : 0.42 ఐయు .◘

# నాగ చైతన్య, ఫస్ట్ లుక్



యువ సామ్రాట్ నాగ చైతన్య నెవర్ బిఫోర్ మిథికల్ థ్రిల్లర్ NC24 తో థ్రిల్ చేయబోతున్నారు. ఈ చిత్రానికి విరూపాక్షతో సంచలన విజయాన్ని అందుకున్న కార్తీక్ దండు దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర LLP (SVCC), సుకుమార్ రైటింగ్స్ ప్రతిష్టాత్మక బ్యానర్లపై BVSN ప్రసాద్, సుకుమార్ భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తు న్నారు. లాపతా లేడీస్ ఫేమ్ స్పర్ష్ శ్రీవాస్తవ కీలక పాత్ర పోషిస్తున్నారు. సినిమా మేకర్స్ తాజాగా విడుదల చేసిన స్ట్రైకింగ్ ఇమర్సివ్ BTS మేకింగ్ వీడియో సినిమా భారీ స్కేల్, విజన్, అంబి షన్‌ను చూపించింది. విడుదలైన వెంటనే ఈ గ్లిమ్స్ ఇంటర్నెట్‌లో హాట్ టాపిక్‌గా మారింది. సినిమా కోసం జరుగుతున్న కృషి, క్రియేటివ్ వర్క్ అద్భుతంగా కనిపిస్తోంది. ప్రొడక్షన్ డిజైనర్ శ్రీ నాగేంద్ర కుమార్ తంగాల ఎకరాల విస్తీర్ణంలో వందలాది టెక్నీషియన్స్ కష్టపడి నిర్మించిన భారీ సెట్ విజువల్ ఎక్స్‌లెన్స్‌ను ప్రతిబింబిస్తోంది.

# ఏలియన్ వలలో తమన్నా



ఔతనదైన గ్లామ్, డ్యాన్స్ మూవ్స్‌తో కుర్రకారు గుండెల్లో గుబులు పుట్టించే అందాల భామ తమన్నా ఇప్పుడు ఏలియన్ చేతికి చిక్కింది.
తనదైన గ్లామ్, డ్యాన్స్ మూవ్స్‌తో కుర్రకారు గుండెల్లో గుబులు పుట్టించే అందాల భామ తమన్నా ఇప్పుడు ఏలియన్ చేతికి చిక్కింది.

ఇప్పుడు ఏలియన్ వల నుంచి విడిపిం చడం ఎలా?.. ఇదిగో ఇక్కడ తమన్నా ఫ్యాషన్ సెన్స్ చూశాక, యూత్ ఫీలింగ్ ఇది. ప్రయోగాలు చేయనిదే కొత్తదనం సాధ్యపడదు. ఫ్యాషన్ ప్రపంచంలో సృజనాత్మకతకు అంతూ దరీ లేదనడానికి ఇది ఒక చక్కని ఉదాహరణ. తాజాగా తమన్నా ఎంపిక చేసుకున్న ఆల్ బ్లాక్ డిజైనర్ డ్రెస్ చూడగానే, ఎవరు ఈ ఏలియన్ సుందరి? అనే సందేహం కూడా కలుగు తుంది. ఇతర గ్రహం నుంచి ఈ భూమ్మిదికి వచ్చిందా? అంటూ మాట్లాడుకునేంత ట్రిక్కీగా కనిపిస్తోంది.! పండోరా గ్రహం మీద దిగిన ఏలియన్ కన్యలాగా కూడా కనిపిస్తోంది! అంటూ అభిమానులు కామెంట్ చేస్తున్నారు. మొత్తానికి తమన్నా ప్రయోగం సూపర్‌హిట్ అయింది. ప్రస్తుతం ఈ యూనిక్ లుక్ ఇంటర్నెట్ తుఫాన్ లా దూసుకెళుతోంది. తమన్నా కెరీర్ మ్యాటర్ కి వస్తే, అటు ఉత్తరాది సహా దక్షిణాది సినిమాలతో కెరీర్ రన్ కొనసాగిస్తోంది. ప్రస్తుతం నాలుగు సినిమాలతో మిల్కీ వైట్ బ్యూటీ తమన్నా బిజీ బిజీగా ఉంది. అజయ్ దేవగన్ సరసన రేంజర్ అనే చిత్రంలో నటిస్తోంది. రోమియో, వివాన్ అనే చిత్రాలతోను బిజీగా ఉంది. రోహిత్ శెట్టి దర్శకత్వం వహిస్తున్న యాక్షన్ డ్రామాలోను


# తెర

# 'రాజా సాబ్' నుంచి ఫస్ట్ సాంగ్



స్టార్ ప్రభాస్, టాలెంటెడ్ డైరెక్టర్ మారుతి, ప్రెస్టీజియస్ ప్రొడక్షన్ హౌస్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ కాంబినేషన్ లో రూపొందుతున్న క్రేజీ మూవీ "రాజా సాబ్" నుంచి ఫస్ట్ సాంగ్ అప్డేట్ వచ్చేసింది. ఈ పాటను ఈ నెల 23న రిలీజ్ చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు. "రాజా సాబ్" ఫస్ట్ సాంగ్ అనౌన్స్ మెంట్ పోస్టర్ లో ప్రభాస్ స్టైలిష్ గా, వింటేజ్ లుక్ లో కనిపిస్తున్నారు. మ్యూజిక్ సెన్సేషన్ తమన్ ఈ సినిమా కోసం క్రేజీ సాంగ్స్ కంపోజ్ చేశారు. రెట్టింపు చేసేందుకు జనవరి 9న "రాజా సాబ్" సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. హారర్ కామెడీ జానర్‌లో ఎవర్ గ్రీన్ మూవీగా నిలిచిపోయేలా "రాజా సాబ్" ను తెరకెక్కిస్తున్నారు దర్శకుడు మారుతి. ఈ సినిమాను భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్ తో అన్ కాంప్రమైజ్డ్‌గా నిర్మిస్తున్నారు నిర్మాత టీజీ విశ్వప్రసాద్. ఇటీవల రిలీజ్ చేసిన "రాజా సాబ్" ట్రైలర్ హ్యూజ్ రెస్పాన్స్ దక్కించుకుంది.

# 'ఆంధ్ర కింగ్' అందమైన ప్రేమకథ



**కాంత సినిమాకి, మీ పర్ఫార్మెన్స్ కి అద్భుత మైన రెస్పాన్స్ వచ్చింది.. ఎలా అనిపించింది?**

చాలా ఆనందంగా అనిపించింది. ఆంధ్ర కింగ్‌లో మీ క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది? ఆంధ్ర కింగ్ లో నేను మహాలక్ష్మి క్యారెక్టర్ లో కనిపిస్తాను. తను కాలేజ్ గోయింగ్ గర్ల్. సాగర్ తో ప్రేమలో ఉంటుంది.

**మహేష్ గారు ఈ కథ చెప్తున్నప్పుడు మీకు నచ్చిన ఎలిమెంట్స్ ఏమిటి?**

అభిమానం అనేది డివైన్ ఎమోషన్. నేను నార్త్ నుంచి సౌత్ కొచ్చినప్పుడు ఇక్కడ అభిమానుల అభిమానం చూసిన తర్వాత ఒక స్టార్‌ని ఇంత గొప్పగా ఆరాధిస్తారో ప్రేమిస్తారో ప్రత్యక్షంగా చూశాను.

**మైత్రి మూవీ మేకర్స్ తో వర్క్ చేయడం ఎలా అనిపించింది?**

రవిగారు నవీన్‌గారు నేను కలిసిన ఫస్ట్ ప్రొడ్యూసర్స్. వాళ్లతో వర్క్ చేయాలని ఎప్పటినుంచో ఉంది. ఈ సినిమాతో వారితో కలిసి పనిచేయడం చాలా ఆనందానిచింది.

**మీరు చేసిన రెండు సినిమాలకే చాలా మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ వచ్చింది.. ఎలా అనిపిస్తుంది?**

ఇది ఒక అదృష్టంగా భావిస్తున్నాను. అందరికి ఇలాంటి సపోర్టు ఉండదు. అందరూ కూడా తమ అమ్మాయిగా అభిమానాన్ని చూపించారు. ఇలాంటి అభిమానం గౌరవం ప్రేమ మరింత పొందాలని కోరుకుంటున్నాను. ఈ నెల 23న రెబల్ స్టార్ ప్రభాస్ "రాజా సాబ్" సినిమా నుంచి ఫస్ట్ సాంగ్ రిలీజ్, జనవరి 9న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వస్తున్న మూవీ.

# '12ఎ రైల్వే కాలనీ' డిఫరెంట్



**నరేష్ గారు 12ఎ రైల్వే కాలనీ కోసం ఎంత ఎక్సయిటెడ్ గా ఉన్నారు ?**

ఇది నాకు 63వ రిలీజ్. ప్రతి సినిమాకి టెన్షన్ ఉంటుంది. ఎక్సైట్మెంట్ ఉంటుంది. ఈసారి చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నాం. చాలా మంచి టీం తో పనిచేశాం. టుమారో ఈజ్ మై డే అనే పాజిటివ్ ఫీలింగ్ ఉంది.

**ఈ కథలో మీకు నచ్చిన ఎలిమెంట్ ఏంటి?**

ఒక కొత్త జానర్ చేద్దామని ఉద్దేశంతో ఉన్నాను. ఇప్పటివరకూ సస్పెన్స్ థ్రిల్లర్ చేయలేదు. ఇందులో పారానార్మల్ టింజ్ చాలా బాగుంటుంది. యదార్థంగా జరిగిన సంఘటన ఆధారంగా తీసిన సినిమా ఇది. అనిల్ కథ చెప్పినప్పుడు ఇంటర్వ్యాల్లో షాక్ అయ్యాను. సెకండ్ హాఫ్ ఎలా ఉండబోతుందో అనిపించింది. మహారాజా సినిమా తీసుకుంటే అందులో స్క్రీన్ ప్లే చాలా డిఫరెంట్ గా ఉంటుంది. ఎక్కడో మొదలైన సీన్ కి చివర్లో కనెక్షన్ ఉంటుంది. అలాగే ఈ సినిమాలో ఒక మూడు నాలుగు కథలు సమాంతరంగా జరుగుతుంటాయి. చాలా మైండ్ గేమ్ ఉంటుంది.

**హీరోయిన్ కామాక్షి గురించి?**

కామాక్షి గారి నాన్నగారు మా నాన్నగారి దగ్గర వర్క్ చేశారు. తను ఇంటర్ చదువుతున్న ఇంటర్ చదివేటప్పుడు నా సినిమాల షూటింగ్ కి వచ్చి వారు. ఇంతకుముందు నా మారేడుమిల్లి సినిమాలో చేసింది. నరేష్ గారు మీరు డైరెక్షన్ చేస్తారని మేము ఎప్పటినుంచో వింటున్నాం? నాకు డైరెక్షన్ చేయాలని ఎప్పటినుంచో ఉంది. కానీ దానికి చాలా సమయం కావాలి. ఒక సినిమా డైరెక్షన్ చేస్తాను.



కోలీవుడ్‌లో రీసెంట్‌గా 'జో' అంటూ బ్లాక్ బస్టర్ హిట్‌ను అందించిన నిర్మాణ సంస్థ విజన్ సినిమా హౌస్. ఈ సంస్థ నుంచి తదుపరి ప్రాజెక్ట్ ప్రొడక్షన్ నెంబర్ 3ని ప్రారంభించారు. తెలుగుతమిళ్ అంటూ ద్విభాషా చిత్రంగా రూపు దిద్దుకుంటోంది. 'కోజిపన్నై చెల్లదురై'. 'కానా కానమ్ కాలంగల్' వంటి వాటిలో అద్భుతమైన నటనను కనబర్చి అందరినీ

# తెలుగు తమిళ ద్విభాషా చిత్రం

ఆకట్టుకున్న ఏగన్, 'కోర్ట్' చిత్రంతో అందరినీ ఆకట్టుకున్న శ్రీదేవీ, 'మిన్నల్ మురళి' ఫేమ్ ఫెమినా జార్జ్ ఈ చిత్రంలో ప్రముఖ పాత్రల్ని పోషించనున్నారు. ఈ చిత్రం గురించి మేకర్స్ ఈరోజు అఫీషియల్ గా అనౌన్స్ చేశారు. ఈ ప్రాజెక్ట్‌కు రీసెంట్ సెన్సేషన్ విజయ్ బుల్గానిన్ సంగీతాన్ని అందిస్తున్నారు. 'బేబీ', 'కోర్ట్' అంటూ వరుసగా బ్లాక్ బస్టర్, చార్ట్ బస్టర్ మ్యూజిక్‌ను ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇక ఇప్పుడు ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కు మ్యూజిక్ ఇవ్వనున్నారు. 'ఆహా కళ్యాణం' దర్శకత్వం వహించిన యువరాజ్ చిన్నసామి ఈ చిత్రానికి దర్శకత్వం వహించనున్నారు. 'జో' విజయం తర్వాత విజన్ సినిమా హౌస్ మంచి సబ్జెక్ట్, కంటెంట్ ఓరియెంటెడ్ చిత్రాల్ని అందించాలనే ఉద్దేశంతో ముందుకు సాగుతుంది. ఈ క్రమంలోనే నిర్మాతలు డా. డి. అరుళనందు, మాథ్యూయో అరుళనందు క్వాలిటీ కోసం ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మించేందుకు సిద్దంగా ఉన్నారు. త్వరలోనే సినిమాకు సంబంధించిన ఇతర వివరాల్ని ప్రకటించనున్నారు.

# నేడే సౌతాఫ్రికాతో కీలక పోరు






## రిషబ్ కెప్టెన్సీలో ఆరుగురు స్పెషలిస్టులు

### చావోరేవో తేల్చుకోనున్న టీమిండియా

**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికాతో టెస్టు సిరీస్‌లో చావోరేవో తేల్చుకునేందుకు టీమిండియా సిద్ధమైంది. సిరీస్‌లో 0-1 తేడాతో వెనుకబడిన భారత జట్టు గౌహతిలోని బర్సపారా క్రికెట్ స్టేడియంలో రెండో మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్ టీమిండియాకు డూ ఆర్ డై మ్యాచ్ అవుతుంది. సిరీస్‌ను కాపాడుకోవాలంటే ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ మ్యాచ్ గెలవాల్సిందే. ఈ నెల 22 నుండి మొదలయ్యే ఈ రెంటో టెస్టు మ్యాచ్‌ల్లో విజయం సాధించి సిరీస్‌ను 1-1తో సమం చేయాలని రిషబ్ పంత్ కెప్టెన్సీలోని టీమిండియా పట్టుదలతో ఉంది. ఇక భారత్ దక్షిణాఫ్రికా జట్ల మధ్య జరిగే ఈ రెండో టెస్టు ప్రత్యేకంగా నిలవనుంది. ఈశాన్య ప్రాంతంలో సూర్యోదయం త్వరగా ఉండటంతో ఆట ప్రారంభ సమయం, విరామాలు మారనున్నాయి. ఉదయం 9 గంటలకే తొలి బంతి పడనుంది. చలికాలంలో సూర్యకాంతి త్వరగా తగ్గిపోవడంతో రోజుకు 90 ఓవర్లు పూర్తి చేయడానికి బిసిసిఐ ఈ మార్పులు చేసింది. ఇది భారత టెస్టు క్రికెట్‌లో ఇలాంటి షెడ్యూల్‌తో మ్యాచ్ జరగడం కూడా మొదటిసారి. కాగా ఈ సిరీస్‌లో కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మెడ నొప్పి కారణంగా దీనికి దూరంగా ఉన్నాడు. శుభ్‌మన్ స్థానంలో రిషబ్ పంత్‌ను తాత్కాలిక కెప్టెన్‌గా భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) నియమించింది. అయితే తుది జట్టులో గిల్ స్థానాన్ని ఎవరు భర్తీ చేస్తారన్నది మాత్రం ప్రశ్నార్థ కంగా మిగిలింది. మరోపక్క ప్లేయింగ్ ఎలెవన్‌ను ఎంపిక చేయడంలో గౌతమ్ గంభీర్ నేతృత్వంలోని జట్టు మేనేజ్‌మెంట్‌కు కొన్ని ముఖ్యమైన సవాళ్లు ఎదురవుతున్నాయి. శుభ్‌మన్ గిల్ నాలుగో స్థానంలో సాయి సుదర్శన్ లేదా నితీష్ కుమార్‌లలో ఒకరికి అవకాశం దక్కవచ్చు. అదనపు స్పిన్నర్ అక్షర్ పటేల్‌ను బెంచ్‌కే పరిమితం చేసే అవకాశం ఉంది. మ్యాచ్‌కు ముందు జరిగిన నెట్ ప్రాక్టీస్‌లో కేఎల్ రాహుల్, యశస్వి జైస్వాల్, సాయి సుదర్శన్ మాత్రమే పాల్గొన్నారు. గిల్ తన ఫిట్‌నెస్‌ను నిరూపించుకుని టెస్ట్‌లో ఆడాలనుకున్న ప్పటికీ, జట్టు యాజమాన్యం అతని భవి ష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఎటువంటి రిస్క్ తీసుకోవ డానికి సిద్ధంగా లేదు. ఈ మ్యాచ్‌లో ఆరుగురు స్పెషలిస్టు బ్యాటర్లు, ఇద్దరు సీమర్లు, ముగ్గురు స్పిన్నర్లతో టీమిండియా బరిలోకి దిగబోతోంది. గువహాటిలో గెలవాలంటే ఇదే సరైన కాంబినేషన్‌గా భావిస్తోంది. దీంతో ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్‌ను తప్పించే అవకాశాలు ఉన్నాయి. బ్యాటింగ్, బౌలింగ్‌లో వైవిధ్యం కోసం అతడిపై వేటు పడనుంది.

## డెఫ్లింపిక్స్‌లో దీక్షకు మరో స్వర్ణం



**న్యూఢిల్లీ:** డెఫ్లింపిక్స్‌లో దీక్షా డాగర్ వరుసగా రెండో స్వర్ణం గెలుచుకుంది. జపాన్‌లోని టోక్యోలో జరిగిన 25వ సమ్మర్ డెఫ్లింపిక్స్‌లో భారత గోల్ఫ్ క్రీడాకారిణి దీక్ష డాగర్ తన బంగారు పతకాన్ని కాపాడుకోవడం ద్వారా చరిత్ర సృష్టించింది. టోక్యోలోని పార్-72 వాకాసు గోల్ఫ్ లింక్స్‌లో దీక్ష 68, 65, 72 రౌండ్లు సాధించి మహిళల వ్యక్తిగత స్ట్రోక్‌ప్లే పోటీలో 14 స్ట్రోక్ తేడాతో పోడియంను అగ్రస్థానంలో నిలిపింది. 2021 డెఫ్లింపిక్స్‌లో స్వర్ణం మరియు 2017 ఎడిషన్ గేమ్స్‌లో రజతం గెలుచుకున్న దీక్ష, మూడు రోజుల మొత్తం 11అండర్ 205 పాయింట్లను నమోదు చేసింది. ఫ్రాన్స్‌కు చెందిన మార్గాక్స్ రెజో మొత్తం మూడు ఓవర్లలో 219 పాయింట్లతో రెండో స్థానంలోను, కెనడాకు చెందిన ఎరికా డాన్ రివార్డ్ ఐదు ఓవర్లలో 221 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచింది. 24 ఏళ్ల దీక్ష, ప్రపంచవ్యాప్తంగా డెఫ్లింపిక్స్, ఒలింపిక్ క్రీడలలో దేశానికి ప్రాతినిధ్యం వహించిన క్రీడాకారిణి. ఆమె టోక్యో 2020 మరియు పారిస్ 2024 ఒలింపిక్స్‌లో భారతదేశం తరపున ప్రాతినిధ్యం వహించింది. ఆమె స్వదేశీయులు హర్ష్ సింగ్, మూడు రోజుల పాటు 22 ఓవర్ల 238 స్కోరుతో, సోలో 12వ స్థానంలో, విభు త్యాగి 24ఓవర్ల 240 స్కోరుతో 14వ స్థానంలో నిలిచింది.

### మహిళల కబడ్డీ ప్రపంచ కప్..

## సెమీఫైనల్‌కు భారత్

### జర్మనీ 63-22 తేడాతో ఓటమి



**న్యూఢిల్లీ:** మహిళల కబడ్డీ ప్రపంచ కప్-2025లో జర్మనీని ఓడించి భారత్ పూల్ ఎ లో అగ్రస్థానంలో నిలిచింది. ఢాకాలోని షహీద్ సుహ్రావర్దీ ఇండోర్ స్టేడియంలో జరిగిన చివరి పూల్ ఎ మ్యాచ్‌లో జర్మనీపై 63-22 తేడాతో ఘన విజయం సాధించిన తర్వాత భారత్ మహిళల కబడ్డీ ప్రపంచ కప్ సెమీఫైనల్‌కు చేరుకుంది. డిఫెండింగ్ ఛాంపియన్లుగా మూడు ఔటింగ్‌లలో మూడు విజయాలు, +143 పాయింట్ల తేడాతో గ్రూప్ దశను పూర్తి చేసింది. థాయిలాండ్ (65-20), ఉగాండా (72-15) పై సమగ్ర విజయాల తర్వాత, భారత్ జర్మనీపై మరో దృఢమైన ప్రదర్శనను కనబరిచింది. హాఫ్ టైం ముగిసే సమయానికి 329 ఆధిక్యంలో ఉంది. జర్మనీ రక్షణాత్మక లోపాలను సద్వినియోగం చేసుకుని రైడింగ్ యూనిట్ 12 బోనస్ పాయింట్లు సాధించి 48 విజయవంతమైన రైడ్‌లను పూర్తి చేసింది. నిధి శర్మ 15 రైడ్ పాయింట్లతో అత్యుత్తమంగా నిలిచింది, కెప్టెన్ రీతు నేగి సూపర్ రైడ్‌తో సహా 10 పాయింట్లను అందించింది. 25 టాకిల్ పాయింట్లను నమోదు చేసింది. మోహిత్ రాణి ఎనిమిది టాకిల్ పాయింట్లు అందించాడు మరియు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయింది. పూల్ ఎ ముగిసిన తరువాత, భారత్ తొమ్మిది పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది, బంగ్లాదేశ్, థాయిలాండ్, ఉగాండా, జర్మనీ కంటే ముందుంది..

### ఆసియా కప్ రైజింగ్ స్టార్స్‌లో..

## బంగ్లాదేశ్ 194 రన్స్ భారీ స్కోర్

### ఆట ముగిసేసరికి 53తో టీమిండియా




**న్యూఢిల్లీ:** ఎసిసి మెన్స్ ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ టోర్నీ-2025లో టీమిండితో జరుగుతున్న మ్యాచ్‌లో బంగ్లాదేశ్ భారీ స్కోర్ చేసింది. దోహా వేదికగా శుక్రవారం తొలి సెమీ ఫైనల్ టాస్ గెలిచిన భారత్ బంగ్లాదేశ్‌ను బ్యాటింగ్‌కు అహ్వానించింది. ఓపెనర్ హాబిబుర్ రెహ్మాన్ సోహాన్ (65), ఆఖర్లో మెహ్రాబ్ (48 నాటౌట్) చెలరేగడంతో బంగ్లాదేశ్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లు నష్టానికి 194 పరుగుల భారీ స్కోర్ చేసింది. బంగ్లా ఇన్నింగ్స్‌ల జిషన్ అలమ్ (14 బంతుల్లో 26, 2 ఫోర్లు, 2 సిక్సర్లు), జవాద్ అబ్రార్ (13), యాసిర్ అలీ (9 బంతుల్లో 17 నాటౌట్, 2 ఫోర్లు, సిక్స్) ఓ మోస్తరు ఇన్నింగ్స్ ఆడారు. ఆ జట్టు కెప్టెన్ అక్బర్ అలీ 9 పరుగులు, మహిదుల్ ఇస్లాం ఒక పరుగు చేయగా, అబూ హైదర్ డకౌటయ్యాడు. భారత్ బౌలర్లలో విజయకుమార్ వైశాక్ (4-0-51-0) భారీ పరుగులు సమర్పించుకోగా, గుర్‌జప్నీత్ సింగ్ (4-0-39-2), హర్ష దూబే (4-0-22-1), సుయాశ్ శర్మ (4-0-17-1) అద్భుతంగా బౌలింగ్ చేశారు. రమన్‌దీప్ సింగ్ (2-0-29-1), నమన్ ధిర్ (2-0-33-1) పర్వాలేదనిపించాడు. అనంతరం భారీ లక్ష్య ఛేదనలో భారత్ ఓపెనర్లు చెలరేగిపోయారు. ముఖ్యంగా వైభవ్ సూర్యవంశీ (38 నాటౌట్), మరో ఓపెనర్ ప్రియాంశ్ ఆర్య (15 నాటౌట్)తో భారీ షాట్లు ఆడుతున్నారు. ఫలితంగా ఆట ముగిసే సమయానికి భారత్ 3.3 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 53 పరుగులు చేసింది.

### ఇండియన్ ఓపెన్ స్క్వాష్..

## సెమీఫైనల్‌కు అనాహత్, జోష్నా





**న్యూఢిల్లీ:** ఇండియన్ ఓపెన్ స్క్వాష్‌లో అనాహత్ సింగ్, జోష్నా చిన్నప్ప సెమీఫైనల్‌కు చేరుకున్నారు. పిఎస్ఎ కాంస్య టోర్నమెంట్ అయిన డాలీ కాలేజ్ ఎస్సార్ఎఫ్ఐ ఇండియన్ ఓపెన్ మహిళల డ్రాలో భారత్ రెండు సెమీఫైనల్ బెర్తులను కైవసం చేసుకుంది. అనాహత్, జోష్నా అద్భుతమైన క్వార్టర్ ఫైనల్ విజయాలు నమోదు చేశారు. టాప్ సీడ్ అనహాత్, జర్మన్ ఎనిమిదో సీడ్ కాటెరినా ట్రెకోవాను 11-5, 11-1, 11-4 తేడాతో ఓడించింది. ఈ టీనేజర్ ట్రెకోవాను ప్రారంభం నుండే పోటీని నియంత్రించింది. రెండవ ఆటలో అనహాత్ తన ప్రత్యర్థికి ఒక పాయింట్ మాత్రమే ఇచ్చింది. చివరి దశల వరకు పూర్తి ఆధిపత్యాన్ని కొనసాగించి సెమీఫైనల్‌కు చేరుకుంది. అనుభవజ్ఞురాలైన జోష్నా చిన్నప్ప కూడా 11-4, 11-6, 11-3 తేడాతో స్పెయిన్‌కు చెందిన సోఫియా మాటియోస్‌ను ఓడించి ముందుకు సాగింది. మొదటి గేమ్‌లో ముందుకు సాగి, రెండవ గేమ్‌లో మాటియోస్ నుండి వచ్చిన చిన్న సవాలును ఎదుర్కొని జోష్నా మ్యాచ్‌ను సమర్థవంతంగా ముగించింది. ఇక పురుషుల డ్రాలో భారత్‌కు చెందిన రమిత్ టాండన్ టాప్ సీడ్ యూసఫ్ సోలిమాన్ చేతిలో ఓటమి పాలయ్యాడు. తొలి గేమ్‌లో ఓడిపోయిన తర్వాత టాండన్ కోలుకుని తరువాతి రెండు గేమ్‌లను 2-1తో ఆధిక్యంలోకి తీసుకెళ్లాడు. అయితే, నాల్గవ గేమ్‌లో సోలిమాన్ తిరిగి ఊపందుకుని పోటీని 11-5తో ముగించాడు. చివరి దశల్లో ఈజిప్ట్ ప్లేయర్ 11-5, 9-11, 3-11, 11-3, 11-5 తేడాతో విజయం సాధించి సెమీఫైనల్లో చోటు దక్కించుకున్నాడు.

# వారాంతంలో తప్పని నష్టాలు

## సెన్సెక్స్, నిఫ్టీల్లో అమ్మకాల వెల్లువ

వాణిజ్యం



**ముంబయి, నవంబరు 21:** భారత స్టాక్ మార్కెట్లలో రెండు రోజుల లాభాల తర్వాత మదుపరులు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతో దాదాపు అన్ని రంగాల్లో అమ్మకాల ఒత్తిడి స్పష్టంగా కనిపించింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి, సెన్సెక్స్ 400.76 పాయింట్లు క్షీణించి 85,231.92 వద్ద స్థిరపడింది. నిఫ్టీ కూడా 124 పాయింట్లు నష్టపోయి 26,068.15 వద్ద ముగిసింది. అమెరికాలో వ్యవసాయేతర కార్మికడేటా బలంగా ఉండటంతో డిసెంబర్‌లో వడ్డీ రేట్ల కోతపై ఆశలు సన్నగిల్లడం ఆసియా మార్కెట్లపై ప్రభావం చూపింది. రూపాయి బలహీనపడటం, మ్యానుఫ్యాక్చరింగ్ పీఎంఐ గణాంకాలు నిరాశపరచడం కూడా నష్టాలకు కారణమయ్యాయి. రంగాల వారీగా చూస్తే, నిఫ్టీ మెటల్ సూచీ 2.34 శాతం పడిపోయింది. పీఎస్‌యూ బ్యాంక్, రియాల్టీ రంగాలు కూడా 1.43 శాతం, 1.86 శాతం చొప్పున నష్టపోయాయి. అయితే, ఒక్క ఎఫ్ఎంసీజీ రంగం మాత్రమే 0.14 శాతం స్వల్ప లాభంతో గ్రీన్ జోన్‌లో ముగిసింది. బ్రాడర్ మార్కెట్‌లో మిడ్ క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు కూడా 1 శాతానికి పైగా నష్టపోయాయి. ప్రధాన షేర్లలో మారుతీ సుజుకీ, టాటా మోటార్స్, ఎం అండ్ ఎం లాభపడగా టాటా స్టీల్, హెచ్‌సీఎల్‌టెక్, బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్ భారీగా నష్టపోయాయి. మార్కెట్ నిపుణుల విశ్లేషణ ప్రకారం, నిఫ్టీకి 26,000 25,900 స్థాయిల వద్ద బలమైన మద్దతు లభిస్తోంది. 26,200 పైన స్థిరపడితేనే తదుపరి అప్‌ట్రెండ్ మొదలయ్యే అవకాశం ఉందని వారు అంచనా వేస్తున్నారు. ఇక బిఎస్ఇలో మిడ్‌క్యాప్‌సూచీ స్మాల్‌క్యాప్‌సూచీలు రెండూ కూడా 1.30శాతంచొప్పున క్షీణించాయి. మొత్తం 1872 కంపెనీలు పెరిగితే 2304 కంపెనీలు క్షీణించాయి. 186 కంపెనీలషేర్లు స్థిరంగా కొనసాగాయి. ఎంసిఎక్స్‌లో బంగారం ఫ్యూచర్స్ 0.38శాతం పెరిగి 1,23,191కి చేరాయి. ఇక డాలరుతో రూపాయి మారకం విలువలు 89.59వద్ద తచ్చాడింది. ఇక కమోడిటీ మార్కెట్లలో బ్రెంట్‌ముడిచమురు జనవరి సెటిల్‌మెంట్‌కు చేసినవి 1.03 సెంట్లు తగ్గి బ్యారల్‌కు 62.35 చొప్పున కొనసాగాయి. వారంతం మార్కెట్‌లో హిందాల్కో 2.81శాతం క్షీణించింది. బిలియన్‌బ్రెన్స్ గారేజ్ వెంచర్స్ గ్రో 0.84శాతంపెరిగింది. ఆర్ఎంసి స్విచ్‌గేర్స్ 2.11శాతం పెరిగితే ఇంటర్‌గ్లోబ్‌ఏవియేషన్ ఇండిగో 0.92శాతం పెరిగాయి. రేట్‌గెయిన్ ట్రావెల్ టెక్నాలజీస్ 4.13శాతం క్షీణించాయి. ఎక్సెల్‌సాఫ్ట్ ఐపిఒకు 37.55 రెట్లు కొనుగోళ్లు జరిగాయి. 19న ప్రారంభించినీ ఇష్యూ 21తో ముగిసింది. ఐపిఒ ధరలు రూ.114నుంచి 120గా నిర్ణయించారు. సుదీప్‌ఫార్మాకూడా 1.11రెట్లు ఎక్కువ బిడ్లు దాఖలయ్యాయి. 25వతేదీ బిడ్డింగ్ ముగుస్తుంది. ఐపిఒ ఇష్యూధరలు రూ.563 నుంచి రూ.593గా కంపెనీ నిర్ణయించింది.

## మార్కెట్లకు ఇన్‌ఫ్రాట్రస్టుల అనుసంధానం

### సెబీ ఛైర్మన్ తుహిన్‌కాంత పాండే



**న్యూఢిల్లీ, నవంబరు 21:** స్టాక్ మార్కెట్లనియంత్రణ సంస్థ సెబీ ఇపుడు కొత్తగా మౌలికవనరుల ట్రస్టులు, మార్కెట్లమధ్య లింక్‌ను మరింతగా పెంచాలనినిర్ణయించింది. రీట్స్ అండ్ ఇన్విట్స్ 2025 సదస్సులో సెబీ ఛైర్మన్ తుహిన్‌కాంత పాండే తాము ఈ అనుసంధానతను పెంచడం ద్వారా రీట్, ఇన్వెట్‌లలోకి మరింతగా పెట్టుబడులు రాగలవని చెప్పారు. ప్రైమరీ మార్కెట్ల పరంగా ఐపిఒలద్వారా నిధులు సేకరణ మరింత సులభతరంచేసామని రైట్స్ ఇష్యూ, బాండ్లజారీ ప్రక్రియ మాత్రమే కాకుండా ఇపుడు ఇన్వెట్స్, రీట్స్‌లో కూడా పెట్టుబడులకు సరళీకృత విధానాలు అమలుచేయాలని యోచిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందుకోసం తాము ఆర్థిక మంత్రిత్వ శాఖ, అనేక రాష్ట్ర ప్రభుత్వాలనను కూడా ఇందులో భాగస్వాములను చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. అలాగే బీమా క్రమబద్ధీకరణ అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఐఆర్‌డిఎఐ), పెన్షన్‌ఫండ్ రెగ్యులేటర్ డెవలప్‌మెంట్ అథారిటీ పిఎఫ్ఆర్డీయే, ఇపిఎఫ్‌ఒల వంటి వాటిని కూడా వీటిలో పెట్టుబడులకు భాగస్వాములను చేయాలని సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపారు. అమెరికాలో అయితే రీట్స్ ఆస్తులు 360 లక్షలకోట్ల రూపాయలవరకూ ఉన్నాయని, జపాన్, సింగపూర్‌లలో గ్లోబల్ లిస్ట్ చేసిన రియాల్టీ మార్కెట్ సంస్థలున్నట్లు తెలిపారు. భారత్ ఇప్పటికీ 12శాతం వద్దనే ఉందన్నారు. ప్రస్తుతం భారత్‌లో 24 లిస్టెడ్ ఇన్విట్స్ ఉన్నాయని, రోడ్లు, విద్యుత్ పంపిణీ, పునరుత్పత్తి ఇంధనం, టెలికాం, గోదాములు, వాణిజ్య రియాల్టీల్లో విస్తరించాయని రీట్స్ మొత్తం విలువలు, ఇన్వెట్స్, ఎస్ఎం రీట్స్ మొత్తం కలిపితే 9.25 లక్షలకోట్లవరకూ ఉన్నాయని, ఏడులక్షలకోట్లు ఇన్విట్స్‌లోను, రూ.2.25 లక్షలకోట్లు రీట్స్, ఎస్ఎంరీట్స్‌లో ఉన్నాయని అన్నారు.

మహారాష్ట్ర ప్రభుత్వం అయితే రాష్ట్ర ఇన్‌ఫ్రా ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్టు ఏర్పాటుచేసిందని, రాష్ట్ర స్థాయిలో ఇన్‌ఫ్రా రంగంలో ఫండింగ్ ప్రోత్సహిస్తోందని తుహిన్‌కాంత పాండే అన్నారు. మున్సిపల్ బాండ్లు, రాష్ట్రస్థాయి ఇన్వెట్స్ సహజంగానే మరింత రాణిస్తాయని అన్నారు.



## క్షీణించిన పసిడి, వెండి ధరలు

**న్యూఢిల్లీ, నవంబరు 21:** బంగారం, వెండి ధరలు ఈరోజు భారీగా పతనమయ్యాయి. అమెరికాలో సెప్టెంబర్ నెలకు సంబంధించిన ఉద్యోగాల గణాంకాలు అంచనాలను మించి బలంగా నమోదు కావడంతో ఫెడరల్ రిజర్వ్ సమీప భవిష్యత్తులో వడ్డీరేట్లను తగ్గించకపోవచ్చనే అంచనాలు పెరిగాయి. ఈ పరిణామం పసిడి ధరలపై ప్రతికూల ప్రభావాన్నిచూపింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసిఎక్స్)లో డిసెంబర్ గోల్డ్ ఫ్యూచర్స్ ధర 10గ్రాములకు రూ. 1,067 (0.87శాతం) తగ్గి రూ. 1,21,697 వద్దకు చేరింది. వెండి డిసెంబర్ కాంట్రాక్టులు కిలోకు రూ.3,349 (2.17శాతం)పతనమై రూ. 1,50, 802వద్ద ట్రేడ్ అయ్యాయి. ఇండియా బులియన్ అండ్‌జువెలర్స్ అసోసియేషన్ (ఐబిజెఎ) ప్రకారం 24క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు గురువారం నాటి రూ. 1,22,881 నుంచి రూ. 1,22,149కి దిగివచ్చింది.

# బిట్‌కాయిన్ భారీ పతనం



**ముంబయి, నవంబరు 21:** ప్రపంచంలోనే అతిపెద్ద క్రిప్టోకరెన్సీ అయిన బిట్‌కాయిన్ భారీగా పతనమైంది. అమెరికా ఆర్థిక వ్యవస్థపై నెలకొన్న ఆందోళనల నేపథ్యంలో డిజిటల్ ఆస్తులలో అమ్మకాల ఒత్తిడి పెరగడంతో, శుక్రవారం బిట్‌కాయిన్ ఈ ఏడాది ఏప్రిల్ తర్వాత అత్యంత కనిష్ఠ స్థాయికి పడిపోయింది. ట్రేడింగ్ సెషన్‌లో బిట్‌కాయిన్ 7.18 శాతం నష్టపోయి 85,966.75 డాలర్ల వద్దకు చేరింది. దీని మార్కెట్ విలువ 1.71 ట్రిలియన్ డాలర్లుగా ఉండగా, గత 24 గంటల్లో ట్రేడింగ్ వాల్యూమ్ 94 బిలియన్ డాలర్లుగా నమోదైంది. ఇదే బాటలో, రెండో అతిపెద్ద క్రిప్టోకరెన్సీ అయిన ఈథర్ కూడా 7.92 శాతం తగ్గి 2,797.50 డాలర్లకు పడిపోయింది. అమెరికా ఆర్థిక పరిస్థితులపై నెలకొన్న అనిశ్చితి కారణంగానే క్రిప్టో మార్కెట్ పతనమవుతోందని విశ్లేషకులఅంచనా. సెప్టెంబర్ నెలకు సంబంధించిన ఉద్యోగాల డేటాలో నిరుద్యోగం ఊహించిన దానికంటే ఎక్కువగా నమోదు కావడం ఇన్వెస్టర్లలో ఆందోళన పెంచింది. దీంతో అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల కోతపై అనుమానాలు మొదలయ్యాయి. ఫలితంగా, పెట్టుబడిదారులు క్రిప్టో కరెన్సీల వంటి ప్రమాదకర ఆస్తుల నుంచి తమ పెట్టుబడులను వెనక్కి తీసుకుంటున్నారు. ఈ వారం మొత్తం బిట్‌కాయిన్ అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొంటోంది. మంగళవారం ఏడు నెలల్లో తొలిసారిగా 90,000 డాలర్ల దిగువకు పడిపోయింది. ఈ తాజా పతనంతో 2025లో సాధించిన లాభాలన్నీ ఆవిరయ్యాయి. అక్టోబర్‌లో నమోదైన 1,26,000 డాలర్ల గరిష్ట స్థాయి నుంచి బిట్‌కాయిన్ ఇప్పుడు దాదాపు 30 శాతం నష్టపోయింది. అదేవిధంగా, ఈథర్ కూడా ఆగస్టులో ఉన్న 4,955 డాలర్ల గరిష్ఠ స్థాయి నుంచి సుమారు 40 శాతం పతనమైంది.

# ఎస్ఎంఇ ఐపిఒలపై ఇన్వెస్టర్ల ఫోకస్

### ఈవారం మూడు కొత్త ఐపిఒలు రాక..




**ముంబయి, నవంబరు 21:** దలాల్‌స్ట్రీట్‌లోని ప్రైమరీ మార్కెట్ కార్యకలాపాలు అత్యంత రద్దీగా జరిగిన లావాదేవీలు వచ్చేవారంలో కొంతమేర తగ్గవచ్చన్న అంచనాలున్నాయి. ఈనెల 24నుంచి 28వ తేదీవరకూ కొంతమేర స్తబ్దత కనిపించే అవకాశం ఉంది. మెయిన్‌బోర్డు ఐపిఒ ప్లాట్‌ఫామ్‌లో ఇప్పటికే 92 కంపెనీలు ఐపిఒకు వచ్చి దలాల్‌స్ట్రీట్‌లోప్రవేశించాయి. ఇకపై కొతనత ఐపిఒలు వచ్చేవారంలో వచ్చే అవకాశాలు లేవు. అయితే ఎస్ఎంఇ ప్లాట్‌ఫామ్‌లో మాత్రం కొత్తగా రెండు ఐపిఒలు వస్తున్నాయి. మెయిన్‌బోర్డు ఇన్వెస్టర్లు ప్రధానంగా ఎక్సెల్‌సాఫ్ట్ టెక్నాలజీస్, సుదీప్ ఫార్మా ఐపిఒలపైనే ఎక్కువ ఫోకస్‌పెంచారు. పరిమిత మెయిన్‌బోర్డు కార్యకలాపాలతో అనే ఎస్ఎంఇ ఆఫర్లు వచ్చేవారంలో రానున్నట్లు అంచనా. అయితే వీటిలో ఎంపిక చేసిన ఇన్వెస్టర్లకు మాత్రమే అవకాశాలున్నాయి. మెయిన్‌బోర్డు ఐపిఒలో ఎక్సెల్‌సాఫ్ట్ టెక్నాలజీస్, సుదీప్‌ఫార్మాలు రెండూ కూడా 26వ తేదీ ఒకటి, 28వ తేదీ మరో కంపెనీ వస్తోంది. ఎక్సెల్‌సాఫ్ట్ టెక్నాలజీ 500 కోట్లు ఐపిఒద్వారా సమీకరించనున్నది. కేటాయించే విధానాలను 24వ తేదీ ఖరారుచేస్తుంది. ఇక సుదీప్‌ఫార్మాకూడా 895 కోట్ల నిధుల సమీకరణకు ప్రైమరీమార్కెట్లనుంచే సేకరించాలనినిర్ణయించింది. 26వ తేదీ కేటాయింపుల అంశం ఖరారవుతుంది. ఇక ఎస్ఎంఇ ఐపిఒ విభాగంలో గల్లార్డ్ స్టీల్ బిఎస్ఇ ఎస్ఎంఇ ప్లాట్‌ఫామ్‌పై 26వ తేదీ లిస్టింగ్‌చేస్తోంది. 37.5 కోట్ల నిధులు సమీకరించేందుకు నిర్ణఇంచింది. ఇన్వెస్టర్లు కొత్తగా వచ్చే మూడు ఎస్ఎంఇ ఆఫర్‌లపైనా ఫోకస్ పెంచారు. మదర్‌న్యూట్రీ ఫుడ్స్, కెకెసిల్క్ మిల్స్, ఎస్ఎస్ఎండి ఆగ్రోటెక్ ఇండియా కంపెనీలు ఐపిఒకు రానున్నాయి. కెకెసిల్క్ మిల్స్ 26వ తేదీనే బిడ్లను ప్రారంభిస్తుంది. ఎస్ఎస్ఎండి ఆగ్రోటెక్ ఇండియా ఇష్యూ మాత్రం 25నుంచి అందుబాటులోకి వస్తుందని స్టాక్ నిపుణులు వెల్లడించారు.

## 90కోట్ల మందిని కనెక్ట్ చేసిన టెలివిజన్ నెట్‌వర్క్




**న్యూఢిల్లీ, నవంబరు 21:** ప్రపంచ టెలివిజన్ దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత ప్రసార రంగం తన అద్భుతమైన వృద్ధిని వెల్లడించింది. దేశంలో 23కోట్ల కుటుంబాల్లోని 90 కోట్ల మంది వీక్షకులను టెలివిజన్ నెట్‌వర్క్ కలుపుతోందని కేంద్ర ప్రభుత్వం శుక్రవారం అధికారిక గణాంకాలను విడుదల చేసింది. 2025 మార్చి నాటికి దేశంలో 918 ప్రైవేట్ శాటిలైట్ ఛానళ్లు పనిచేస్తున్నాయని ఈ నివేదిక పేర్కొంది. భారత మీడియా, వినోద రంగం 2024లో దేశ ఆర్థిక వ్యవస్థకు రూ.2.5 లక్షల కోట్లు అందించింది. ఇది 2027 నాటికి రూ.3 లక్షల కోట్లు దాటుతుందని అంచనా. కేవలం టెలివిజన్, బ్రాడ్‌కాస్టింగ్ విభాగం నుంచే 2024లో దాదాపు రూ.68,000 కోట్ల ఆదాయం సమకూరింది. డిజిటల్ విస్తరణ, 4రీ ప్రసారాలు, స్మార్ట్ టీవీలు, 5బి, ఓటీటీ ప్లాట్‌ఫారమ్‌లు ఈ వృద్ధికి మరింత ఊతమిస్తున్నాయి. **డీడీ ఫ్రీ డిష్ కీలక పాత్ర:** దేశంలో డిజిటల్ సేవలను అందరికీ చేరువ చేయడంలో డీడీ ఫ్రీ డిష్ కీలక పాత్ర పోషిస్తోంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 6.5 కోట్ల ఇళ్లలో డీడీ ఫ్రీ డిష్ సేవలు అందుబాటులో ఉన్నాయి. 2014లో కేవలం 59 ఛానళ్లతో ప్రారంభమైన ఈ ఉచిత డీటీహెచ్ సేవ, 2025 నాటికి 482 ఛానళ్లకు విస్తరించడం విశేషం. 1959లో ప్రయోగాత్మకంగా ప్రారంభమై, 1982 ఏషియన్ గేమ్స్‌తో కలర్ టీవీ యుగంలోకి అడుగుపెట్టిన భారత టెలివిజన్ నేడు ప్రపంచంలోనే అతిపెద్ద ప్రసార నెట్‌వర్క్‌లలో ఒకటిగా నిలిచింది. సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ మార్గనిర్దేశంలో టెలివిజన్ రంగం దేశ సామాజికఆర్థికాభివృద్ధికి అద్దం పడుతోంది. నవంబర్ 21న ఐక్యరాజ్యసమితి పిలుపు మేరకు ఏటా ప్రపంచ టెలివిజన్ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ సందర్భంగా ప్రసార భారతి ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.